సత్యం, సమర్థత, విశ్వసనీయత
WWW.SAKSHYAM.COM
Telangana
# సాక్ష్యం
తెలుగు దినపత్రిక
సంపుటి: 16 | సంచిక: 277
పేజీలు: 08 | వెల: రూ.2:00
హైదరాబాద్ | శనివారం 04 అక్టోబర్ 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

## ఒప్పందానికి అంగీకరించండి

- లేదంటే నరకం చూపిస్తా..
- గాజా యుద్ధానికి ముగింపు పలకాలి
- ఒప్పందానికి హమాస్ ఒప్పుకోవాలి
- డొనాల్డ్ ట్రంప్ సంచలన హెచ్చరిక



న్యూఢిల్లీ,అక్టోబర్ 3(సాక్ష్యం): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శుక్రవారం హమాస్ గ్రూప్‌నకు డెడ్లీ వార్నింగ్ ఇచ్చారు. గాజా యుద్ధం ముగింపు కోసం తాను ప్రతిపాదించిన ఒప్పందానికి ఆదివారంలోపు అంగీకారం తెలపాని సూచించారు. లేకుంటే హమాస్‌కు మిగతా 3 లో..

## రేవంత్ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో ఓడిస్తా..

### ప్రశాంత్ కిషోర్ సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,అక్టోబర్ 3(సాక్ష్యం): జన్ సురాజ్ పార్టీ అధినేత, రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డిపై మరోసారి తీవ్ర ఆగ్రహం 2 లో

## రెండేళ్ల లోపు చిన్నారులకు దగ్గు మందు వాడకండి

### కేంద్ర ఆరోగ్య శాఖ కీలక ఆదేశాలు

న్యూఢిల్లీ,అక్టోబర్ 3(సాక్ష్యం): దగ్గు మందు కారణంగా మధ్యప్రదేశ్‌లోని చింద్వారా జిల్లాలో 11 మంది చిన్నారులు మరణించడం దేశవ్యాప్తంగా సంచలనం 2 లో

## ఇక వెంటనే చెక్ క్లీయరెన్స్

### ఆర్‌బీఐ సూచనలతో బ్యాంకుల అమలు
### నేటి నుంచే అమల్లోకి కొత్త విధానం

ముంబై,అక్టోబర్ 3(సాక్ష్యం): చెక్కు వినియోగదారుకలు ఆర్‌బిఐ శుభవార్త చెప్పింది. సాంకేతికత అందుబాటులోకి వచ్చాక బ్యాంకింగ్ వ్యవస్థలో ఎన్నో మార్పులొచ్చాయి. 2 లో


## విజయ్ దేవరకొండ-రష్మికల ఎంగేజ్మెంట్

### వచ్చే ఏడాది ఫిబ్రవరిలో పెళ్లి

హైదరాబాద్,అక్టోబర్3(సాక్ష్యం): హీరో, హీరోయిన్లు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న ప్రేమలో ఉన్నారని 2 లో

## అడ్మిషన్లపై కొత్త షరతులు!

- విదేశీ విద్యార్థులపై ట్రంప్ కొరడా
- పరిమిత సంఖ్యలోనే విద్యార్థులకు అడ్మిషన్లు
- యూనివర్సిటీలకు హుకూం జారీచేసిన వైట్‌హౌజ్



వాషింగ్టన్,అక్టోబర్2(సాక్ష్యం): అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరో హుకూం జారీచేశారు. విదేశీ విద్యార్థుల రాకపై ఆంక్షలు లాంటి కత్తి పెట్టారు. పరిమిత సంఖ్యలోనే వారిని అనుమతించాలని యూనివర్సిటీలను ఆదేశించారు. అమెరికా ప్రభుత్వ నిధులు కావాలంటే విదేశీ విద్యార్థుల అడ్మిషన్లను పరిమితం చేయాలని వైట్ హౌజ్ విశ్వవిద్యాలయాలకు తేల్చిచెప్పింది. ఈమేరకు మిగతా 2 లో..

# రక్షణశాఖ భూములు అప్పగించండి

- హైదరాబాద్ అభివృద్ధికి అవే కీలకం
- కంటోన్మెంట్ బకాయిలు కూడా చెల్లించండి
- కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు పొన్నం వినతి




హైదరాబాద్,అక్టోబర్3(సాక్ష్యం): హైదరాబాద్ నగరంలోని రక్షణశాఖ భూములను రాష్ట్ర ప్రయోజనాల కోసం ఉపయోగించేందుకు అనుమతివ్వాలని మంత్రి పొన్నం ప్రభాకర్.. కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కోరారు. జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణెశ్ సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని హైదరాబాద్‌లో రాజ్‌నాథ్‌సింగ్‌కు మంత్రి పొన్నం అందజేశారు. హైదరాబాద్‌కు వచ్చిన రాజ్‌నాథ్‌కు ఆయన ఘనంగా స్వాగతం పలికారు. అదే సమయంలో మిగతా 3 లో..

## విద్య, వ్యాపార రంగాల్లో జైనుల కీలకపాత్ర

### జైన తత్వం నియంత్రణ మార్గాన్ని చూపిస్తుంది
### కీలక వ్యాఖ్యలుచేసిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్
### హెచ్ఐసీసీలో జిటో ఎగ్జిబిషన్ ప్రారంభం

హైదరాబాద్,అక్టోబర్3(సాక్ష్యం): విద్య, వ్యాపార రంగాల్లో జైన సమాజం పాత్రను కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ప్రశంసించారు. హైదరాబాద్ హెచ్ఐసీసీలో జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (జీటో) కనెక్ట్ 2025 ఎగ్జిబిషన్‌ను ఆయన ప్రారంభించారు. మిగతా 3 లో..



రాష్ట్రంలో ఏటికేడు లిక్కర్ విక్రయాలు పెరుగుతున్నాయి. దసరా, డిసెంబర్ 31 తేదీల్లో తెలంగాణలో లిక్కర్ డిమాండ్ డబుల్ అవుతుంది. అయితే ఈసారి దసరా పండుగ అక్టోబర్ 2న రావడంతో చాలామంది నిరాశపడ్డారు. ఆరోజు మహాత్మా గాంధీ జయంతి కావడంతో వైన్ షాపులు మూసివేయాలని ప్రభుత్వం ఆదేశించింది. అబ్కారీ శాఖ కూడా ఈసారి అమ్మకాలు తగ్గుతాయని భావించింది. అయితే ఈ అంచనాలన్నీ పటాపంటలు అయ్యాయి. ఈ ఏడాది దసరా పండుగ సందర్భంగా తెలంగాణలో మద్యం అమ్మకాలు జోరుగా సాగాయి. అనుకున్న దానికంటే ఎక్కువగా, గత ఏడాది రికార్డ్ అధిగమించి మందబాబులు ఎక్సైజ్‌శాఖపై కాసుల వర్షం కురిపించారు.

# దసరాకు డబుల్ కిక్

- పండగతో భారీగా అమ్మకాలు
- భారీగా పెరిగిన మద్యం అమ్మకాలు
- పండగ ముందు రికార్డు స్థాయిలో సేల్స్
- ఒకరోజు ముందే మద్యం ఖరీదు
- వ్యాపారులకు కాసుల పండుగే
- ఎక్సైజ్‌శాఖకు ఊహించని రీతిలో ఆదాయం



హైదరాబాద్,అక్టోబర్ 3(సాక్ష్యం): తెలంగాణలో మద్యం విక్రయాలు భారీగా పెరిగాయి. దసరా కిక్కు ఇచ్చింది. అక్టోబర్ 2న దసరా రావడంతో ముందస్తుగానే 30, 1 తేదీల్లో భారగా మద్యం విక్రాయలు జరిగాయి. ఈ ఏడాది సెప్టెంబరులోనే రూ.3,046 కోట్ల మేర మద్యం అమ్మకాలు జరిగాయని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ ఏడాది సెప్టెంబరు 29న రూ.278 కోట్లు, 30న రూ.333 కోట్లు, అక్టోబర్ 1న రూ.86.23 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. గతేడాదితో పోలిస్తే ఈ 3 రోజుల్లోనే 60 నుంచి 80శాతం వరకు అమ్మకాలు పెరిగాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు.. రాష్ట్ర వ్యాప్తంగా 29.92 లక్షల కేసుల లిక్కర్, 36.46 లక్షల కేసుల బీర్లు విక్రయించారు. గతేడాదితో పోలిస్తే 7శాతానికిపైగా మద్యం విక్రయాలు పెరిగాయి. మద్యం సేల్స్ పెరగడంతో ఎక్సైజ్ శాఖకు రాబడి పెరిగింది. గత నెల లిక్కర్ అమ్మకాల డేటాను ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఈరోజు వెల్లడించింది. దసరా పండుగ రోజు వైన్ షాపులు ఉండవని ముందే స్పష్టత రావడంతో మందుబాబులు ముందుగానే అలర్ట్ అయ్యారు. వాట్సప్‌లలో సమాచారం ముందే అందరికి చేరింది. మిగతా 2 లో..



## త్వరలో ఆపరేషన్ సింధూర్ 2.0

- 2.0లో సంయమనం అనే మాట వినపడదు
- భూగోళంలో పాకిస్తాన్‌ను లేకుండా చేస్తాం
- యుద్ధంలో దేశమంతా ఐకమత్యంగా పోరాడింది
- పాక్ ఉగ్రవాదాన్ని ఎగదోస్తే గట్టి సమాధానం
- ప్రపంచపటంలో పేరు లేకుండా చేస్తాం
- ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది హెచ్చరిక
- మనదేశ వాయుసేన సత్తా ఏమిటో చూపాం
- పాక్ మిగ్‌లను కూల్చేశాం: ఎయిర్ చీఫ్ మార్షల్



న్యూఢిల్లీ,అక్టోబర్3(సాక్ష్యం): ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న దాయాది దేశం పాకిస్థాన్ కు ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది శుక్రవారం నాడు దిమ్మతిరిగే వార్నింగ్ ఇచ్చారు. భారత్‌లో ఉగ్రవాదాన్ని స్పానర్స్ చేసే చర్యలను పాక్ మానుకోకుంటే మిగతా 2 లో..

# కొండారెడ్డిపల్లి దసరా వేడుకల్లో సీఎం రేవంత్

### స్వాగతం పలికిన నేతలు.. జమ్మి పూజలో పాల్గొన్న సీఎం

నాగర్ కర్నూల్,అక్టోబర్ 3(సాక్ష్యం): దసరా ఉత్సవాలను సీఎం రేవంత్ రెడ్డి తన స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. నాగర్ కర్నూలు జిల్లా వంగూర్ మండలం కొండారెడ్డపల్లికి హెలికాప్టర్‌లో కుటుంబ సభ్యులతో కలిసి ఆయన చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతోపాటు గ్రామస్తులు గజమాలతో స్వాగతం పలికి.. ఆయనపై పూల వర్షం కురిపించారు. అనంతరం ఆ గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించుకుని సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆ తర్వాత తన నివాసానికి రేవంత్ రెడ్డి చేరుకున్నారు. సాయంత్రం గ్రామంలోని మిగతా 2 లో..

## బాపూఘాట్ వద్ద గాంధీజయంతి వేడుకలు

- నివాళి అర్పించిన గవర్నర్, సీఎం తదితరులు
- దామోదర్ రెడ్డికి సీఎం రేవంత్ నివాళి
- కాంగ్రెస్ పెద్ద నాయకుడిని కోల్పోయిందని వెల్లడి



హైదరాబాద్,అక్టోబర్ 3(సాక్ష్యం): జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా హైదరాబాద్ లంగర్ హౌస్ లోని బాపూఘాట్ వద్ద గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతో కలిసి మిగతా 3 లో..

## విండోస్ 10కు కాలం చెల్లినట్లే..

### 14నుంచి అందుబాటులోకి విండోస్ 11 వర్షన్
### కొనసాగించాలనుకునే వారికి సెక్యూరిటీ కోడ్ ఉండదు

న్యూఢిల్లీ,అక్టోబర్ 3(సాక్ష్యం): కంప్యూటర్‌లో విండోస్ 10 వాడుతున్న వారికి ఇదో హెచ్చరిక. విండోస్ 10 వాడుతున్న వారికి త్వరలో మైక్రోసాఫ్ట్ సపోర్ట్ నిలిపివేయనుంది. అక్టోబర్ 14 నుంచి ఎలాంటి సెక్యూరిటీ అప్‌డేట్స్ విడుదల చేయబోమని స్పష్టంచేసింది. ఒకవేళ ఇప్పటికీ ఈ ఆపరేటింగ్ సిస్టమ్‌నే వాడుతుంటే 11కు అప్‌డేట్ మిగతా 2 లో..

# అలయ్ బలయ్ సోదరభావం పెంపొందించే వేడుక



- ప్రశంసిస్తూ రాష్ట్రపతి ముర్ము ప్రకటన
- అందరం కలసి ఉండాలన్నదే అలయ్ బలయ్
- కులమతాలతో విడదీసి పబ్బం గడుపుకోవాలనుకుంటే కుదరదు
- ఎక్కడో ఏదో జరిగిందని.. ఇక్కడా జరుగుతుందటే పొరపాటు
- భిన్నత్వంలో ఏకత్వం మన బలం అన్న వెంకయ్య
- దత్తాత్రేయ, బండారు విజయలక్ష్మిలకు అభినందన
- అలయ్ బలయ్ తెలంగాణ ఆత్మ: బండారు దత్తాత్రేయ
- అలయ్ బలయ్‌కు ప్రముఖుల రాక

న్యూఢిల్లీ,అక్టోబర్3(సాక్ష్యం): హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఏటా నిర్వహిస్తున్న మిగతా 3 లో..

# సాక్ష్యం

రాష్ట్రీయం STATE

హైదరాబాద్
శనివారం 04 అక్టోబర్ 2025




# సంపాదకీయం

## రాహుల్ అజ్ఞానానికి పరాకాష్ట !

విదేశాలకు వెళ్లడం..అక్కడ భారత్ పాలకులపై దుమ్మెత్తి పోయడం,ప్రజాస్వామ్యం అపహాస్యం అవు తోందని గగ్గోలు పెట్టడం కాంగ్రెస్ ఎంపి, విపక్షనేత రాహుల్ గాంధీకి బాగా అలవాటయిన కార్యక్రమం. విదేశీ గడ్డపై నుంచి దేశంపై దుమ్మెత్తి పోయడం అలవాటు చేసుకున్న నేతగా బహుళ ప్రచారం పొందు తున్నారు. విదేశీయతను పుణికి పుచ్చుకున్న అపరమేధావిగా నిరూపించుకుంటున్నారు. బిజెపిని విమర్శించినప్పుడల్లా ఆర్ఎస్ఎస్ భావజాలం అంటూ విమర్శలు చేస్తున్నారు. ఆర్ఎస్ఎస్ భావజాలం గురించి తెలిసి ఉంటే రాహుల్ ఇలా మాట్లాడరు. ఇకపోతే తమ పాలనలోనే భారతదేశం బాగా పరిఢ విల్లిందని, ఇతరుల అంటే బిజెపి పాలనలో దేశం సర్వనాశనం అవుతోందని, ఆర్ఎస్ఎస్, బిజెపిలు కలిసి దేశాన్ని నాశనం చేస్తున్నాయని ఆయన చేస్తున్న విమర్శలు అజ్ఞానానికి పరాకాష్టగా చూడాలి. నిజానికి ఈ దేశంలో రాహుల్‌కు ఉన్న అర్హత ఏమిటి. కేవలం రాజీవ్ గాంధీ తనయుడుగానే ఆయనకు స్థానం ఉంది. అంతకు మించిన రాజకీయ ప్రస్థానం ఆయనకు లేదు. వారసత్వ రాజకీయాల్లో పార్టీ అధ్యక్షుడిగా, ఎంపిగా వెలగబెడుతున్న రాహుల్ భారత్ ఔన్నత్యం, గొప్పతనం గురించి తెలియని అజ్ఞానిగా భావించాలి. అధికారం కల్ల అని తెలుసుకోవడంతో ఏదేదో మాట్లాడుతున్నారు. అడ్డగోలు విమర్శలు చేస్తున్నారు. బంగ్లాదేశ్, నేపాల్ లాంటి ఆందోళనలు మనదేశంలోనూ రావాలని కోరుకుంటున్నారా అన్న అనుమానాలు కూడా కలుగుతున్నాయి. వసుదైక కుటుంబ, సర్వేజనా సుఖినో భవంతు అన్న ఆర్యోక్తి మన మట్టిలో పుట్టిన అత్యున్నత మానవాతా వాద విలువలకు అద్దంపట్టేవి.. కానీ ఇవేవీ తెలియకుంటా ఏదో ఒక చిన్న దేశానికి వెళ్లడం అక్కడ భారత్‌లో పాలన సరిగా లేదని, ఇక్కడ ప్రజాస్వామ్యం భ్రష్టుపట్టి పోతోందని గొంతు చించుకుంటున్నారు. ఈ దేశంలో ప్రజలు ఎంతో ఉన్నతంగా ఆలోచించి కాంగ్రెస్‌ను ఆదరించారు. అది ఎన్ని దేశద్రోహ పనులు చేసినా వెనకేసు కొచ్చారు. ఎమర్జెన్సీతో భారత ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. అలాంటి పార్టీలో ఉంటూ ప్రజా స్వామ్యం గురించి, ఓట్ చోరీ గురించి గొంతు చించుకుంటున్నారు. అంతకు మించి ఆర్ఎస్ఎస్ గురించి అవాకులు చవాకులు పేలుతన్నారు. నిజానికి రాహుల్ భారతీయత కలిగిన నేత అయితే ఆర్ఎస్ఎస్ గరించి తెలుసుకుని ఉండేవారు. ఈదేశం కోసం, దేశ పటిష్టత కోసం, దేశం సర్వతో ముఖోన్నతి కోసం అహరహరం శ్రమిస్తున్న ఏకైక సంస్థ ఆర్ఎస్ఎస్. దాని గురించి తక్కువ మాట్లాడే వారు చరిత్ర హీనులు కాకతప్పదు. హిందూ సంస్కృతి నశిస్తే హిందూ సమాజమే ఉండదు. ప్రపంచానికి నాగరిక తను నేర్పిన దేశం కేవలం హిందూమతం, భారతదేశం మాత్రమే. ఎన్నోదాడులను, మత దురాచారాలను, మతమార్పిడులను తట్టుకుని కూడా భారత్ ఇవాళ ప్రపంచానికి వెలుగుదివిటీగా సాగుతోంది. ఆర్ఎస్ఎస్ శతవసంతాల వేళ విదేశీ గడ్డపై నుంచి ఆర్ఎస్ఎస్ గురించి చేసిన ప్రేలాపనలు ఎంతమాత్రం సహించ రానివి. ఎన్నో దాడులు, బలిదానాలు, మతమార్పిళ్ల నేపథ్యంలో హిందూ సమాజాన్ని సంఘటితం చేయడం ప్రతి హిందువు కర్తవ్యం అంటూ డాక్టర్ కేశవ బలిరాం హెడ్గేవార్ వంద సంవత్సరాల క్రితం స్థాపించిన 'రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్' నేడు భారతదేశ చరిత్రను పునర్లిఖించే క్రమంలో ఉన్నది. 1925 విజయదశమి రోజున నాగపూర్‌లో హెడ్గేవార్ స్థాపించిన ఈ సంస్థ దినదిన ప్రవర్ధమానమై దేశ ఐక్యతకు, ప్రపంచ శాంతికి పాటుపడుతోంది. 'నమస్తే సదా వత్సలే మాతృ భూమే' ఇది ఆ సంఘ్ ప్రాణగీతం. తల్లి భరతమాతను ఈ ప్రపంచానికే విశ్వగురువుగా నిలబెట్టాలన్నది ఆరెస్సెస్ ఏకైక లక్ష్యం. అందుకోసం ప్రతి భారతీయుడినీ, ముఖ్యంగా యువతను దేశ నిర్మాణంలో పాలు పంచుకునేలా చేయాలన్నదే తపనతో పనిచేస్తున్న ఏకైక సంస్థ అనడంలో ఎలాంటి అనుమానాలు లేవు.

స్వాతంత్య్ర పోరాటంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పాలుపంచుకోలేదనేది చరిత్ర తెలియని దేశ వ్యతిరేకుల ఆరోపణ. స్వాతంత్య్రం కోసమే దేశ భక్తులను సంఘ్ తయారు చేసింది. హెడ్గేవార్ 1921, 1931లో జైలు నిర్బంధానికి గురయ్యారు. వార్ధాలో హెడ్గేవార్‌ను కలుసుకున్న గాంధీజీ సంఘ్ క్రమశిక్షణను ప్రశంసించిన విషయం తెలుసుకుంటే మంచింది. దేశం పెను ప్రమాదాలు, విపత్తులు ఎదుర్కొన్నప్పుడు స్వయం సేవకులు తమ ప్రాణాలు కూడా లెక్క చేయకుండా ప్రజలకు సేవలందిస్తోంది. పాక్, చైనాలతో భారత్ యుద్ధం చేసిన సమయంలో భారత సైన్యానికి అండగా నిలబడ్డ సంస్థ కూడా ఆర్ఎస్ఎస్ అని రాహుల్ తెలుసుకుంటే మంచిది. దేశ విభజన, పంజాబ్, బెంగాల్ ప్రాంతాల్లోని హింస, దోపిడీ, అత్యాచారాలను నిలువరించడం, వలస వచ్చిన శరణార్థు లకు శిబిరాల ఏర్పాటు, కరువు సమయం లో నిత్యావసర వస్తువులను అందించడం వంటి చర్యల ద్వారా సంఘ్ చరిత్ర పుటల్లో నిలిచిపోయింది. 1977 నాటి దివిసీమ ఉప్పెనకు బలైన 20వేల మంది మృతదేహాల ను, పశువుల కళేబరాలనూ ఖననం చేసిన ఘనత సంఘ కరసేవకులదే. 1975 నాటి ఎమర్జెన్సీ సమయం లో జైలుకు వెళ్లిన వారిలో అనేకులు స్వయం సేవకులు ఉన్నారు. అవివేకంతో కూడిన అభ్యాసం కంటే జ్ఞానం మేలు. జ్ఞానం కంటే ధ్యానం ఉత్తమం. ధ్యానం కంటే కర్మఫల త్యాగం మంచిది. ఆ త్యాగం వల్ల మనశ్శాంతి కలుగుతుంది.' అని భగవద్గీత శ్లోకం భావం. ప్రపంచవ్యాప్తంగా వివిధ ఆశయాలతో కూడిన అనేక సంస్థలు ఉన్నాయి. అయితే వందేళ్ల ప్రయాణం పూర్తి చేసుకున్న రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ త్యాగాలకు సాటిరాగల మరో సంస్థ లేదనే చెప్పాలి. ఎందుకంటే ఆయా సంస్థలకు స్వలాభాపేక్ష ఉంది. కానీ ఆర్ఎస్ఎస్‌కు మాత్రం దేశ హితమే స్వార్థంగా ఉంది. వేల సంవత్సరాల భారతీయ సామాజిక విలువలే ఆలంబనగా, సామాజిక జీవనంలో ఏర్పడిన లోటుపాట్లను అధిగమిస్తూ, జీవన విధానంలో దృఢత్వం, సమాజం కోసం అంకితమైన వ్యక్తిత్వం తో ఓ విలక్షణమైన కార్యదీక్ష కలిగిన క్రమశిక్షణాయుత సమూహం ఆరెస్సెస్ సొంతం. అందుకే, కాలగమ నంలో అవరోధాలను, అణచివేతలను అధిగమిస్తూ... ప్రతికూల పరిస్థితుల్లో సైతం తన ప్రాబల్యాన్ని విస్తరిస్తూ, భారతీయ సంస్కృతిలోని సనాతన మూలాల నుంచి జాతీయవాద భావనతో ఆవిర్భవించి, మానవతా వాదాన్ని ఆవిష్కరిస్తోంది. దేశభక్తి అంటే జెండా ఎగరేయడం, దేశభక్తి గీతాలు పాడడం, ఐక్యత ప్రతిజ్ఞ చేయడం కాదని, ఈ స్ఫూర్తి మన ప్రవర్తనలో ప్రతిబింబించి, సమాజంలో పరివర్తనకు బీజాలు వేయాలన్నది ఆరెస్సెస్ లక్ష్యం. సమాజంలో అన్ని వర్గాల ప్రజలతో అరమరికలు లేకుండా కలిసి పనిచేసే అలవాట్లను ఆర్ఎసెస్ నేతలు ప్రేరేపించారు. ఈ స్ఫూర్తి కారణంగానే వందలాది సంఘ్ ప్రేరేపిత సంస్థలు భారతదేశ మంతటా పనిచేస్తున్నా ఎక్కడా అవినీతి, బంధుప్రీతి ఆరోపణలు చెలరేగడం కనిపించదు. పైగా, వాటి పనితీరులో పారదర్శకత, జవాబుదారీతనం స్పష్టంగా కనిపిస్తుంది. కులం, వర్గం, మతం, ప్రాంతాలకు అతీతంగా ప్రజలు సమైక్యంగా ఉండాలని మాటలు చెప్పడం కాకుండా, ఆచరణలో ఆ విధంగా జీవించే వాతావరణం ఏర్పాటు చేయడంలో ఆరెస్సెస్‌ను మించిన మరో సంస్థ లేదని చెప్పవచ్చు. అందుకే రాజకీయాల పరిధిని మించి చూడలేని రాహుల్ లాంటి వారికి ఆరెస్సెస్ కార్యపద్ధతి అర్థం కాదు. దేశ ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని చూస్తేనే ఈ సంస్థ సిద్ధాంతం అవగతమవుతుంది. ఆవిర్భావం నుంచి రాజకీయ అధికారం కోసం కాకుండా 'వ్యక్తి నిర్మాణం' కేంద్రంగా, ప్రజలందరి శ్రేయస్సు కోసం ఆరెస్సెస్ పనిచేస్తోంది. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజలకు సహాయం చేయడానికి, సహాయ కార్యక్రమాలను నిర్వహించడానికి, పేద పిల్లలకు విద్య, వైద్య సదుపాయాలు అందించడానికి, వృద్ధులకు సేవ చేయడానికి స్వయం సేవక్‌లు అందించే సేవలలో వివక్ష మచ్చుకైనా కనిపించదు. ఇంతటి ఉదాత్త ఆశయంతో పనిచేస్తున్న ఆర్ఎస్ఎస్ పట్ల ఏహ్య భావంతో రాహుల్ నోరు పారేసుకుంటున్నారు. బిజెపితో కలిసి అని నిందిస్తున్నారు. ఇలాంటి నిందలతో అధికారంలోకి రావాలనుకోవడం కాంగ్రెస్‌కు అసాధ్యం అని తెలుసుకోవాలి.

## రెండేళ్ల లోపు చిన్నారులకు దగ్గు మందు వాడకండి

మొదటిపేజీ తరువాయి..

రేపింది. ఈ నేపథ్యంలోనే దగ్గు మందు వినియోగంపై కేంద్ర ప్రభుత్వం కీలక సూచనలు చేసింది. రెండేళ్లలోపు చిన్నారులకు దగ్గుమందు వాడకూడదని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ (డీజీహెచ్ఎస్) హెచ్చరికలు జారీ చేసింది. రెండు నుంచి ఐదేళ్ల లోపు పిల్లలకు అత్యవసరమైతే పరిమితంగా మాత్రమే దగ్గు మందు వాడాలని సూచించింది. మధ్యప్రదేశ్ చింద్వారా జిల్లాలో సెప్టెంబర్ 7వ తేదీ నుంచి 20 వ తేదీ మధ్య దాదాపు 15 రోజుల్లో కిడ్నీ వైఫల్యం కారణంగా 9 మంది మరణించారు. రాజస్థాన్‌లోని సికార్ జిల్లాలో కూడా ఇలాంటి మరణాలే నమోదయ్యాయి.

## ఇక వెంటనే చెక్ క్లియరెన్స్

మొదటిపేజీ తరువాయి..

ఈ క్రమంలో చెక్‌ల క్లియరెన్స్‌ను కూడా గంటల్లో పరిష్కరించే వ్యవస్థ అందుబాటులోకి వచ్చింది. శనివారం నుంచి ఇక చెక్ క్లియరెన్సులు వెంటలనే అమలవుతాయి. ఏదైనా చెక్కు క్లియర్ అవ్వాలంటే ప్రస్తుతం రెండ్రోజుల సమయం పడుతోంది. ఇకపై ఈ సమయం గణనీయంగా తగ్గనుంది. అక్టోబర్ 4 నుంచి కొన్ని గంటల్లోనే చెక్కు క్లియర్ కానుంది. ఆర్‌బీఐ ఆదేశాల మేరకు బ్యాంకులు శనివారం నుంచి దీన్ని అమలు చేయనున్నాయి. చెక్కులు క్లియర్ చేయడానికి అయ్యే సమయాన్ని గంటల వ్యవధిలోకి తగ్గించేందుకు ఆర్‌బీఐ కంటిన్యూస్ క్లియరింగ్ వ్యవస్థను తీసుకొచ్చింది. దీంతో చెక్కు సమర్పించిన గంటల వ్యవధిలోనే క్లియర్ అవుతుంది. ఈ విధానంలో వ్యాపార వేళల్లో చెక్కుల స్కానింగ్, సమర్పణ, క్లియరింగ్ అనేవి నిరంతరాయంగా సాగుతాయి. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 వరకు చెక్కులు సమర్పించవచ్చు. సాయంత్రం 7 గంటల్లోపు క్లియర్ అవుతాయి. అంటే చెక్కు ఉదయం డిపాజిట్ చేస్తే అదే రోజు సాయంత్రానికల్లా నగదు మీ బ్యాంకు ఖాతాలో జమ అయిపోతుంది. సంబంధిత చెక్కును ఆమోదించడమో, తిరస్కరించడమో ఏదైనా సరే సాయంత్రం ఏడుకల్లా జరిగిపోవాలని బ్యాంకులను ఆర్‌బీఐ ఆదేశించింది. మొత్తం రెండు దశల్లో ఈ వ్యవస్థ అందుబాటులోకి రానుంది. ఫేజ్-1లో భాగంగా సాయంత్రం 7 గంటల్లోపు గడువు నిర్దేశిరచగా.. ఫేజ్-2లో కేవలం మూడు గంటల్లోనే చెక్కు క్లియర్ చేయాల్సి ఉంటుంది. 2026 జనవరి 3 నుంచి రెండో దశ ప్రారంభమవుతుంది. అంటే బ్యాంకు పనివేళల్లో ఎప్పుడు చెక్కు సమర్పించినా మూడు గంటల వ్యవధిలోనే బ్యాంకు ఖాతాలో నగదు జమవుతుంది. అంటే ఉదయం 10 గంటలకు చెక్కు సమర్పిస్తే మధ్యాహ్నం ఒంటిగంటకల్లా దాన్ని బ్యాంకులు క్లియర్ చేయాల్సి ఉంటుందన్నమాట. దీనికోసం మునుపటిలా రోజులతరబడి వేచి చూడాల్సిన అవసరం తప్పుతుంది.

## త్వరలో ఆపరేషన్ సింధూర్ 2.0

మొదటిపేజీ తరువాయి..

ఆ దేశం ప్రపంచ పటం నుంచి కనుమరుగవుతుందని హెచ్చరించారు. భారత బలగాలు ఆపరేషన్ సిందూర్లో చూపించిన సంయమనాన్ని ప్రతిసారీ చూపించలేవని అన్నారు. ఈసారి నిర్ణయాత్మక, అత్యంత శక్తివంతమైన సమాధానం ఇస్తుందని చెప్పారు. 'ఆపరేషన్ సిందూర్ 1.0లో చూపిన సంయమనాన్ని ఈసారి చూపించం. ప్రపంచ పటంలో ఉండాలనుకుంటోందో, లేదో తేల్చుకునేలా ఈసారి పాకిస్థాన్‌కు గట్టి సమాధానం ఉంటుంది. ప్రపంచ పటంలో పాక్ ఉండదలిస్తే మాత్రం ఉగ్రవాదాన్ని స్పాన్సర్ చేయడం ఆపితీరాలి' అని జనరల్ ద్వివేది అన్నారు. బికనీర్ మిలట్రీ స్టేషన్‌తో సహా పలు ఫార్వార్డ్ ఏరియాల్లో శుక్రవారం నాడు ఉపేంద్ర ద్వివేది పర్యటించారు. బలగాల సన్నద్ధతను అంచనా వేసేందుకు ఆయన ఈ పర్యటన చేపట్టారు. మిలట్రీ సీనియర్ అధికారులు, వెటరన్స్, సివిల్ డిగ్నటరీలతో ఆయన సమావేశం అయ్యారు. ఆధునికీకరణ, యుద్ధ సన్నాహకాలు, అడ్వాన్సింగ్ టెక్నలాజికల్ సామర్థ్యాలు, ఆపరేషనల్ ఎక్సలెన్స్‌కు ఆర్మీ కృతనిశ్చయంతో ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత వాయుసేన సత్తా ఎలాంటిదో ప్రపంచం చూసిందని వాయుసేన అధిపతి ఏపీ సింగ్ తెలిపారు. శత్రువుల స్థావరాలను గురిచూసి కచ్చితంగా కొట్టామని.. ఆ సమయంలో భారత్ శక్తిని ప్రపంచ దేశాలు చూశాయన్నారు. త్రివిధ దళాల సమన్వయంతో పాక్‌కు చెందిన పది ఫైటర్ జెట్ విమానాలను ధ్వంసం చేశామన్నారు. వాటిలో ఎఫ్-16, ఎఫ్ -17 యుద్ధ విమానాలు ఉన్నట్లు తెలిపారు. పాక్‌లోని దాదాపు 300 కి.మీ.ల లక్ష్యాలను ఛేదించినట్లు ఆ దేశాన్ని మోకాళ్లపై కూర్చొనేలా చేశామన్నారు. ఆపరేషన్ సమయంలో కేంద్రం సైన్యానికి పూర్తి స్వేచ్ఛనివ్వడంతో మన సైన్యం శత్రుదేశానికి చుక్కలు చూపించిందని పేర్కొన్నారు. ఇతర దేశాలతో ఘర్షణలు తలెత్తిన సమయాల్లో వాటిని ఎదుర్కోవాలి, పరిష్కరించుకోవాలనే విషయాలను భారత్ నుంచి నేర్చుకోవాలని ప్రపంచ దేశాలకు సూచించారు. భవిష్యత్తు సవాళ్లను అధిగమించేందుకు రక్షణరంగంలో స్వావలంబన కోసం 'సుదర్శన చక్ర'ను తయారుచేస్తున్నట్లు తెలిపారు. దీనికోసం ఇప్పటికే త్రివిధ దళాలు పనిని ప్రారంభించాయని తెలిపారు. ఇకపోతే మనం ఆపరేషన్ సిందూర్ తరవాత ఇప్పుడు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నామని అన్నారు. భవిష్యత్ సవాళ్లను ఎదుర్కనేందుకు కూడా సన్నద్ధంగా ఉన్నామన్నారు. మన అస్త్రశస్త్రాలు అన్నీ గేమ్ ఛేంజర్‌లేనని అన్నారు. స్వయంసహాయక శక్తితో భారత్ తిరుగులేని సామర్థ్యం సాధించిందని అన్నారు. మన ఆయుధ సంపత్తి తిరుగులేని దన్నారు.

## అడ్మిషన్లపై కొత్త షరతులు!

మొదటిపేజీ తరువాయి..

ప్రతిపాదించిన నిబంధనలను మెమో రూపంలో దేశంలోని ప్రధాన యూనివర్సిటీలకు పంపింది. ప్రభుత్వ నిధులు కావాలంటే విదేశీ విద్యార్థుల సంఖ్యపై పరిమితి, జాతి, లింగ ఆధారిత నియామకాలు నిలిపివేయడం, విద్యార్థుల అడ్మిషన్ సమయంలో కచ్చితంగా ప్రామాణిక పరీక్ష నిర్వహించడం వంటివి చేపడితేనే ప్రభుత్వ నిధుల కేటాయింపులో ప్రాధాన్యం లభిస్తుందని వెల్లడించింది.

# దసరాకు డబుల్ కిక్

దీంతో అంతా ముందుగానే వైన్ షాపుల ముందు క్యూ కట్టారు. పండుగకు 3 రోజుల ముందే నుంచే అమ్మకాలు రాకెట్ వేగాన్ని అందుకు న్నాయి. ఈ ఏడాది సెప్టెంబరులో రూ.3,046 కోట్ల మేర మద్యం అమ్మకాలు జరిగాయని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు వెల్లడించారు. సెప్టెంబరు 29వ తేదీన రూ.278 కోట్లు, 30న రూ.333 కోట్లు, అక్టోబర్ 1న రూ.86.23 కోట్ల లిక్కర్ అమ్మకాలు జరిగాయి. గతేడాదితో పోలిస్తే ఈ మూడు రోజుల్లోనే 60 నుంచి 80శాతం వరకు అమ్మకాలు పెరిగాయని ఎక్సైజ్‌శాఖ తెలిపింది. ఈ ఏడాది ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 29.92 లక్షల కేసుల లిక్కర్, 36.46 లక్షల కేసుల బీర్లను విక్రయించారు. గతేడాదితో పోలిస్తే 7 శాతానికి పైగా మద్యం అమ్మకాలు పెరిగాయి. మద్యం సేల్స్ పెరగడంతో ఎక్సైజ్ శాఖకు రాబడి కూడా పెరిగింది. పై వివరాలు పరిశీలించినట్లయితే ప్రతి ఏటా మద్యం విక్రయాలు పెరుగుతున్నాయి.

గ్రామల్లోనూ మద్యం అమ్మకాలు రికార్డు స్థాయిలో పెరిగాయి. దసరా పండుగ వచ్చిందంటే చాలు మద్యం వ్యాపారులకు కాసుల పండుగే. పండుగ ముందురోజు, ఆరోజు భారీ స్థాయిలో అమ్మకాలు జరుగుతాయి ఈసారి మాత్రం గాంధీ జయంతి కూడా కావడంతో ముందస్తుగానే మద్యం విక్రయాలకు తెరలేపారు. అక్టోబర్ 2న ఎలాగూ మద్యం దుకాణాలు మూసివేయక తప్పనందున వారు కూడా ముందే సరుకు తెచ్చిపెట్టుకున్నారు.

## విండోస్ 10కు కాలం చెల్లినట్లే..

మొదటిపేజీ తరువాయి..

అవ్వాల్సిందే. విండోస్ 10కు సపోర్ట్ నిలిపివేయనున్నట్లు దాదాపు రెండేళ్ల క్రితమే మైక్రోసాఫ్ట్ ప్రకటించింది. ఆ గడువు మరికొన్ని రోజుల్లో ముగియనుంది. విండోస్ 10కు మైక్రోసాఫ్ట్ సపోర్ట్ నిలిపివేసినా ఎప్పటిలానే ఓఎస్ పని చేస్తుందని మైక్రోసాఫ్ ప్రతినిధి తెలిపారు. అయితే, సెక్యూరిటీ అప్‌డేట్స్ మాత్రం రావని స్పష్టంచేశారు. దీనివల్ల భద్రతా పరమైన రిస్కులు, మాల్‌వేర్, కంపాటబిలిటీ వంటి సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. ముఖ్యంగా ఆన్‌లైన్‌లో బ్రౌజింగ్ చేసే వారికి రిస్క్ పొంచి ఉంటుందని పేర్కొన్నారు. అయితే, సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ అప్‌డేట్స్ మాత్రం 2028 అక్టోబర్ వరకు కొనసాగుతాయని మైక్రోసాఫ్ట్ స్పష్టంచేసింది. ఇది ప్రాథమిక స్థాయిలో భద్రతను మాత్రమే అందించగలదు. అలాగే, ఆపరేటింగ్ సిస్టమ్ సెక్యూరిటీ అప్‌డేట్స్‌తో పోలిస్తే యాంటీ వైరస్‌లు ఇచ్చే భద్రత అంతంతమాత్రమేనని పేర్కొంది. ఒకవేళ పూర్తి స్థాయిలో భద్రత కోరుకునేవారైతే ఎక్స్‌టెండెడ్ సెక్యూరిటీ అప్‌డేట్స్ ప్రోగ్రామ్‌ను ఎంపిక చేసుకోవచ్చని మైక్రోసాఫ్ట్ సూచించింది. దీనికి కొంతమొత్తం చెల్లించాల్సి ఉంటుంది. అక్టోబర్ 15 నుంచి డివైజ్ సెట్టింగ్స్‌లో సబ్‌స్క్రిప్షన్ ఆప్షన్‌ను అందుబాటులో ఉంటుంది. మైక్రోసాఫ్ట్ విండోస్ 10ను లక్షలాది మంది వినియోగిస్తున్నారు. వారంతా 11కు అప్‌గ్రేడ్ అయ్యేలా చూడాలన్నది మైక్రోసాఫ్ట్ భావిస్తోంది. అందుకే విండోస్ 11కు అప్‌గ్రేడ్ అవ్వకపోతే సెక్యూరిటీ అప్‌డేట్స్ నిలిపివేస్తామంటోంది. ఏదైనా కారణం చేత విండోస్ 10లోనే కొనసాగాల్సి వస్తే.. డబ్బులు పెట్టి ఎక్స్‌టెండెడ్ సెక్యూరిటీ అప్‌డేట్స్ ప్రోగ్రామ్ కింద సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాల్సి ఉంటుంది. అంతేకాదు ఈ ఈఎస్‌యూ ప్రోగ్రామ్‌లో కేవలం సెక్యూరిటీ అప్‌డేట్స్ మాత్రమే లభిస్తాయి. కొత్త ఫీచర్లు గానీ, డిజైన్ మార్పిడి రిక్వెస్టులు గానీ, నాన్ సెక్యూరిటీ రిక్వెస్టులు గానీ అందించదు.

# కొండారెడ్డిపల్లి దసరా వేడుకల్లో సీఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి..

దసరా ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. స్థానిక కట్టమైసమ్మ దేవాలయంలో ఆయన పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులతో కలిసి జమ్మిచెట్టు వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. మరోవైపు స్వగ్రామంలో దసరా ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొంటున్నారని సమాచారం అందడంతో .. ఆ పరిసర గ్రామాల ప్రజలంతా కొండారెడ్డిపల్లెకు భారీగా తరలివచ్చారు. దీంతో ఆ గ్రామం జనసంద్రంగా మారింది. మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో కొండారెడ్డిపల్లెలో భారీగా పోలీసులు మోహరించారు. దసరా వేడుకల్లో భాగంగా కుటుంబ సభ్యులతో కలిసి జమ్మి పూజ కార్యక్రమంలో సిఎం రేవంత్ పాల్గొన్నారు. కొండారెడ్డిపల్లిలో కుటుంబసభ్యులతో కలిసి కోట మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన సీఎం. ÷రిళిట మైసమ్మ అమ్మవారి దర్శనం అనంతరం దసరా వేడుకల్లో భాగంగా జమ్మిచెట్టు పూజా కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు పాల్గొన్నారు.



## విజయ్ దేవరకొండ-రష్మికల ఎంగేజ్మెంట్

మొదటిపేజీ తరువాయి..


ఎప్పటినుంచో ప్రచారం జరుగుతోంది. అయితే వీరెప్పుడూ తమ ప్రేమ బంధం గురించి అధికారికంగా మాట్లాడలేదు. కానీ ఇద్దరి సోషల్ మీడియా పోస్టుల, ఫొటోస్ మాత్రం విజయ్-రష్మికల డేటింగ్ ను చాలా సార్లు కన్ఫార్మ్ చేశాయి. ఫారిన్ టూర్లు, వెకేషన్ లు.. ఇలా ఎక్కడకు వెళ్లినా జంటగానే వెళ్లారు విజయ్ -రష్మిక. అయితే వేర్వేరుగా ఫొటోలు షేర్ చేస్తూ ఇన్ డైరెక్టుగా తమ ప్రేమ విషయాన్ని బయట పెడుతున్నారీ లవ్ బర్డ్స్. ఇక సినీ అభిమానులు కూడా విజయ్-రష్మికలు త్వరలోనే పెళ్లి చేసుకుంటారని అంచనా వేస్తున్నారు. ఇప్పుడు అదే నిజం కానుంది. విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న లు నిశ్చితార్థం చేసుకున్నారు. శుక్రవారం (అక్టోబర్ 03) ఉదయం విజయదేవరకొండ ఇంట్లోనే ఈ ప్రేమ పక్షులు ఉంగరాలు మార్చుకున్నారు. విజయ్ దేవరకొండ-రష్మిక ఎంగేజ్మెంట్ వేడుకకు కేవలం ఇరు కుటుంబసభ్యులు, అతికొద్ది మంది సన్నిహితులు మాత్రమే హాజరైనట్లు సమాచారం. ఇక వచ్చే ఏడాది ఫిబ్రవరిలో విజయ్-రష్మికల పెళ్లి జరగనుందని సమచారం. చాలా మంది సెలబ్రిటీ ల్లాగే వీరు కూడా డెస్టినేషన్ వెడ్డింగ్ కు ప్లాన్ చేసినట్లు సమాచారం. అయితే అత్యంత గోప్యతతో ఈ ఎంగేజ్ మెంట్ వేడుకలను నిర్వహించినట్లు తెలుస్తోంది. అలాగే దీనిపై ఇప్పటివరకు ఇంకా అధికారిక ప్రకటన కూడా రాలేదు. విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న కలిసి గీత గోవిందం సినిమాలో నటించారు. అప్పటి నుంచే వీరి మధ్య మంచి అనుబంధం ఏర్పడింది. దీని తర్వాత డియర్ కామ్రెడ్ సినిమాలోనూ స్క్రీన్ షేర్ చేసుకున్నారీ లవ్ బర్డ్స్. ఈ రెండు సినిమాలతోనే వీరి మధ్య ప్రేమకు మంచి పునాది ఏర్పడిందని సమాచారం. కాగా విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నాలు ఇప్పుడూ పాన్ ఇండియా స్టార్స్ గా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఇటీవలే కింగ్ డమ్ సినిమాతో మరో హిట్ ను ఖాతాలో వేసుకున్నాడు విజయ్. మరోవైపు రష్మిక కూడా దక్షిణాది సినిమాలతో పాటు బాలీవుడ్ సినిమాలు కూడా చేస్తోంది.

## రేవంత్ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో ఓడిస్తా..

మొదటిపేజీ తరువాయి..

వ్యక్తం చేశారు. "వచ్చే ఎన్నికల్లో తెలంగాణకు వెళ్లి రేవంత్‌ను ఓడించి తీరుతాను.. రాహుల్ గాంధీ, మోడీ ఎవరూ కాపాడలేరు" అని తాజాగా ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రకటించారు. బిహార్ ఎన్నికలు జరుగుతున్న సమయంలో తన జన్ సురాజ్ పార్టీని బలోపేతం చేసుకోవడానికి రేవంత్ రెడ్డిని ప్రశాంత్ కిషోర్ ఉపయోగించుకుంటున్నారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

2023 డిసెంబర్‌లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు పై విమర్శలు గుప్పించారు. కేసీఆర్ తన కేబినెట్‌లో బిహార్‌కు చెందిన అధికారులను ఎక్కువగా నియమించారని, వారిని అడ్డం పెట్టుకుని కుట్రలు చేస్తున్నారని..దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ఆ సమయంలో ఓ టీవీ చానల్ తో మాట్లాడుతున్న సమయంలో "తెలంగాణ %ణచీూ% బిహార్ %ణచీూ% కంటే బెటర్.. బిహార్ వాళ్ల %ణచీూ%లోనే కూలీ పని ఉంది" అని రేవంత్ పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు బిహార్



ప్రజలను అవమానించినట్లుగా ఉన్నాయని బీజేపీ, ఆర్జేడీ, జేడీయూ వంటి పార్టీల నుంచి తీవ్ర విమర్శలు వచ్చాయి. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ప్రశాంత్ కిషోర్ సీరియస్ గా తీసుకున్నారు. "రేవంత్ బిహార్ ప్రజలను అవమానిస్తున్నాడు. బిహార్ వాళ్ల %ణచీూ% తక్కువ అంటే, మీరు మా సహాయం ఎందుకు అడిగారు?" అని ప్రశాంత్ కిషోర్ ప్రశ్నించారు. రేవంత్ తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఢిల్లీలో తనను మూడుసార్లు సంప్రదించి, ఎన్నికల వ్యూహాలకు సహాయం అడిగారని కూడా పీకే తెలిపారు. 2025 ఆగస్టులో బిహార్‌లో కాంగ్రెస్-ఆర్జేడీ కలిసి నిర్వహించిన 'వోటర్ అధికార్ యాత్ర'లో రేవంత్ రెడ్డి పాల్గొనడం ప్రశాంత్ కిషోర్‌కు ఆగ్రహం తెప్పించింది. రాహుల్ గాంధీ, తేజస్వి యాదవ్ నేతృత్వంలో జరిగిన ఈ 16 రోజుల యాత్రలో రేవంత్ ప్రచారం చేయడం బిహార్ ప్రజల అవమానమని ప్రశాంత్ కిషోర్ అప్పుడే ఖండించారు. "రేవంత్ బిహార్ వాళ్లపై దుర్మార్గ వ్యాఖ్యలు చేస్తాడు. బిహార్ గ్రామాలకు వస్తే, ప్రజలు అతన్ని తరిమికొడతారు" అని హెచ్చరించారు. రాహుల్ గాంధీ రేవంత్‌ను ఆహ్వానించడం "బిహార్ గౌరవానికి అవమానం" అని కూడా విమర్శించారు. ప్రశాంత్ కిషోర్ 2025లో బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో జన్ సురాజ్ పార్టీతో పోటీ పడుతున్నారు. ఆత్మగౌరవ నినాదం ద్వారా బిహార్ ప్రజల్లో తమ పార్టీకి మద్దతు పెంచుకోవాలని, కాంగ్రెస్‌పై రేవంత్‌తో లింక్ చేసి విమర్శలు రేకెత్తించాలని వ్యూహమని భావిస్తున్నారు. ప్రశాంత్ కిషోర్ తనను టార్గెట్ చేస్తూ చేస్తున్న విమర్శలు, ఆరోపణలపై ఇప్పటి వరకూ రేవంత్ రెడ్డి స్పందించలేదు.

# అలయ్ బలయ్ సోదరభావం పెంపొందించే వేడుక

మొదటిపేజీ తరువాయి..

అలయ్ బలయ్ కార్యక్రమాన్ని రాష్ట్రపతి ద్రౌపదీముర్మ ప్రశంసించారు. సోదరభావాన్ని పెంపొందించే వేడుక 'అలయ్ బలయ్' అని రాష్ట్రపతి ద్రౌపదీముర్మ అన్నారు. హైదరాబాద్‌లో నేడు ఈ పండుగ ఎంతో ఉత్సాహంగా నిర్వహించనున్నారని తెలిసి సంతోషించానని పేర్కొన్నారు. హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఏటా అలయ్ బలయ్ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో తెలంగాణ ప్రజలకు అభినందనలు తెలుపుతూ రాష్ట్రపతి సందేశమిచ్చారు. తెలంగాణ ఆచారాలను పునరుజ్జీవింప జేయడానికి బండారు దత్తాత్రేయ అలయ్ బలయ్ పండుగను ప్రారంభించారు. ఇది సోదరభావాన్ని పెంపొందించే వార్షిక సాంస్కృతిక ఉత్సవం. అన్నివర్గాల ప్రజలను ఒక్కచోట చేర్చి తెలంగాణకు చెందిన గొప్ప సంస్కృతిని ప్రదర్శిస్తోంది. ప్రజల్లో ఐక్యత, సమాజ విలువలను వ్యాప్తి చేసేందుకు ఓ సామాజిక సమావేశంగా ఇది ఉపయోగపడుతోంది. అలయ్ బలయ్ వేడుకలు ఘనంగా జరగాలని కోరుకుంటున్నానని రాష్ట్రపతి పేర్కొన్నారు. వేషభాషలు వేరయినా అందరం భారతీయులమనే భావనతో కలిసి ముందుకెళు _న్నామని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించిన 'అలయ్ బలయ్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖులను దత్తాత్రేయ సత్కరించారు. అనంతరం పలువురు ప్రముఖులు మాట్లాడారు. తొలుత వెంకయ్యనాయుడు మాట్లాడుతూ అందరం కలిసి ఉండాలనేది అలయ్ బలయ్ ఉద్దేశమన్నారు. 20 ఏళ్లుగా బండారు దత్తాత్రేయ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని కొనియాడారు. కొందరు కులం, మతం, వర్ణం, వర్గం, జాతి పేరుతో ప్రజల్ని చీల్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మన దేశంలో అలాంటి ఆశలు పెట్టుకున్నవారు నిరాశ చెందక తప్పదని చెప్పారు. చిన్నచిన్న విభేదాలు వచ్చినా భారతీయులం అనే భావనతో అందరూ కలిసి వెళ్తుంటారన్నారు. ఈ కార్యక్రమంతో ఐక్యతా సందేశాన్ని అందించడం ముదావహమని పేర్కొంటూ దత్తాత్రేయ, విజయలక్ష్మిలకు వెంకయ్యనాయుడు అభినందనలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలతో మన సంస్కృతి, సంప్రదాయాలు ప్రజలకు తెలుస్తాయని సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. అందర్నీ ఒక్కచోట చేర్చి ఐక్యత తెచ్చేందుకు ఉపయోగపడుతుందన్నారు. సంప్రదాయాలకు అనుగుణంగా అలయ్ బలయ్ నిర్వహిస్తున్న దత్తాత్రేయ, విజయలక్ష్మిలకు ఆయన అభినందనలు తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ దత్తాత్రేయ అజాత శత్రువని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన్ను ప్రేమిస్తారని.. అందుకే పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున ఇక్కడికి వచ్చారని చెప్పారు. ప్రముఖ సినీనటుడు నాగార్జున మాట్లాడుతూ ఇలాంటి సత్కారం తనకు మొదటిసారి అని.. చాలా కొత్తగా ఉందని చెప్పారు. దత్తాత్రేయకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. మనమంతా కలసి ఉన్నామని చెప్పడంతో పాటు ఒకరికి ఒకరమన్న ధైర్యం కల్పించిందన్నారు. 2005 నుంచి ఇప్పటి వరకు 20 ఏళ్లుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా జరుగుతున్న ఈ కార్యక్రమం తమకెంతో కాన్ఫిడెన్స్ ఇస్తుందన్నారు. దత్తాత్రేయతో తనకు ఎప్పటినుంచో పరిచయం ఉందని.. దీనికి ఆహ్వానించడం ఎంతో ఆనందంగా ఉందని నాగార్జున చెప్పారు. ప్రముఖ హాస్య నటుడు బ్రహ్మానందం మాట్లాడుతూ అలయ్ బలయ్ అంటే హృదయపూర్వకంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ప్రేమను పంచుకోవడమని చెప్పారు. శాంతి, ప్రేమ కరవైపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి పరస్పరం గౌరవించుకోవడం అవసరమన్నారు. శ్రీరాముడి కాలం నుంచి నేటి వరకు ఇది కొనసాగుతోందన్నారు. హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో 'అలయ్ బలయ్' ప్రారంభమైంది. ఏటా దసరా మర్నాడు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. దీనికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, భాజపా ఎంపీ లక్ష్మణ్, ప్రముఖ సినీనటులు నాగార్జున, బ్రహ్మానందం, ఎమ్మెల్యే సుజనాచౌదరి, సీపీఐ నేత నారాయణ, మందకృష్ణ మాదిగ, కల్వకుంట్ల కవిత తదితరులు హాజరయ్యారు.

# రక్షణశాఖ భూములు అప్పగించండి

వినతి పత్రాన్ని పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటారని పొన్నం ఆశాభావం వ్యక్తం చేశారు. జంట నగరాల్లో ప్రజలకు కీలకమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో రక్షణ శాఖ భూములు ఎంతో ఉపయోగపడతాయని, కంటోన్మెంట్ నుంచి తెలంగాణ ప్రభుత్వానికి యూజర్ ఛార్జీల కింద వచ్చే దాదాపు రూ.వెయ్యి కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని రక్షణమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆ బకాయిలను సకాలంలో విడుదల చేయడం వల్ల రక్షణ శాఖ పరిధిలో అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడం, అవసరమైన పౌర సేవలు కొనసాగించడంలో రాష్ట్ర ప్రభుత్వానికి మద్దతు లభిస్తుందని పొన్నం వివరించారు. ప్రజా వినియోగం కోసం కొన్ని రక్షణ భూములను ఇవ్వడానికి అంగీకరించినందుకు భారత ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్న మంత్రి పొన్నం.. ఈ భూములను అప్పగించే ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు వీలైనంత త్వరగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని రాజ్‌నాథ్ సింగ్‌కు అందించిన వినతి పత్రంలో పొన్నం అభ్యర్థించారు. మంత్రి పొన్నం తన లేఖలో రక్షణ శాఖ భూములను ప్రజా ప్రయోజనాల కోసం తెలంగాణ ప్రభుత్వానికి కేటాయించేందుకు కేంద్రం సానుకూలంగా ముందుకు రావడంపై ధన్యవాదాలు తెలిపారు. భూమి అప్పగింపు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. నగరాభివృద్ధి, పౌర సౌకర్యాల కోసం జరుగుతున్న మౌలిక సదుపాయాలు, మొబిలిటీ ప్రాజెక్టులకు ఈ భూమార్పిడి అత్యవసరమని గుర్తు చేశారు. అదే విధంగా, గత కొంతకాలంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు జరగకపోవడంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, ప్రజాస్వామ్య పరిరక్షణ దృష్ట్యా ఎన్నికలు త్వరితగతిన నిర్వహించాలంటూ రక్షణ మంత్రిని అభ్యర్థించారు. హైదరాబాద్ అభివృద్ధి దిశలో రక్షణ శాఖ అవసరమైన చర్యలు తీసుకుంటుందనే విశ్వాసం తనకుందని మంత్రి పొన్నం ప్రభాకర్ లేఖలో పేర్కొన్నారు. గత నెలలో ఢిల్లీలో రక్షణ మంత్రితో జరిగిన సమావేశంలో ప్రతిష్ఠాత్మక గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం హైదరాబాద్‌లోని 98.20 ఎకరాల రక్షణ భూమిని రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. గత నెలలో ఢిల్లీలో రక్షణ మంత్రితో జరిగిన సమావేశంలో, ప్రతిష్ఠాత్మక గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ కోసం హైదరాబాద్‌లోని 98.20 ఎకరాల రక్షణ భూమిని రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మూసీ, ఈసా నదుల సంగమం వద్ద గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీని స్థాపించడానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రణాళికలను ముఖ్యమంత్రి ఆ సమయంలో కేంద్ర మంత్రికి వివరించారు.

## విద్య, వ్యాపార రంగాల్లో జైనుల కీలకపాత్ర



ఈ ఎగ్జిబిషన్ మూడు రోజులపాటు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడుతూ.. ప్రకృతి వనరులు సంక్షోభంలో ఉన్న ఈ రోజుల్లో జైన తత్వం నియంత్రణ మార్గాన్ని చూపిస్తుందన్నారు. ఆధ్యాత్మికత, వ్యాపార రంగం, విద్య, సంస్కృతి కలిసి జైన సమాజం గరిష్ఠ స్థాయిలో ఎదగడానికి ఈ జీటో కనెక్ట్ వేదికగా మారిందన్నారు. ప్రపంచానికి ప్రేరణగా వాణిజ్యం, సాంస్కృతిక భావం, ఆధ్యాత్మికత, సమాజ సేవ లక్ష్యాలను కలిపి రూపొందించిన ఒక సమగ్ర ఈవెంట్‌గా ఆయన అభివర్ణించారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. విలువలతో కూడిన వృద్ధికి చిరునామాగా తెలంగాణ దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా మారిందన్నారు. పారిశ్రామికాభివృద్ధికి అత్యంత అనుకూలంగా ఉన్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పారిశ్రామిక వేత్తలను కోరారు. ఒకప్పుడు పారిశ్రామికవేత్తలు ప్రభుత్వాలిచ్చే రాయితీలు, ప్రోత్సాహకాలను చూసే పెట్టుబడులు పెట్టేవారన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఇప్పుడు వారి ఆలోచన తీరు కూడా మారిందన్నారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే నిర్ణయం తీసుకుంటారన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, యోగా గురువు రాందేవ్ బాబా తదితరులు హాజరయ్యారు. అంతకుముందు బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకున్న రాజ్‌నాథ్ సింగ్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్,రామచంద్రారవు తదితరులు స్వాగతం పలికారు.

## బాపూఘాట్ వద్ద గాంధీజయంతి వేడుకలు

మొదటిపేజీ తరువాయి..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. బాపూఘాట్ వద్ద నివాళులు అర్పించిన వారిలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా బాపూఘాట్ వద్ద సర్వమత ప్రార్థనల్లో గవర్నర్ పాల్గొన్నారు. దసరా రోజు కూడా కావడంతో గవర్నర్ తదితరులు పాల్గొని శుభకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి భౌతికకాయానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు నివాళులు అర్పించారు. హైదారాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ దామోదర్‌రెడ్డి బుధవారం రాత్రి మృతిచెందారు. ప్రజల సందర్శనార్థం ఇవాళ జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో భౌతికకాయాన్ని ఉంచారు.దామోదర్‌రెడ్డి భౌతికకాయానికి నివాళులు అర్పించి, ఆయన కుటుంబ సభ్యులను సీఎం పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రైతు కమిషన్ ఛైర్మన్ కోదండ రెడ్డి తదితరులు ఉన్నారు. దామోదర్ రెడ్డి, తాను ఒకేసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికై అసెంబ్లీలో అడుగుపెట్టామని, ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేశారని కోదండరెడ్డి కొనియాడారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్నాయని... కోలుకుని తిరిగి పార్టీలో ఉంటారని తాము భావించామన్నారు. ఆయన మృతి ఉమ్మడి నల్గొండ జిల్లాకే కాదు తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటని పేర్కొన్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఆయన హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో బుధవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. ఖమ్మం జిల్లా, లింగాల గ్రామంలో జన్మించిన దామోదర్ రెడ్డి ఉమ్మడి రాష్ట్రంలో నల్గొండ జిల్లా, తుంగతుర్తి నియోజకవర్గం నుంచి నాలుగు పర్యాయాలు ఎంఎల్ఏగా ఎన్నికయ్యారు. సూర్యాపేట నుంచి ఒక పర్యాయం ఎంఎల్ఏగా విజయం సాధించారు. 2023 చివరలో జరిగిన ఎన్నికల్లో సూర్యాపేట నియోజకవర్గంలో నుంచి పోటీ చేసి స్వల్ప తేడాతో ఓటమిపాలయ్యారు. దామోదర్‌రెడ్డిని ఆయన అభిమానులు 'టైగర్' అని ముద్దుగా పిలుచు కుంటారు. ఆయన అంత్యక్రియలు తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంలో ఈ నెల 4వ తేదీన నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. దామోదర్ రెడ్డి పార్థివదేహాన్ని కడసారి సందర్శించేందుకు సూర్యాపేటలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేస్తున్నారు. దామోదర్ రెడ్డి మరణం పట్ల సిఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## ఒప్పందానికి అంగీకరించండి

మొదటిపేజీ తరువాయి..

నరకం చూపిస్తానని తీవ్రంగా హెచ్చరించారు.చాలా ఏళ్లుగా మధ్యప్రాచ్యంలో క్రూరమైన, హింసాత్మక ముప్పుగా హమాస్ ఉంది. వారు అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌లో మారణహోం సృష్టించారు. శిశువులు, పిల్లలు, స్త్రీలు, పురుషులు, వృద్ధులు ఇలా ఎవరినీ విడిచిపెట్టకుండా చాలా మందిని చంపారు. మరెంతో మంది జీవితాలను భరించలేనంత దుర్భరంగా మార్చారు. దీనికి ప్రతీకారంగా ఇజ్రాయెల్ చేసిన దాడుల్లో ఇప్పటికే 25వేలకుపైగా హమాస్ సైనికులు చనిపోయారు. మిగిలిన వారు కూడా ఇజ్రాయెల్ సైన్యం మధ్యలో చిక్కుకున్నారు. వారి జీవితాలు కూడా త్వరలో ఆరిపోయేలా ఉన్నాయి.

నేను కేవలం 'గో' అని అంటే చాలు. మీ అంతం ఖాయం. మీరు ఇప్పుడు ఎక్కడ ఉన్నారో, ఎవరెవరు ఉన్నారో మాకు తెలుసు. మీరు కచ్చితంగా వేటాడబడతారు. చంపబడతారు.


**కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్**

Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality

Regd. Off: 29/1, 1వ అంతస్తు సర్ ఎమ్ ఎన్ కృష్ణారావు రోడ్, లాల్‌బాగ్ వెస్ట్ గేట్ దగ్గర, బసవనగుడి, బెంగళూరు- 560004 వెబ్: www.canfinhomes.com

**కార్యాలయ ఆవరణ కావలెను**

కెన్ ఫిన్ హెూమ్స్ లిమిటెడ్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీకి గ్రౌండ్ ఫ్లోర్ / మొదటి / రెండవ అంతస్తులో 800-1000 చదరపు అడుగుల స్థలం మంచి ప్రాంతంలో 5 నుండి 10 సంవత్సరాల పాటు లీజుకు ఈ క్రింది ప్రదేశంలో అవసరం:

| క్రమ సంఖ్య | లొకేషన్ | సంప్రదించాల్సిన వ్యక్తి మరియు హెూదా | సంప్రదింపు నంబర్ మొబైల్ & ల్యాండ్‌లైన్ |
|---|---|---|---|
| క్ర.సం.1 | సంగారెడ్డి | పి అనిల్ బ్రాంచ్ ఇన్‌ఛార్జ్ | 08455-277550<br>7625 079 234 |

ఆసక్తిగల ప్రాంగణ యజమానులు తమ ఆఫర్‌లను క్లోజ్డ్ ఎన్వలప్‌లో కెన్ ఫిన్ హెూమ్స్ లిమిటెడ్, సంగారెడ్డి బ్రాంచ్ H.No 58, MIG 1 ఫ్లోర్, ఫేజ్ 2, సైట్ 1 పోతిరెడ్డిపల్లి, బైపాస్ రోడ్, సంగారెడ్డి, తెలంగాణ-502295 కు మా వెబ్‌సైట్ www.canfinhomes.com లోని మా ఫార్మాట్ ప్రకారం **15 అక్టోబర్ 2025**న లేదా అంతకు ముందు పైన పేర్కొన్న సంప్రదింపు వ్యక్తికి పంపవచ్చు.
ఆవరణలు అన్ని సౌకర్యాలు / వసతులతో సిద్ధంగా ఉండాలి. బ్రోకర్లు / మధ్యవర్తుల నుండి ఆఫర్‌లు స్వీకరించబడవు. ఎటువంటి కారణం చెప్పకుండానే ఏదైనా లేదా అన్ని ఆఫర్‌లను తిరస్కరించే హక్కు కెన్ ఫిన్ హెూమ్స్ లిమిటెడ్‌కు ఉంది. ఏ రూపంలోనైనా ప్రచారం చేయడం వల్ల ఆఫర్ అనర్హమైనదిగా పరిగణించబడుతుంది. ఎటువంటి బ్రోకరేజ్ చెల్లించబడదు.

తేదీ: 03-10-2025
స్థలం: సంగారెడ్డి

సం /- అధీకృత అధికారి
కెన్ ఫిన్ హోమ్స్ లి.



**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

ఎం.జి. రోడ్ బ్రాంచ్ (20160)
కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.
e-mail : sbi.20160@sbi.co.in

**స్వాధీన నోటీసు (సింబాలిక్)**

**(నియమం 8(1) మరియు (2) కింద (స్థిరాస్తి కోసం)**

దిగువ సంతకందారు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎం.జి. రోడ్ బ్రాంచ్ (20160) కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ ) రూల్స్ 2002 సెక్షన్ 13(12)తో చదువబడిన రూల్ 3 ప్రకారం అందించబడిన అధికారాలను వినియోగించుకొని రుణగ్రహీత **కుంచె వెంకట శ్రీ సత్య మణిదీప్, తండ్రి కుంచె వెంకట రంగ కిరణ్, H.No: 3-2-150/2A, విద్యానగర్ కాలనీ, చుంచుపల్లి, కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. తెలంగాణ రాష్ట్రం** వారిని నోటీసులో పేర్కొన్న మొత్తం **రూ.4,96,23,514/- (రూపాయలు నాలుగు కోట్ల తొంభై ఆరు లక్షల ఇరవై మూడు వేల ఐదు వందల పద్నాలుగు మాత్రమే)** మరియు **30-07-2025** నుండి వడ్డీ + ఖర్చులను నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు తిరిగి చెల్లించాలని కోరుతూ **30-07-2025** తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయడం జరిగింది.

**M/s కుంచె వెంకట శ్రీ సత్య మణిదీప్**
**తండ్రి కుంచె వెంకట రంగ కిరణ్,**
**H.No:3-2-150/2A, విద్యానగర్ కాలనీ, చుంచుపల్లి,**
**కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. తెలంగాణ రాష్ట్రం**
**లోన్ A/c :41979135984**
**హామీదారులు:**
**1) శ్రీ కుంచె వెంకట రంగ కిరణ్, తండ్రి సత్యనారాయణ**
**2) శ్రీమతి కుంచె పద్మావతిదేవి, భర్త వెంకట రంగ కిరణ్**

రుణగ్రహీత/హామీదారుడు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, **30-09-2025**న పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(4) మరియు నిబంధన 8 కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని, క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నట్లు రుణగ్రహీత/హామీదారునికి మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది.
ముఖ్యంగా రుణగ్రహీత/హామీదారు మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించకూడదని మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, M.G రోడ్ బ్రాంచ్ (20160)** కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వారికీ చెల్లించాల్సిన **రూ. 4,96,23,514/- (రూపాయలు నాలుగు కోట్ల తొంభై ఆరు లక్షల ఇరవై మూడు వేల ఐదు వందల పద్నాలుగు మాత్రమే)** మరియు 30.07.2025 నుండి వడ్డీకి లోబడి ఉంటాయి.

**స్థిరాస్తి యొక్క వివరణ (పత్రాల ప్రకారం)**

**ఐటమ్ నంబర్:1** : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్ గ్రామం & మండలంలో సర్వే నంబర్ 294/Aలో 2420 చ.గజాలు, సర్వే నంబర్ 295/AAలో 4958.00 చదరపు గజాలు మరియు సర్వే నంబర్ 292లో 1815.00 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఓపెన్ ల్యాండ్ మొత్తం 8833.00 చదరపు గజాల విస్తీర్ణంలో, **టైటిల్ డీడ్ డాక్యుమెంట్ సంఖ్య:265/2003 తేదీ 12.05.2003. శ్రీ కుంచె వెంకట రంగ కిరణ్ మరియు శ్రీమతి కుంచె పద్మావతిదేవి** పేరు మీద ఉన్న ఓపెన్ ల్యాండ్ యొక్క యావత్తు, సరిహద్దులు: తూర్పు: గురుదయాళ్ అగర్వాల్ భూమి, పశ్చిమం: మల్లెల రామయ్య భూమి, ఉత్తరం: పాత రోడ్డు, దక్షిణం: సింగభూపాలం ప్రాజెక్ట్ ప్రధాన కాలువ.
**ఐటమ్ నంబర్: 2:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్ గ్రామం & మండలం యొక్క సర్వే నెం:296లో 1331.00 చ.గ.ల విస్తీర్ణంలో **శ్రీ కుంచె వెంకట రంగ కిరణ్ మరియు శ్రీమతి కుంచె పద్మావతిదేవి పేరు మీద, టైటిల్ డీడ్ డాక్యుమెంట్ నెం: 294/2003 తేదీ 03.06.2003.** ఓపెన్ ల్యాండ్ యొక్క యావత్తు, సరిహద్దులు: తూర్పు: శ్రీ కుంచె వెంకట రంగ కిరణ్ మరియు శ్రీమతి కుంచె పద్మావతిదేవి ఆస్తి, పశ్చిమం: చింతలపూడి రాములు భూమి, ఉత్తరం: పాత రోడ్డు, దక్షిణం: సింగభూపాలెం ప్రాజెక్ట్ ప్రధాన కాలువ.

తేదీ: 04-10-2025
స్థలం: కొత్తగూడెం

సం /- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



**ICICI Home Finance** | కార్పొరేట్ ఆఫీస్: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ICICI HFC టవర్, అంధేరి - కుర్లా రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబై- 400059, ఇండియా

బ్రాంచ్ ఆఫీస్: షాప్. నం. 8 & 9, 1వ అంతస్తు, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ పక్కన, పార్క్ రోడ్, కర్నూలు- 518001, బ్రాంచ్ ఆఫీస్: 1వ అంతస్తు, యూనిట్ నం. 5, శ్రీధర్స్ కృష్ణ టవర్స్, డి నెం. 26-15-27, ఎఫ్ఎఫ్ 5-6 ఇస్కాన్ సిటీ, నెల్లూరు సిటీ- 524004

**[రూల్ 8(6)కి సంబంధించిన నిబంధనను చూడండి] సిరాస్తుల విక్రయానికి నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002రూల్ 8(6)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 అనుసరించి స్థిరాస్తుల విక్రయం కోసం ఇ-వేలం విక్రయ ప్రకటన.
దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖాగా/ఛార్జ్ చేయబడిందని సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి దీని ద్వారా నోటీసు ఇవ్వబడింది, ఐసిఐసిఐ హెూమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకోవడం జరిగింది, ఇవ్వబడిన సంక్షిప్త వివరాల ప్రకారం, **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితే ఉందో అది"** అనే వాటిపై విక్రయించడం జరుగుతుంది.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీతలు/ హామీదారులు/ చట్టపరమైన వారసుల పేరు లోన్ అకౌంట్ నం. | సెక్యూర్డ్ అసెట్(లు)కు తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్, ఇంకా ఏవైనా | మొత్తం బకాయి | రిజర్వ్ ధర ఎర్నెస్ట్ మని డిపాజిట్ | ప్రాపర్టీ తనిఖీ తేదీ మరియు సమయం | వేలం తేది & సమయం | వేలం తేదీకి ఒక రోజు ముందు | SARFAESI స్టేజి |
|---|---|---|---|---|---|---|---|---|
| (ఎ) | (బి) | (సి) | (డి) | (ఇ) | (ఎఫ్) | (జి) | (హెచ్) | (ఐ) |
| 1. | బసపతి శ్రీనివాసులు (రుణగ్రహీత) బి శోబా రాణి (సహ-రుణగ్రహీత) లాన్ నం.NHKNO00001314024 | హెచ్ నం. 106 మిగ్ హౌసింగ్ బోర్డ్ కాలనీ ఫేజ్ ii ఆదోని మునిసిపాలిటీ ఆదోని- 518503 | రూ. 48,33, 751.00/- సెప్టెంబర్ 26, 2025 | రూ.88,24 680/- రూ.8,82, 468/- | అక్టోబర్ 28, 2025 ఉ. 11.00- మ.03:00 | నవంబర్ 04, 2025 మ.02:00- మ.03:00 | నవంబర్ 03, 2025 సా. 05:00 గం.లకు ముందు | సింబాలిక్ స్వాధీనం |
| | సూరి ప్రసాద్ (రుణగ్రహీత) సూరి ప్రసన్న (సహ-రుణగ్రహీత) లాన్ నం. LHNEL00001511630 & LHNEL00001511633 | భక్తవత్సల నగర్, కొండాయపాలెం ప్రాంతం, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, నెల్లూరు జిల్లా, నెల్లూరు ఆంధ్రప్రదేశ్- 524004 డి.నం. 427 పన్ను ప్రకారం డి.నం. 26-14-111 అసెస్‌మెంట్ నం. 103107911, ఎన్.ఎస్.నం.424, వార్డ్ నెం. 26-1 లో , 576 చదరపు అడుగులు లేదా 8 అంకణం, 112 చదరపు గజాలు లేదా 14 అంక నామ్స్ విస్తీర్ణంలో నిర్మించబడిన ACC షీట్ హౌస్ యొక్క యావత్తు | రూ. 19,17, 011.72/- సెప్టెంబర్ 26, 2025 | రూ.31,48, 740/- రూ.3,14, 874/- | అక్టోబర్ 28, 2025 ఉ. 11.00- మ.03:00 | నవంబర్ 04, 2025 మ.02:00- మ.03:00 | నవంబర్ 03, 2025 సా. 05:00 గం.లకు ముందు | సింబాలిక్ స్వాధీనం |

ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ వాల్యూట్రస్ట్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌సైట్ **(URL Link https://BidDeal.in)** లో నిర్వహించబడుతుంది. తనఖాదారులు/ నోటీసుకు నవంబర్ 03, 2025 సాయంత్రం 05:00 గంటలలోపు మొత్తం బకాయిలను మరింత వడ్డీతో చెల్లించడానికి చివరి అవకాశం ఇవ్వబడింది, లేకుంటే ఈ సెక్యూర్డ్ ఆస్తులు పైన పేర్కొన్న షెడ్యూల్ ప్రకారం విక్రయించబడతాయి.
భావి బిడ్డర్(లు) ఆర్టికల్ పైన పేర్కొన్న ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) RTGS/ డిమాండ్ డ్రాఫ్ట్ (DD) (కాలమ్ E)ని నవంబర్ 03, 2025 సాయంత్రం 04:00 గంటలకు ముందు ICICI హెూమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ చిరునామాలో సమర్పించాలి. భావి బిడ్డర్(లు) ఆర్టికల్ పైన పేర్కొన్న రిజిస్ట్రేషన్ ఫారమ్ & బిడ్ నిబంధనలు మరియు షరతుల ఫారమ్ యొక్క సంతకం చేసిన కాపీని నవంబర్ 03, 2025 సాయంత్రం 05:00 గంటలకు ముందు సమర్పించాలి. ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ డిమాండ్ డ్రాఫ్ట్ (DD) జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి " ICICI హెూమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్- వేలం" పేరుతో ఉండాలి, ఆర్టికల్ పైన పేర్కొన్న బ్రాంచ్ ఆఫీస్ చిరునామాలో చెల్లించాలి.
తనిఖీ, వేలం నిబంధనలు మరియు షరతులు లేదా టెండర్ల సమర్పణకు సంబంధించి ఏవైనా మరిన్ని వివరణల కోసం, దయచేసి ICICI హెూమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ను 9920807300 నంబర్‌లో సంప్రదించండి.
ఎటువంటి కారణాలు తెలుపకుండానే ఏవైనా లేదా అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు అధీకృత అధికారికి ఉంది.
అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి **https://www.icicihfc.com/** ని సందర్శించండి.

తేదీ: అక్టోబర్ 04, 2025
స్థలం: నెల్లూరు, కర్నూలు

అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
CIN Number:- U65922MH1999PLC120106



**ICICI Home Finance** | కార్పొరేట్ ఆఫీస్: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ICICI HFC టవర్, అంధేరి - కుర్లా రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబై- 400059, ఇండియా

బ్రాంచ్ ఆఫీస్: సుప్రియ టవర్స్, 1వ అంతస్తు, డోర్ నెం. 5-37-155, 4/15 బ్రాడిపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ 522002
బ్రాంచ్ ఆఫీస్: డోర్ నెం: 47-3-22, గ్రౌండ్ ఫ్లోర్, 5వ లేన్, ద్వారకా నగర్, విశాఖపట్నం A.P.- 530016.

**[రూల్ 8(6)కి సంబంధించిన నిబంధనను చూడండి] సిరాస్తుల విక్రయానికి నోటీసు**

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 (6) నిబంధనతో చదవబడిన, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద స్థిరాస్తుల అమ్మకానికి ఈ-వేలం అమ్మకపు నోటీసు.
ఐసిఐసిఐ హెూమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్న సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టిన/ఛార్జ్ చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తిని "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా " మరియు "ఏదయితే ఉందో అది" ' ప్రాతిపదికన క్రింద ఇవ్వబడిన సంక్షిప్త వివరాల ప్రకారం విక్రయించబడుతుందని ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీతలు/ హామీదారులు/ చట్టపరమైన వారసుల పేరు లోన్ అకౌంట్ నం. | సెక్యూర్డ్ అసెట్(లు)కు తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్, ఇంకా ఏవైనా | మొత్తం బకాయి | రిజర్వ్ ధర ఎర్నెస్ట్ మని డిపాజిట్ | ప్రాపర్టీ తనిఖీ తేదీ మరియు సమయం | వేలం తేది & సమయం | వేలం తేదీకి ఒక రోజు ముందు | SARFAESI స్టేజి |
|---|---|---|---|---|---|---|---|---|
| (ఎ) | (బి) | (సి) | (డి) | (ఇ) | (ఎఫ్) | (జి) | (హెచ్) | (ఐ) |
| 1. | కాటమారెడ్డి వెంకట లక్ష్మి (రుణగ్రహీత) శ్రీనివాస రావు బలిజీ (సహ-రుణగ్రహీత) Lan No. LHGTR00001376886 | ఫ్లాట్ నం. 102, D నం. 25-27-37D, 388/B, గరుడాద్రి మైఫెయిర్ అపార్ట్‌మెంట్, అంకిరెడ్డి పాలెం గ్రామం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ 522001 | రూ. 31,34, 400/- సెప్టెంబర్ 27, 2025 | రూ. 22,68, 000/- రూ. 2,26,800/- | అక్టోబర్ 17, 2025 ఉదయం 11.00- నుండి మధ్యాహ్నం 03:00 | అక్టోబర్ 24, 2025 మధ్యాహ్నం 02:00 నుండి మధ్యాహ్నం 03:00 | అక్టోబర్ 23, 2025 సాయంత్రం 05:00 గంటల లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 2 | గెడ్డ అనిల్ కుమార్ (రుణగ్రహీత) గెడ్డ కృపావతి (సహ రుణగ్రహీత) లాన్ నం. LHVPM00001488685 & LHVPM00001488713 | ఫ్లాట్ నం. 917, MVV మరియు Mk పార్క్, Sy నం. 59/1B, 60/1, 58/3, 52/5C, 60/6, కూర్మన్నపాలెం, గాజువాక, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ -530026 | రూ. 24,33, 155/- సెప్టెంబర్ 27, 2025 | రూ. 23,92, 335/- రూ. 2,39,234/- | అక్టోబర్ 17, 2025 ఉదయం 11.00- నుండి మధ్యాహ్నం 03:00 | అక్టోబర్ 24, 2025 మధ్యాహ్నం 02:00 నుండి మధ్యాహ్నం 03:00 | అక్టోబర్ 23, 2025 సాయంత్రం 05:00 గంటల లోపు | సింబాలిక్ స్వాధీనం |

ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ వాల్యూట్రస్ట్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌సైట్ **(URL Link https://BidDeal.in)** లో నిర్వహించబడుతుంది. తనఖాదారులు/ నోటీసుకు అక్టోబర్ 23, 2025 సాయంత్రం 05:00 గంటలలోపు మొత్తం బకాయిలను మరింత వడ్డీతో చెల్లించడానికి చివరి అవకాశం ఇవ్వబడింది, లేకుంటే ఈ సెక్యూర్డ్ ఆస్తులు పైన పేర్కొన్న షెడ్యూల్ ప్రకారం విక్రయించబడతాయి.
భావి బిడ్డర్(లు) ఆర్టికల్ పైన పేర్కొన్న ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) RTGS/ డిమాండ్ డ్రాఫ్ట్ (DD) (కాలమ్ E)ని అక్టోబర్ 23, 2025 సాయంత్రం 04:00 గంటలకు ముందు ICICI హెూమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ చిరునామాలో సమర్పించాలి. భావి బిడ్డర్(లు) ఆర్టికల్ పైన పేర్కొన్న రిజిస్ట్రేషన్ ఫారమ్ & బిడ్ నిబంధనలు మరియు షరతుల ఫారమ్ యొక్క సంతకం చేసిన కాపీని అక్టోబర్ 23, 2025 సాయంత్రం 05:00 గంటలకు ముందు సమర్పించాలి. ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ డిమాండ్ డ్రాఫ్ట్ (DD) జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి " ICICI హెూమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ - వేలం" పేరుతో ఉండాలి, ఆర్టికల్ పైన పేర్కొన్న బ్రాంచ్ ఆఫీస్ చిరునామాలో చెల్లించాలి.
తనిఖీ, వేలం నిబంధనలు మరియు షరతులు లేదా టెండర్ల సమర్పణకు సంబంధించి ఏవైనా మరిన్ని వివరణల కోసం, దయచేసి ICICI హెూమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ను 9920807300 నంబర్‌లో సంప్రదించండి.
ఎటువంటి కారణాలు తెలుపకుండానే ఏవైనా లేదా అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు అధీకృత అధికారికి ఉంది.
అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి **https://www.icicihfc.com/** ని సందర్శించండి.

తేదీ: అక్టోబర్ 04, 2025
స్థలం: గుంటూరు, విశాఖపట్నం

అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
CIN Number:- U65922MH1999PLC120106



**AXIS BANK LIMITED** # 5-2-183/184, మోడీ స్క్వేర్, IIIవ అంతస్తు, ఆర్.పి. రోడ్, సికింద్రాబాద్ - 500 003

**రూల్ 8 (1) కింద (స్థిరాస్తి కోసం) స్వాధీనం నోటీసు**

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో UTI బ్యాంక్ లిమిటెడ్ అని పిలువబడేది) యొక్క అధీకృత అధికారి, దాని రిజిస్టర్డ్ కార్యాలయం: "త్రిశూల్", సమర్థేశ్వర్ ఆలయం ఎదురుగా, లా గార్డెన్ దగ్గర, ఎల్లిస్బ్రిడ్జ్, అహ్మదాబాద్-380006, ఇతర ప్రదేశాలలో యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌లోని బ్రాంచ్ ఆఫీస్, రిటైల్ అసెట్ సెంటర్, D.No.5-2-183/184, 3వ అంతస్తు, మోడీ స్క్వేర్, R.P. రోడ్, సికింద్రాబాద్ బ్రాంచ్, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు, 2002లోని నియమం 3తో చదవబడిన సెక్షన్ 13(12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకొని SARFAESI చట్టంలోని సెక్షన్ 13(2) కింద 23-05-2025 / 05-06-2025 రుణగ్రహీత / హామీదారులు / తనఖాదారులను కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేశారు.

| క్ర. సం. | దరఖాస్తుదారు / సహ దరఖాస్తుదారు హామీదారుల పేరు మరియు చిరునామా | లయబిలిటీ రూ.లలో | ఈక్విటబుల్ తనఖా అందించిన ఆస్తులు మరియు స్వాధీనం చేసుకున్న తేదీ |
|---|---|---|---|
| 1. | 1. **M/s. లియో ట్రేడెక్స్ (దరఖాస్తుదారు)**, ప్రాతినిధ్యం వహిస్తున్న దాని ప్రొప్రైటర్ శ్రీ సంజీవి శ్రీనివాసన్, ఫ్లాట్ నెం. 78, గ్రౌండ్ ఫ్లోర్ 4-6-16/1, వేదుల హౌస్, సావర్కర్, IDA మల్లాపూర్ ఫేజ్- 2, తను సూపర్ మార్కెట్ దగ్గర, ఉప్పల్, రంగారెడ్డి, హైదరాబాద్-500076. 2. **శ్రీ సంజీవి శ్రీనివాసన్ (గ్యారంటర్)**, S/o. శ్రీ సాలపాకం శ్రీనివాసన్, ఫ్లాట్ నెం. 170,171,172, ఫ్లాట్ నెం.102, పార్వతి మెడోస్, తిరుమల హిల్స్, గోల్డెన్ టెంపుల్ దగ్గర పుప్పాలగూడ, రంగారెడ్డి తెలంగాణ - 500089. 3. **శ్రీమతి సంజీవి కామాక్షి, (గ్యారంటర్)**, W/o. శ్రీ సంజీవి శ్రీనివాసన్, ఫ్లాట్ నం. 170,171,172, ఫ్లాట్ నం. 102, పార్వతి మెడోస్, తిరుమల హిల్స్, గోల్డెన్ టెంపుల్ దగ్గర పుప్పాలగూడ, రంగారెడ్డి తెలంగాణ - 500089. 4. **శ్రీ అఖిల్ సంజీవ్ (గ్యారంటర్)**, S/o. శ్రీ సంజీవి శ్రీనివాసన్, ఫ్లాట్ నం. 170,171,172, ఫ్లాట్ నం. 102, పార్వతి మెడోస్, తిరుమల హిల్స్, గోల్డెన్ టెంపుల్ దగ్గర పుప్పాలగూడ, రంగారెడ్డి తెలంగాణ - 500089. **లోన్ నంబర్: (1) 922030027680294 (2) 922060051247581 డిమాండ్ నోటీసు తేదీ: 23-05-2025** | ఒప్పందాల రద్దు తర్వాత చెల్లించాల్సిన మొత్తాలు రూ. 1,85,35,101.8/- (రూపాయలు ఒక కోటి ఎనభై ఐదు లక్షల ముప్పై ఐదు వేల నూట ఒకటి ఎనిమిది పైసలు మాత్రమే) అంటే ఒప్పంద వడ్డీ రేటు, ఒప్పంద రేటు, ఖర్చులు మరియు ఇతర పరిణామాలు, నష్టాలు మొదలైన వాటి ప్రకారం విధించబడని వడ్డీతో కలిపి, | రంగారెడ్డి జిల్లా, రాజేంద్ర నగర్ మండలం, పుప్పాలగూడ గ్రామం & జి.పి. శ్రీమతి ఎస్. కామాక్షి W/o. శ్రీ ఎస్. సంజీవి పేరు మీద, సర్వే నెం.87 మరియు 119లోని ప్లాట్ నెం.170, 171 మరియు 172లలో "పార్వతి మెడోస్" భవనంలోని గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్‌లో ఉన్న సెమీ-ఫినిష్డ్ డ్యూప్లెక్స్ ఫ్లాట్ బేరింగ్ నెం.102 & 202 (తూర్పు ముఖంగా) 2230 చదరపు అడుగుల (సాధారణ ప్రాంతాలతో సహా) ప్లింత్ వైశాల్యం మరియు సెల్లార్‌లో 200 చదరపు అడుగుల (అంటే, ప్రతి కార్ పార్కింగ్‌కు 100 చదరపు అడుగుల) విస్తీర్ణంలో రెండు కార్ల పార్కింగ్ స్థలం, 600 చదరపు గజాలలో 56.00 చదరపు గజాల భూమిలో విభజించబడని వాటాతో పాటు, రిజిస్ట్రీ సేల్ డీడ్ బేరింగ్ డాక్ట్. నంబర్ 890 ఆఫ్ 2012 మరియు దీని సరిహద్దులు: ప్లాట్ యొక్క సరిహద్దులు: ఉత్తరం: 40' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.173, తూర్పు: మినహాయించబడిన భూమి, పశ్చిమం: 30' వెడల్పు రోడ్డు. తనఖా పెట్టిన ఫ్లాట్ యొక్క సరిహద్దులు: ఉత్తరం: లిఫ్ట్ & ఓపెన్ టు స్కై, దక్షిణం: మెట్లు & ఓపెన్ టు స్కై, తూర్పు: కారిడార్, పశ్చిమం: ఓపెన్ టు స్కై. **స్వాధీనం చేసుకున్న తేదీ:- 01-10-2025** |
| 2 | 1. **మెస్సర్స్. వినాయక అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీ** (దరఖాస్తుదారు), ప్రాతినిధ్యం వహిస్తున్న దాని మేనేజింగ్ ప్రొప్రైటర్ ద్వారా ఫ్లాట్ నం. 204, 2వ అంతస్తు, గురుకృప, కాంప్లెక్స్, మ్యాన్‌పవర్ సప్లై సబ్ స్టేషన్ ఎదురుగా, ఉప్పల్ X రోడ్, హైదరాబాద్, తెలంగాణ - 501101. 2. **శ్రీ వర్థ్య ఎత్యా నాయక్ (యజమాని)**, S/o శ్రీ వర్థ్య ఎత్యా నాయక్, R/o. హైదరాబాద్, తెలంగాణ - 501141. 3. **శ్రీమతి నేనావత్ కిష్టమ్మ (గ్యారంటర్)**, W/o. వర్థ్య ఎత్యా నాయక్, R/o. హైదరాబాద్, తెలంగాణ - 501141. 3. **శ్రీమతి నేనావత్ కిష్టమ్మ (గ్యారంటర్)**, W/o. వర్థ్య ఎత్యా నాయక్, R/o. హైదరాబాద్, H.N/o. 2-1-39/2B, భవానీ నగర్, సాయిపూర్, తాండూర్, రంగారెడ్డి, హైదరాబాద్, తెలంగాణ - 501141. **లోన్ నంబర్: 923030004809464 డిమాండ్ నోటీసు తేదీ: 05-06-2025** | లోన్ A/c 923030004809464 కింద రూ.1,64,00758.50 (రూపాయలు ఒక కోటి అరవై నాలుగు లక్షల ఏడు వందల యాభై ఎనిమిది మరియు యాభై పైసలు మాత్రమే) 05-05-2025 నాటికి చెల్లించాల్సిన మొత్తం ఈ మొత్తంలో 05-05-2025 వరకు వడ్డీ ఉంటుంది. ఒప్పందాల రద్దు తర్వాత చెల్లించాల్సిన మొత్తాలు, ఒప్పంద వడ్డీ రేటు ప్రకారం, ఒప్పంద రేటు ప్రకారం, ఖర్చులు మరియు ఇతర పరిణామాలు, నష్టపరిహారం మొదలైనవి. | తెలంగాణ రాష్ట్రం, రంగా రెడ్డి జిల్లా, గండిపేట మండలం, బండ్లగూడ జాగీర్ గ్రామం, బండ్లగూడ జాగీర్ మునిసిపల్ కార్పొరేషన్ కింద, వర్థ్య ఎత్య నాయక్ S/o వాల్య నాయక్ వర్థ్య పేరు మీద ప్లాట్ నంబర్ 105, సర్వే నెం.56లో 235.00 చదరపు గజాలు లేదా 196.1 చదరపు మీటర్లకు సమానం. మరియు సరిహద్దులుగా: ఉత్తరం: ప్లాట్ నెం. 105/B, దక్షిణం: ప్లాట్ నెం. 103 మరియు 104, తూర్పు: 25'-0' వెడల్పు రోడ్డు, పడమర: పొరుగువారు. **స్వాధీనం తేదీ:- 01-10-2025** |

తేదీ: 04-10-2025

అధీకృత అధికారి
యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

# ప్రకాశంజిల్లాలో "నో రూల్స్"

**అనుమతులు లేని భవనాలలో కాలేజీలు..**

**యర్రగొండపాలెం ప్రైవేటు కళాశాలలకు ఆర్ .ఐ.ఓ. అండదండాలు..?**

**ఇంటర్మీడియట్ కు రూ.60 వేలు చొప్పున వసూలు చేస్తున్న వైనం..?**

**జిల్లాలో ఏ ప్రైవేటు కళాశాలలకు ప్రభుత్వ నిర్బందనలు నిల్..?**

**పశువుల దొడ్ల వల్లే..ఒక్కొక్క తరగతి గదుల్లో " అన్ లిమిటెడ్ "**

**క్రీడా మైదానం నిల్.. ఫైర్ సేఫ్టీ నిల్.. లైబ్రరీ నిల్ .. కంప్యూటర్ శిక్షణ నిల్ ..!**

**ఇంటర్ పూర్తి చేశాక అక్కడే డిగ్రీ చదవాలని బలవంతం**

**కాదు కూడదంటే సర్టిఫికెట్స్ ఇవ్వకుండా వేధింపులు**

**ఇదే అదనుగా విద్యార్థుల నుండి అధికంగా డబ్బులు డిమాండ్**

**భవన నిర్మాణం పూర్తికాకుండానే హాస్టల్ నిర్వహణ**

**కళాశాల యాజమాన్యం తీరు పై విమర్శలు**

ఒంగోలు బ్యూరో ఇంచార్జ్, సాక్ష్యం : " ప్రకాశంజిల్లా " ఎర్రగొండపాలెంలో గల జూనియర్ కాలేజీలలో ఇంటర్ చదువుతున్న విద్యార్థినులకు ఇదే భవనం పై హాస్టల్ వసతి కల్పించారు.జిల్లాలోని మరికొన్ని ప్రైవేటు విద్యా సంస్థలు " కేజీ " నుంచి " పీజీ " దాకా మా దగ్గరే చదవాలంటూ సదరు కళాశాల యాజమాన్యం విద్యార్థులను బలవంతం చేస్తున్నట్లు తెలిసింది.ఇంటర్లో జాయిన్ అయ్యే సమయంలో డిగ్రీ కూడా మా దగ్గరే చేయాలని " కమిట్మెంట్ " తీసుకుంటున్నట్లు సమాచారం.ఒకవేళ ఇంటర్ పూర్తి చేశాక వేరే కాలేజీలో చేరాలనుకుంటే డిగ్రీ కమిట్మెంట్ ఇచ్చి మధ్యలో వెళ్లిపోతున్న కారణంగా అదనంగా డబ్బులు ఇస్తేనే టీసీ జారీ చేస్తామని విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. అనగనగా ఏ అనే ఊర్లోకి డి అనే ఊరు నుండి పొట్ట చేత పట్టుకొని నిరుద్యోగిగా పంత్ అనేవాడు ఓ విద్యాసంస్థల యాజమాన్యం వద్దకు నెలకు చాలీచాలని జీతానికి ఉంటూ క్రమంగా తులసి వనంలో గంజాయి చెట్టు వలె అనతి కాలంలోనే తన చేతి హస్తవాస్థితో (కాలేజీ యాజమాన్యానికి బురిడీ లెక్కలు చూపి) కోటీశ్వరుడు కాలేక పాపం అనతి కాలంలోనే లక్షాధికారి అయ్యాడు.దీంతో ప్రిన్సిపల్ స్టేజికి ఎగబాకడంతో కోతికి కొబ్బరికాయ ఇచ్చినట్లుగా తన వెక్కిలి చేష్టాలతో కాలేజీ క్యాంపస్ అంతా భ్రష్టు పట్టించడమే కాక,చాలామంది విద్యార్థులను చెడు క్రియలకు బానిసలుగా మారుస్తూ,సదరు తోటి ఉద్యోగుల పట్ల నియంతల వ్యవహరిస్తూ,మంచి పేరు పొందిన ఇటువంటి కాలేజీ యాజమాన్యంకు అభివృద్ధికి అడ్డంకిగా మారడంతో మేల్కొన్న యాజమాన్యం పంతును బయటికి బలవంతంగా నెట్టివేయడం జరిగింది.ఇదే క్రమంలో ఏ అనే ఊర్లో అత్యంత తెలివైన ఎస్ అనే వ్యక్తి నెలకొల్పిన కాలేజీలోకి కపట నాటిక ప్రదర్శనతో పంతు అనే వాడు ఆయన పంచన చేరడంతో మళ్లీ కథ మొదలైంది.ఈ క్యాంపస్ లో కూడా తోటి సిబ్బంది పట్ల నియంత వైఖరికి ప్రమోషన్ ఇచ్చినట్లుగా ఆఖరికి పంతు హిట్లర్ అవతారమెత్తి తన మాటల చేష్టాలతో అంతర యుద్ధానికి నాంది బలికాడు.ఇంత జరుగుతున్నప్పటికీ ఎస్ అనే యాజమాన్యకుల కళ్ళు తెరవకపోవడంతో అతి త్వరలోనే అసలుకే ఎసురొచ్చే పరిస్థితి నెలకొంది అంటూ కాలేజీ క్యాంపస్ లోనే ఆయా సిబ్బంది గుసగుసలాడుకుంటుండడం గమనార్హం.పంతు నేడు తొండ ముదిరి ఊసరవెల్లి ఆఖరికి ఇంటర్మీడియట్ కు ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల నుండి రూ.50వేల రూపాయలకు పైగా వసూళ్లు చేస్తూంటే,ఇలా ఎలా చేస్తారు..?అని కొందరు విలేకరులు ప్రశ్నించగా..? వారితో కూడా ఆ మర్యాదగా వ్యవహరించడంతో వారు నేరుగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి "ఆర్ ఐ ఓ " కు చరవాణి ద్వారా ఫిర్యాదు చేయగా,ఈ యొక్క కార్యాలయం నుండి కూడా నేటికీ సంబంధిత అధికారులు ఇటువంటి కాలేజీ క్యాంపస్ పై కన్నెత్తి కూడా చూడకపోవడంతో.. పంతు ఆఖరికి విలేకరుల వ్యవస్థ పై చిన్న చూపు చూసి ఎగతాళిగా మాట్లాడడంతో భారతదేశానికి నాలుగో స్తంభమైన ఫోర్త్ ఎస్టేట్ (విలేకరుల వ్యవస్థ) పంతు పై డేగ కన్నుతో పరిశీలించడం మొదలుపెట్టారు.ఇప్పటికైనా పంతు లాంటి అవినీతిపరుడికీ అందలం ఎక్కిస్తున్న యాజమాన్యం అతి త్వరలో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు అంటూ సామాజిక మేధావులు అభిప్రాయపడుతున్నారు.ఇలాంటి పంతు విసిరేస్తున్న బిస్కెట్లకు ఆశపడిన మరికొందరు ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్య తీరు పై నేరుగా విలేకరుల వ్యవస్థ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు అతి త్వరలో ఫిర్యాదు చేయనున్నట్లుగా విశ్వసనీయ సమాచారం.

**ప్రకాశంజిల్లా వ్యాప్తంగా ప్రైవేటు జూనియర్ కళాశాల యాజమాన్యం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ విద్యార్థుల భవిష్యత్,ప్రాణాలతో చలగాటం ఆడుతున్నది.నిబంధనలకు విరుద్ధంగా కాలేజీ నిర్వహిస్తూ..అడ్డగోలు ఆంక్షలతో పిల్లలను ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు తెలుస్తున్నది. ఇంటర్ పూర్తయ్యాక అ క్కడే డిగ్రీ చదవాలని బలవంతం చేస్తూ ఒకవేళ వినకుంటే సర్టిఫికెట్స్ ఇవ్వకపోవడమేగాక డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు ఆరోపణలుండగా,యంత్రాంగం పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తున్నది.**




# బాకీ కార్డ్స్ బీఆర్ఎస్‌కు బ్రహ్మాస్త్రం

## బాకీ కార్డ్స్ ను విడుదల చేసిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నర్సంపేట అక్టోబర్ 3 ( సాక్ష్యం న్యూస్ ) : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు భాకీ పడిన వివరాలను వెల్లడిస్తూ నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి బాకీ కార్డ్స్ విడుదల చేశారు. ఈసందర్భంగా పెద్ది మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ వంద రోజులలో ఆరూ గ్యారెంటీలు 420 హామీలు నెరవేరుస్తామని చెప్పి తన మేనిఫెస్టోలో పెట్టి 700 రోజులు గడిచిన ఇప్పటివరకు సంపూర్ణంగా ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా తెలంగాణ ప్రజలకు బాకీ పడిందన్నారు. రైతులను, రైతు కూలీలను, మహిళలను, యువకులను, నిరుద్యోగులను ఇలా అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని విమర్శించారు. రైతులకు సంపూర్ణంగా రుణమాఫీ చేయలేదు, రైతు భరోసాను ఎగబెట్టారు, వడ్లకు బోనస్ ఇవ్వలేదన్నారు. అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం సృష్టించిన యూరియా కొరతతో రైతులు మహిళలలు చిన్నపిల్లలు కుటుంబాలతో సహా నెలల తరబడి క్యూ లైన్ లో నిలబడి అనేక ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. సరైన




సమయంలో రైతులకు యూరియా అందక పంటల దిగుబడి తగ్గి రైతులు పంట నష్టపోవడం జరిగిందన్నారు. పంట నష్టపోయిన రైతులకు కాంగ్రెస్ పార్టీ ఎకరాకు 25000 ఇవ్వాలని నియోజకవర్గ వ్యాప్తంగా అనేక ధర్నాలు రాస్తారోకోలు చేసినప్పటికీ ఎలాంటి చలణం లేకపోవడం దురదృష్టకరం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను అమలు చేయని హామీలను ప్రతి ఇంటింటికి వివరిస్తూ బాకీ కార్డులను పంపిణీ చేయాలని ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు సూచించారు. నర్సంపేట నియోజకవర్గంలోని మున్సిపాలిటీ మరియు అన్ని మండల కేంద్రాలలో గ్రామాల్లో వార్డుల వారిగా ప్రతి నాయకుడు కార్యకర్త ప్రతి ఇంటికి వెళ్లి బాకీ కార్డ్స్ ని పంపిణీ చేస్తూ విధిగా సెల్ఫీలు ఫోటోలు సోషల్ మీడియాలో అప్లోడ్ చేయవలసిందిగా సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ఓటు కోసం వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రజలు బాకీ కార్డు చూపించి, హామీలను అమలు చేయాలని కాంగ్రెస్ నాయకులను నిలదీయవలసిందిగా పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో భాకీ కార్డ్స్ ను బ్రహ్మాస్త్రంగా ఉపయోగించి కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రచారాన్ని తిప్పి కొట్టాలని తెలిపారు.

# ధర్మరావుపేట విలేజ్ డెవలప్మెంట్ కమిటి ఎన్నిక

ఖానాపురం అక్టోబర్ 3 ( సాక్ష్యం న్యూస్ ): ఖానాపురం మండలం ధర్మరావుపేట విలేజ్ డెవలప్మెంట్ సొసైటీ నూతన కమిటిని ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులు గా పోతరాజు అశోక్ , ఉపాధ్యక్షులు గా అలువాల మదన్, సౌరపు



నవీన్ , ప్రధాన కార్యదర్శి గా తోట రవి , సహాయ కార్యదర్శి గా కొనుకటి మోహన్ , తోట శ్రీకాంత్ , కోశాధికారి గా చెంచల లక్ష్మీనారాయణ, గౌరవాధ్యక్షులు గా చెంచాల కృష్ణ బైరగోని సుధాకర్ ,కత్తాల వెంకటేశ్వరరావు, కూస కుమారస్వామి ,కార్యనిర్వాహక సభ్యులు భగత్ యువజన సంఘం అటికె దేవేందర్ నేతాజీ యువజన సంఘము కన్నెబొయిన చిరంజీవి ,శ్రీ చైతన్య యూత్ అసోసియేషన్ చింతల శ్రావణ్ , శివాజీ యువజన సంఘము పల్లెపటి సంపత్ రావు ,కాకతీయ యూత్ అసోసియేషన్ లెంకలపెల్లి రవి , రుద్రమదేవి యూత్ అసోసియేషన్ మద్దూరి శ్రీకాంత్ , యువజన యువజన సంఘం కెల్లపు విష్ణు మూర్తి , అంబెద్కర్ యువజన సంఘం అలువల రవి ,సలహాదారులు గా పేరాల సతీష్ చంద్ర,మాట్రాజు వెంకన్న, లొంక అశోక్ , వల్లే శ్రీశైలం, కోరే కుమారస్వామి, సిరికొండ అనిల్,కెల్లపు విష్ణుమూర్తి, బల్గూరి విజాకరరావు, వల్లే శ్రీనివాస్, జినుకల అశోక్, ముంజాల రాజేందర్, తాళ్ల సంతోష్, వెన్ను పూర్ణచందర్, వల్లే నరసయ్య, లింగ బత్తుల యాకస్వామి, తీగల విద్యాసాగర్ రావు, కొనుకటి రాజు, కొనుకటి చిన్న నర్సిరెడ్డి, కొనుకటి సుధన్, పెరుమాండ్ల శ్రీనాథ్, బండి సాంబరాజు, బత్తిని ఉమేష్,కొనుకటి మహిపాల్, జంగిల్ బిక్షపతి లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో చెపురి సత్యనారాయణ, అలువాల బాబు, అలువాల అనిల్, అలువల కిరణ్, చేపూరి ప్రశాంత్,లింగాల మల్లికార్జున్,లెంకలపెల్లి రవి భూస రాజు తదితరులు పాల్గొన్నారు.

## దసరా పండుగ సందర్భంగా మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి దంపతులను కలిసిన బిజెపి నాయకులు

సికింద్రాబాద్, అక్టోబర్ 3 (సాక్ష్యం): దసరా పండుగ సందర్భంగా జిహెచ్ఎంసి మాజీ మేయర్ బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండ కార్తీక రెడ్డి, బండ చంద్ర రెడ్డిని జిల్లా కార్యదర్శి మలికంటి వీరన్న, ఆయన సతీమణి రమాదేవి, మణికంఠ, రజక సెల్ రాష్ట్ర నాయకులు కొన్నే సంపత్, లడ్డు, చింటూ కలిశారు.



## ఎమ్మెల్యే బీఎల్ఆర్ కు దసరా శుభాకాంక్షలు తెలిపిన బన్నాల

ఉప్పల్, అక్టోబర్ 3 (సాక్ష్యం) బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ విజయదశమి పర్వదినాన్ని



పురస్కరించుకొని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బన్నాల ప్రవీణ్ మాట్లాడుతూ విజయదశమి పండుగ పర్వదినాన కనకదుర్గ అమ్మవారి ఆశీస్సులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, వారి కుటుంబ సభ్యులకు ఉండాలని వారు అనునిత్యం ప్రజలతో మమేకమై పనిచేస్తున్న విషయాన్ని గుర్తు చేస్తూ ఆ అమ్మవారు వారికి శక్తిని, ధైర్యాన్ని, ప్రసాదించాలని వారు కోరుకున్న కోరికలన్నీ నెరవేరాలని అమ్మవారిని మనసు పూర్తిగా కోరుకుంటున్నాట్టు తెలిపారు.

# ఎన్నికల సహాయక కేంద్రం ఏర్పాటు

## వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ( సాక్ష్యం న్యూస్ ) : వరంగల్ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామని, ఏదైనా అసౌకర్యం కలిగితే ప్రజలు ఫిర్యాదు చేయవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. జిల్లాలో జెడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ లకు జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలను విజయవంతం చేయడానికి ప్రజల సహకారం ఎంతో అవసరమని, ఎన్నికల సంఘం జారీ చేసినటువంటి నియమ నిబంధనలు ఉల్లంఘించిన/ అతిక్రమించిన అనగా డబ్బు, మద్యం, బహుమతుల పంపిణీ వంటివి ఎన్నికల ఫిర్యాదుల స్వీకరణకు కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సహాయక కేంద్రం టోల్ఫ్రీ నంబర్ 18004253424, 9154252936, 0870 2530812 నెంబర్లకు తెలియజేసినచో తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ ప్రత్యేక హెల్ప్ డెస్క్ కు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి పుష్పలత నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని, హెల్ప్ డెస్క్ లో సిబ్బంది 24 గంటలు 3 షిఫ్ట్ లలో అందుబాటులో ఉంటారని, ఎన్నికలకు సంబంధించి ఏదైనా ఫిర్యాదు/ సమస్య ఉన్నట్లయితే పైన తెల్పిన టోల్ఫ్రీ నంబర్, హెల్ప్ డెస్క్ నెంబర్లకు తెలియజేయాలని కోరారు. ఎన్నికలు సజావుగా, నిష్పక్షపాతంగా నిర్వహించుటకు జిల్లా ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు.




## విజయదశమి సందర్భంగా వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న వాకిటి

వలిగొండ/ అక్టోబర్ 2 (సాక్ష్యం): విజయదశమి సందర్భంగా మండల పరిధిలోని అరూరు గ్రామంలో శ్రీ దుర్గా మాత ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారికి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి ప్రత్యేక పూజలు



నిర్వహించారు. అనంతరం 1016 రూపాయల విరాళాన్ని ఉత్సవ కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం గాంధీ జయంతి సందర్భంగా గ్రామంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామంలోని చావడి వద్ద విజయదశమి సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొని కంకణ ధార గావించారు. గ్రామ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ యాదవ్, కసిరబోయిన లింగయ్య యాదవ్, వెలిమినేటి సురేష్, తాజా మాజీ ఉపసర్పంచ్ సుక్క ముత్యాలు, బండారు చిన్న నరసింహారెడ్డి, కొడితాల కర్ణాకర్, దామెర అంజయ్య, వాకిటి పురుషోత్తం రెడ్డి, వాకిటి దీక్షిత్ రెడ్డి, వేముల ఎట్టయ్య, ఐలపాక స్వామి పోలేపాక చెమ్మయ్య పోలేపాక నరసింహ, నల్ల నవీన్, రెబ్బాస్ నరేష్, జినుకల మల్లేష్ యాదవ్, బుర్ర మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కవాడిగూడలో దుర్గామాత ఘనంగా నిమజ్జన కార్యక్రమం

సికింద్రాబాద్ కవాడిగూడ సాక్ష్యం న్యూస్ అక్టోబర్ 3 : కవాడిగూడలో శ్రీ గజానన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా మాత నవరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు శ్రీ గజానన





యూత్ అసోసియేషన్ వారు గణపతి నవరాత్రులు అలాగే శ్రీ దుర్గా మాత నవరాత్రి ఉత్సవాలు గజానన యూత్ అసోసియేషన్ ఘనంగా నిర్వహించారు. దుర్గ మాత కి 11. రోజులు ఘనంగా పూజలు నిర్వహించి ఈరోజు షామీర్పేట చెరువులో నిమజ్జన కార్యక్రమం చేశారు. అలాగే అమ్మవారికి 11 రోజులు నిష్టగా పూజలు రోజుకొక.సారి. చొప్పున అమ్మవారికి అలంకరణ చేసి విజయదశమి రోజు అమ్మవారి చీరలను వేలంపాట నిర్వహించి. భక్తులకు అమ్మవారి చీరల్ని అమ్మవారి గాజుల్ని అలాగే అమ్మవారి జాకెట్ ముక్కల్ని భక్తులకి అందజేశారు. అలాగే అమ్మవారి చీర అత్యధికంగా వేలం పాటలు అమ్మవారి శ్రీ రాజరాజేశ్వరి చీరను 32,000కి. శ్రీరంగం ప్రవళిక దక్కించుకున్నారు. అలాగే అమ్మవారి. మరొక భక్తురాలు. రజిని ఠాకూర్ 22వేలకు దక్కించుకున్నారు. అలాగే మరొక భక్తురాలు అమ్మవారి చీరను 28 వేలకు దక్కించుకున్నారు. శ్రీ గజానన యూత్ హల్ చల్ అసోసియేషన్ వారు ఘనంగా పూజలు నిర్వహించి ఈరోజు అమ్మవారి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో. హల్చల్ టీం. రవీందర్. సురేష్. మహేష్. సతీష్. రాజు కార్తీక్ అరవింద్ రాఘవేంద్ర హల్చల్ నవీన్ నిఖిల్ మానస్ ప్రణీత్ మహేష్ మణికంఠ సన్నీ కార్తీక్ ధనరాజ్ యువరాజ్ పప్పీ ప్రవళిక. తదితర భక్తులు పాల్గొన్నారు.

## గాంధీజీకి నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకులు

అల్వాల్, అక్టోబర్ 2 (సాక్ష్యం న్యూస్): అక్టోబర్ 2 మహాత్మా గాంధీ జయంతి సందర్భముగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అనిల్ కిషోర్ వెంకటాపురం డివిజన్ భూదేవి నగర్ లోని పార్టీ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దసరా పండుగను పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విజయ శేఖర్, మోసిన్, వీరేష్, రాజు, మురళి గౌడ్, తాజ్ భాయ్, జనార్ధన్, సదానంద్, విగ్నేష్, బాలి తదితరులు పాల్గొని మహాత్మా గాంధీకి ఘనంగా నివాళులు అర్పించారు.



## మృతుని కుటుంబానికి ఆర్థికసాయం



**వలిగొండ/ అక్టోబర్ 2 (సాక్ష్యం):** మండల పరిధిలోని పైల్వాన్ పురం గ్రామానికి చెందిన బందారపు దయానంద్ గౌడ్ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందగా మృతుని కుటుంబ సభ్యులకు ఏజేఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఏజేఆర్ టీం సభ్యులు మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. టీం సభ్యులు మృతుని కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### నయానగర్‌లో వైభవంగా
## అమ్మవారి నిమజ్జనోత్సవం





**కోదాడ అక్టోబర్ 3 (సాక్ష్యం)** దేవీ నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా కోదాడ పట్టణంలోని నయా నగర్ లో అనేక చోట్ల కొలువుతీరిన అమ్మవారి విగ్రహాల ఊరేగింపు శుక్రవారం కనుల పండువగా సాగింది. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి కోలాటాలు ఆడారు. డప్పు వాయిద్యాల మధ్య పట్టణంలోని పలు వీధుల్లో అమ్మవారిని ఊరేగిస్తూ వీడ్కోలు పలికారు.

## గాంధీ జయంతి, లాల్ బహుదుర్ శాస్త్రి జయంతి



**కోదాడ అక్టోబర్ 3 (సాక్ష్యం)** గణపవరం గ్రామంలోని శ్రీ వరవర రంగనాయక భాషా నిలయం, గ్రంథాలయం వద్ద గ్రంథాలయ చైర్మన్ వట్టికూటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 156 వ జయంతి, మరియు లాల్ బహుదూర్ శాస్త్రి 121 వ జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ఇర్ల సీతారాంరెడ్డి మండల పార్టీ ఉపాధ్యక్షుడు, చిట్టా రాంరెడ్డి, పాపిశెట్టి సత్యం, కుంటిగొర్ల నరసింహ యాదవ్, జాబి శెట్టి నాగ ప్రసాద్, బండి చిన్నకోటయ్య, ఇర్ల నారపరెడ్డి, సింగారెడ్డి సుమన్ రెడ్డి, కుంటిగొర్ల రవి, కుంటిగొర్ల నాగభూషణం, పప్పుల మధార్, కొండా నరసింహారావు, బల్గూరి మీరా, పోశం ఎర్ర కొండలు, కుంటిగొర్ల బీముడు, ఇర్ల గోపిరెడ్డి, కొండ చెన్నయ్య, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఘన నివాళులర్పించారు.

## గోపా అధ్వర్యంలో గౌడ సంఘ సభ్యులకు సన్మానం



**నర్సంపేట అక్టోబర్ 3 ( సాక్ష్యం న్యూస్ ) :** గోపా ఆధ్వర్యంలో పట్టణ గౌడ సంఘ సభ్యులకు కంఠమహేశ్వరుని ఆలయంలో శాలువాలతో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా గోపా అసోసియేట్ అధ్యక్షులు రామగోని సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ కంఠమేశ్వరుని వేడుకలు విజవంతం చేయుటకు అందరూ కృషి చేయాలన్నారు. రాజకీయాలకు అతీతంగా గీత కార్మికులు, ఉద్యోగులు, వ్యాపారస్తులు,ప్రజా ప్రతినిధులు, జర్నలిస్ట్ సోదరులు కలిసి కట్టుగా ఉండి కన్నుల పండుగగా జరుపుకోవాలని సుధాకర్ గౌడ్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, గిరాగాని శ్రీనివాస్ గౌడ్, కొయ్యేడి సనత్ గౌడ్, విలాసారాపు నరేందర్ గౌడ్ , గండి లింగయ్య గౌడ్, దుపటి మనోహర్ గౌడ్ , వేముల సాంబయ్య గౌడ్ , ఊడ్గుల శ్రీనివాస్ గౌడ్ , పుల్లూరు శ్రీనివాస్ గౌడ్ , గౌడ సంఘం అధ్యక్షులు కోల వెంకటేశ్వర్లు గౌడ్ , కార్యదర్శి మద్దెల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పామనుగుళ్ళ జయమ్మ సేవలు మరువలేనివి: సిపిఎం నాయకులు



**చిట్యాల అక్టోబర్ 3 ( సాక్ష్యం)** తన భర్త తో పాటు నిర్బంధాలను ఎదుర్కొని,పార్టీ కోసం చివరి వరకు నిలబడిన పామనుగుళ్ళ జయమ్మ ఎన్నడూ వెనుకడుగు వేయలేదని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు అన్నారు. చిట్యాల మండల కేంద్రంలో స్థానిక మేకల లింగయ్య స్మారక భవనంలో ఏర్పాటు చేసిన జయమ్మ వర్ధంతి సభకు వారు హాజరై మాట్లాడారు. చిట్యాల మాజీ జెడ్పీటీసీ మెంబర్ పామనుగుళ్ళ అచ్చాలు భార్య గానే కాకుండా సిపియం మండల కమిటీ సభ్యురాలుగా, ఐద్వా జిల్లా నాయకురాలు గా పని చేసిన ఆమె సేవలు మరువలేనివి అని కొనియాడారు. ఈ సందర్భంగా వారు ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మండల నాయకులు ఐతరాజు యాదయ్య, మేడి సుగుణమ్మ,గుడిసె లక్ష్మినారాయణ, జిట్ట స్వామి, చంద్రమౌళి, గాదె ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్‌లో ఘనంగా దసరా వేడుకలు

– శమీ వృక్షానికి ప్రత్యేక పూజలు, రావణ దహన కార్యక్రమాలతో పట్టణ కేంద్రం అంబరాన్ని అంటింది











**చౌటుప్పల్ అక్టోబర్ 03 (సాక్ష్యం)** విజయదశమి సందర్భంగా గురువారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో దసరా వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణ కేంద్రంలోని కచ్చీరు వద్ద సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మాజీ మున్సిపల్ వైఫ్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, గ్రామ పెద్దలు శమీ వృక్షానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భవాని యూత్ అసోసియేషన్ అక్కడ ఏర్పాటు చేసిన రావణాసురుడి చిత్ర పటాన్ని దహనం చేసి ఒకరినొకరు శమీ పత్రాన్ని ఇచ్చి పుచ్చుకొని శుభాకాంక్షలు తెలుపుతూ. విజయదశమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

**ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా దసరా ఉత్సవాలు**

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు ఘనంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్ విచ్చేసి దుర్గామాత అమ్మవారికి ఘనంగా పూజలు చేశారు. అనంతరం రావణ దహనం కార్యక్రమం నిర్వహించారు.

**అభ్యుదయ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా దసరా ఉత్సవాలు.**

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని రామ్ నగర్ రామ్ నగర్ లో అభ్యుదయ యూత్ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా శమీ పూజా కార్యక్రమం నిర్వహించి, రావణ దహనం కార్యక్రమం నిర్వహించారు.

## బుధరావుపేటలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**ఖానాపురం అక్టోబర్ 3 ( సాక్ష్యం న్యూస్ ) :** ఖానాపురం మండలం బుధరావుపేట కాంగ్రెస్ పార్టీ అద్వర్యంలో గురువారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధరావుపేట కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు లింగిడీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బుధ రావుపేట మెయిన్ రోడ్డు బస్టాండ్ సెంటర్ లోగాంధీ విగ్రహానికి పూల మాల వేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు లింగిడీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గాంధీజీ చూపిన సత్యం, అహింస, నిజాయితీ మార్గాలను అనుసరించడం ద్వారా సమాజంలో శాంతి, ఐకమత్యం నెలకొంటుందని తెలిపారు. యువత గాంధీజీ ఆలోచనలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ ఖానాపూర్ మండల అధ్యక్షుడు చెడుపాక ఉపేందర్ ఖానాపురం మండల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎస్ కే లాల్ సాహెబ్ నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ మెంబర్ గిరగాని నరసయ్య మాజీ ఎంపీటీసీ బిక్కి లింగమ్మ మురళి బుధరావుపేట కాంగ్రెస్ గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు ఎస్.కె ఖాదర్ పాషా ప్రధాన కార్యదర్శి నారగని సమ్మయ్య మాజీ వార్డు సభ్యులు ఎస్కే చాంద్ పాషా గట్ల సుదర్శన్ సీనియర్ నాయకులు శుక్రుమియా ,ఖమ్మం జానీ, జానయ్య, కోడి మల్లేష్ యాదవ్, నర్సింహ,నారా గాని శీను యువజన కాంగ్రెస్ గ్రామ ఉపాధ్యక్షుడు నజీర్ యూత్ నాయకులు అక్రమ్ సలీం తదితరులు పాల్గొన్నారు.

## టీం యువదళ్ ఆధ్వర్యంలో ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు



**ఉప్పల్,అక్టోబర్ 3 (సాక్ష్యం)....**ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు షహీద్ భగత్ సింగ్ జయంతి సందర్భంగా మల్లాపూర్ లోని టీం యువదళ్ ఆధ్వర్యంలో దేశభక్తితో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టీ%శీ% యువదళ్ సభ్యులు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ చిత్ర పటానికి పుష్పగుచ్ఛాలు అర్పించి, భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన అత్యున్నత త్యాగాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో యువదళ్ కార్యాలయ బృందం సభ్యులు ఉస్మాన్, సత్య, ఫాజిల్, ప్రణయ్, సుధాకర్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గుగులోత్ లక్ష్మణ్



**ఖానాపురం అక్టోబర్ 3 ( సాక్ష్యం న్యూస్ ) :** నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండలం వజీనపల్లికి గ్రామానికి చెందిన బిజెపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ (రాష్ట్ర కార్యవర్గ సభ్యులు) గూగులోత్ (లచ్చిరాం )లక్ష్మణ్ నాయక్ బిజెపి పార్టీకి రాజీనామా చేసి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బీఆర్ ఎస్ లో చేరాడు. పెద్ది సుదర్శన్ రెడ్డి స్వగృహం నల్లబెల్లిలో విజయదశమి రోజు బీఆర్ ఎస్ తీర్థం లచ్చిరాం పుచ్చుకున్నాడు. ఓడీసీ ఎంఎస్ చైర్మన్ గుగులోత్ రామస్వామి సోదరడు లచ్చిరాం అలియాస్ లక్ష్మణ్ నాయక్ ఈప్రాంత సుపరిచితుడు. (లచ్చిరాం) లక్ష్మణ్ నాయక్ చేరికతో బీఆర్ ఎస్ లో జోష్ పెరిగిందని పలువురు అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ ఖానాపురం మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య, నర్సంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు , క్లస్టర్ బాధ్యులు సదర్ లాల్, శ్రీనివాస్, బాలు నాయక్ తేజావత్ బాలు నాయక్, మాజీ సర్పంచ్ అశోక్, బాల కిషన్, వెంకన్న, కోరే సుధాకర్, కోరే రాము, మాజీ ఎంపిటిసి పూలు నాయక్, రెడ్యానాయక్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



### సంగారెడ్డి ఎమ్మెల్యే దసరా పండుగ
## శుభాకాంక్షలు తెలిపిన వెల్టూరు గ్రామస్తులు



**సదాశివపేట సాక్ష్యం న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో ఈరోజు సంగారెడ్డి శాసనసభ్యులు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారిని దసరా పండుగ సందర్భంగా వెల్తురు గ్రామ నివాసులు. వెల్టూర్ మాజీ సర్పంచ్ బబ్బతి లక్ష్మారెడ్డి. సదాశివపేట కో-ఆపరేటివ్ చైర్మన్ పద్మావతి రత్నాకర్ రెడ్డి. అలాగే మాజీ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ టి రాజు కురుమ సంఘం సదాశివ్పేట. మండల అధ్యక్షులు. గడ్డమీది సత్యనారాయణ. కొత్తగాడి సురేష్. దసరా పండుగ సందర్భంగా సదాశివపేట ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఈరోజు వీరందరూ కలిసి ఎమ్మెల్యే గారికి దసరా శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

### వెల్టూరు గ్రామం మహాత్మ గాంధీ
## 126వ జయంతి వేడుకలు



**సదాశివపేట సాక్ష్యం న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం పట్టణ పరిధిలో గల వెల్టూరు గ్రామంలో ఈరోజు మహాత్మా గాంధీ 156 వ జయంతి సందర్భంగా గ్రామ పెద్దలు గ్రామస్తులు అందరూ పాల్గొని మహాత్మా గాంధీ జయంతిని నివాళులు అర్పించడం జరిగింది ముఖ్య నాయకులు . పి రత్నాకర్ రెడ్డి కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ అలాగే దశరథ్ పటేల్ వెల్టూర్ గ్రామస్తులు చిన్నలు పెద్దలు తేడా లేకుండా పాల్గొని పూలమాలవేసి ఇందులో పాల్గొని అక్టోబర్ 2 గాంధీ జయంతిని విజయవంతంగా చేసుకోవడం జరిగింది వెల్టూర్. గ్రామ ప్రజలు చిన్న పెద్ద తేడా లేకుండా గాంధీ జయంతిని గ్రామ ప్రజలు పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## దబ్బీర్‌పేట పాఠశాలలో బ్యాటరీల చోరీ



**ఖానాపురం అక్టోబర్ 3 (సాక్ష్యం న్యూస్):** ఖానాపురం మండలంలోని దబ్బీర్ పేట ప్రభుత్వ పాఠశాలలో సామాగ్రి దొంగతనానికి గురైంది. దసరా పండగ నేపథ్యంలో స్కూల్ కు సెలవు ఉంది. ఇదే అదునుగా బావించి దబ్బీర్ పేట గ్రామ హై స్కూల్ లో గదుల తాళాలు పగలగొట్టి గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారు. విద్యా పరికరాలకు సంబంధించి 6 బ్యాటరీలు అపహరణకు గురయ్యాయి. వీటి ధర రూ.60 వేలకు పైగా ఉన్నట్లు తెలుస్తోంది. పాఠశాల హెచ్ ఎం ద్వారా సమాచారం అందుకున్న ఖానాపురం ఎస్ ఐ ఘటనాస్థలికి వెళ్లి పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ ఐ రఘుపతి తెలిపారు. నర్సంపేట మండలంలో గత రెండు నెలలుగా దాదాపు 10కి పైగా గ్రామ పంచాయతీల్లోని సోలార్ లైట్లలో బ్యాటరీలు వరుసగా దొంగతనాలు జరుగుతున్నట్లు పోలీస్ స్టేషన్ లకి ఫిర్యాదులు వస్తుండటం గమనార్హం.

### దీక్షా భూమిని
## దర్శించుకున్న స్వేరోస్ నాయకులు



**సికింద్రాబాద్, అక్టోబర్ 3 (సాక్ష్య)....**దీక్ష భూమిని స్వేరోస్ నగర కార్యదర్శి కుమార్ షాను , మహారాష్ట్ర నాగపూర్ లోని దీక్ష భూమికి దర్శించుకున్నారు. హైదరాబాద్ నగరానికి చెందిన స్వేరోస్ నాయకులు, అంబేద్కర్ వాదులు , 1956 లో బోధిసత్వ ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ భీఆర్ అంబేద్కర్ దశమి రోజున బౌద్ధ మతం స్వీకరించిన సందర్భంగా ప్రతి ఏటా అశోక విజయదశమి సందర్భంగా దీక్ష భూమిని దర్శించుకుంటారు. ఈ కార్యక్రమానికి అంబేద్కర్ వాదులు విటల్ రావు, యాదగిరి పలువురు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే బిఎల్ఆర్‌కు దసరా
## శుభాకాంక్షలు తెలిపిన సాయి జన్ శేకర్



**ఉప్పల్, అక్టోబర్ 3 (సాక్ష్యం)...** విజయదశమి పండుగను పురస్కరించుకొని నాచారం డివిజన్ నాయకులు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డిని ఆయన కార్యాలయంలో కలిసి వారికి దసరా శుభాకాంక్షలు తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో బారాస రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్, విట్టల్ యాదవ్, భూపాల్ రెడ్డి, కట్ట బుచ్చన్న గౌడ్, చంద్రశేఖర్, దాసరి కర్ణ, వాసు, ఈశ్వర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు, వరద పరిస్థితులు

**కలెక్టర్లతో సమీక్షించిన సిఎం చంద్రబాబు**
**నలుగురు మృతి..పరిహారం ప్రకటించిన బాబు**

అమరావతి,అక్టోబర్3(ప్రజాజ్యోతి): ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు, వరద పరిస్థితులపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ తదితర జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ప్రస్తుతం జిల్లాల్లో ఉన్న పరిస్థితులను సీఎం అడిగి తెలుసుకున్నారు. గొట్టా బ్యారేజీకి 1.89 లక్షల క్యూసెక్కులు, తోటపల్లికి 44 వేల క్యూసెక్కుల వరద వస్తోందని శ్రీకాకుళం కలెక్టర్ వివరించారు. ఒడిశాలోని వివిధ ప్రాంతాల్లో పడిన భారీ వర్షాల కారణంగా వంశధారకు 1.05 లక్షల క్యూసెక్కుల నీరు వస్తోందన్నారు. భారీ వర్షాలు, ప్రమాదాల కారణంగా నలుగురు మృతి చెందినట్లు అధికారులు సీఎం దృష్టికి తీసుకురాగా.. ఆయన విచారం వ్యక్తం చేశారు. విశాఖ నగరం కంచరపాలెంలో ఒకరు, శ్రీకాకుళం జిల్లా మందసలో ఇద్దరు, పార్వతీపురం మన్యం జిల్లా కురుపాంలో ఒకరు మృతి చెందినట్లు తెలిపారు. బాధిత కుటుంబాలకు రూ.4 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని అధికారులను సీఎం ఆదేశించారు. ప్రస్తుతం ఉత్తరాంధ్ర జిల్లాల్లో వర్షం లేదని, ఎగువ నుంచి వస్తున్న ప్రవాహాలతో నదుల్లో వరద ఉందన్నారు. భారీ వర్షాల కారణంగా కొన్ని చోట్ల చెట్లు కూలాయని, ఇప్పటికే 90 శాతం కూలిన చెట్లను తొలగించామని చెప్పారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో దాదాపు 90 శాతం మేర విద్యుత్ సరఫరాను పునరుద్ధరించామని ఈపీడీసీఎల్ అధికారులు వెల్లడించారు. ఇవాళ సాయంత్రం లోగా అన్ని ప్రాంతాల్లోనూ విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలని సీఎం అధికారులను ఆదేశించారు.

## బాంబు బెదరింపు మెయిల్స్


**తిరుపతిలో బాంబ్ స్క్వాడ్ తనిఖీలు**

తిరుపతి,అక్టోబర్3(ప్రజాజ్యోతి): ఇటీవల బాంబు బెదిరింపు ఘటనలతో తిరుపతి పోలీసులు అలర్ట్ అయ్యారు. తిరుపతిలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే రైల్వేస్టేషన్, లింకు బస్టాండ్, విష్ణునివాసం తదితర ప్రాంతాల్లో ప్రత్యేక బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌లతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. శుక్రవారం ఉదయం దాదాపు రెండు గంటలపాటు తనిఖీలు చేశారు. తమిళనాడులోని పలు రాజకీయ, సినీ ప్రముఖులకు బాంబు బెదిరింపు మెయిల్స్‌లో తిరుపతి పేరు ఉన్నట్లు అక్కడి పోలీసులకు సమాచారం అందింది. ఈ నేపథ్యంలో ముందు జాగ్రత్తగా తిరుపతిలోని పోలీసు ప్రత్యేక విభాగం అప్రమత్తమైంది. తిరుమల, శ్రీకాళహస్తి, తిరుచానూరు ఆలయాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా రెండు బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేపట్టారు. నగరంలోని ఆరు ప్రాంతాల్లో క్షుణ్ణంగా జల్లెడ పట్టే కార్యక్రమం చేపట్టారు. తనిఖీల్లో ఎలాంటి ప్రమాదకర వస్తువులు లభించలేదని పోలీస్ శాఖ అనధికారికంగా తెలిపింది.

## అరకు కాఫీకి ఛేంజ్ మేకర్ అవార్డు

**జిఐ ట్యాగ్‌తో బ్రాండ్‌గా మారిందన్న చంద్రబాబు**

అమరావతి,అక్టోబర్3(ప్రజాజ్యోతి): జీఐ ట్యాగ్ పొందిన తర్వాత అరకు కాఫీ అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖ బ్రాండ్‌గా మారిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. అరకు కాఫీకి ఛేంజ్ మేకర్ అవార్డుపై సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. సీఎంను కలిసి అవార్డు, ప్రశంసా పత్రంను మంత్రి సంధ్యారాణి, జీసీసీ ఎండీ అందజేశారు. అరకు కాఫీ ద్వారా జాతీయ స్థాయిలో బిజినెస్ లైన్ ఛేంజ్ మేకర్ అవార్డును గిరిజన సహకార సంస్థ దక్కించుకుంది. అరకు వ్యాలీ కాఫీకి ఫైనాన్షియల్ ట్రాన్స్‌ఫర్మేషన్ విభాగంలో అవార్డు దక్కడంపై గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, జీసీసీ ఎండీ కల్పన కుమారికి ముఖ్యమంత్రి ప్రశంసించారు.



బిజినెస్ లైన్ నుంచి స్వీకరించిన అవార్డును, ప్రశంసా పత్రాన్ని పరిశీలించారు సీఎం. ఏజెన్సీ ప్రాంతంలో సేంద్రీయ విధానంలో సాగు అవుతున్న అరకు కాఫీ స్వచ్ఛత, సువానలతో పాటు ప్రత్యేక రుచిని కలిగి ఉందని చెప్పుకొచ్చారు. ఈ విశిష్టత కారణంగా అరకకు మంచి బ్రాండ్ అనే పేరు వచ్చిందని తెలిపారు. కాఫీ సాగు ద్వారా అరకులోని గిరిజనుల జీవన శైలిలో మార్పు వచ్చిందని వెల్లడించారు. ఇటీవల జీసీసీ-టాటా కన్స్యూమర్ ప్రొడెక్ట్స్ లిమిటెడ్ మధ్య కుదిరిన అవగాహన ఒప్పందంతో దేశంలో తొలిసారిగా ఆర్గానిక్ సాల్యూబుల్ కాఫీ ఉత్పత్తి కానుందని వివరించారు. నర్సీపట్నం సమీపంలోని మాకవరపాలెం గ్రామంలో ఆధునిక సాంకేతికతతో కూడిన ఇంటిగ్రేటెడ్ కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు అయ్యిందని తెలిపారు. తద్వారా విలువ ఆధారిత ఉత్పత్తిగా బీన్ టు కప్ మోడల్ అభివృద్ధి కానుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# అమరావతి నిర్మాణంలో కీలక ముందడుగు

- **భూసేకరన ద్వారా అవసరమైన భూముల సేకరణ**
- **అమిద్యాల లిఫ్ట్ స్కీమ్ పనులకు కేబినెట్ ఆమోదం**
- **ప్రకాశం బ్యారేజీ , దివిసీమ వద్ద వీక్ బండ్స్ మరమ్మత్తులు**
- **కేబినేట్ వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి**



అమరావతి,అక్టోబర్3(సాక్ష్యం): రాజధాని అమరావతి నిర్మాణంలో మరో కీలక ముందడుగు పడింది. అమరావతి నిర్మాణం కోసం ల్యాండ్ పూలింగ్ ద్వారా సీఆర్డీఏకి ఇవ్వని భూములను భూసేకరణ ద్వారా తీసుకునేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అయితే, రాజధాని అమరావతికి ల్యాండ్ పూలింగ్ కోసం కొందరు రైతులు భూములు ఇవ్వలేదు. వారి నుంచి భూసేకరణ చట్టం 2013 ద్వారా భూములు తీసుకోవాలని కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఏపీ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కేబినేట్ వివరాలను మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు. హంద్రీనీవా ప్రాజెక్టులో అమిద్యాల లిఫ్ట్ స్కీమ్ పనులకు కేబినెట్ ఆమోదం తెలిపిందని పౌర సంబంధాల, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ప్రకాశం బ్యారేజ్- దివిసీమ ప్రాంతాల్లో వరదనష్టం నివారణ పనులు చేసేందుకు గత సంవత్సరమే ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని.. ఇందుకోసం రూ.107 కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందని గుర్తుచేశారు. ప్రకాశం బ్యారేజీ వద్ద, దివిసీమ వద్ద వీక్ అయిన బండ్స్‌ను రూ.4.49కోట్లతో పనులు చేయడానికి మంత్రిమండలి ఆమోదం తెలిపిందని అన్నారు. వైఎస్సార్ కడప జిల్లాలో మైలవరం రిజర్వాయర్‌ని 1981-1982లో నిర్మాణం చేశారని తెలిపారు. 2021లో వచ్చిన భారీ వరదలను పట్టించుకోకపోవడంతో రూ.3కోట్లతో రిపేర్లు చేయించడానికి కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పుకొచ్చారు. లక్షా 15 వేల ఎకరాలకు నీరు అందించడం, తిరుపతి, తిరుమలకు తాగునీరు అందించేందుకు 2017-2018లో టెండర్లని ఎన్‌సీసీకి ఇచ్చారని గుర్తుచేశారు. ఈ ప్రాజెక్టును గత జగన్ ప్రభుత్వం మూలన పడేసిందని విమర్శించారు. తిరుపతిలో ప్రతి సంవత్సరం ఎ÷-లోటింగ్ పాపులేషన్ పెరుగుతూనే ఉందని తెలిపారు. ఈ అవసరాలను దృష్టిలో పెట్టుకుని అవసరమైన పనులు చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. అనంతపురం- ఉరవకొండ వజ్రకరూరు కొత్త లిఫ్ట్ స్కీమ్ కు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. దీని ద్వారా 10వేల 500 ఎకరాలకు సాగు, తాగునీరు వస్తుందని వివరించారు. ఈ పనులకు మంత్రి మండలి ఆమోదం తెలిపిందని చెప్పారు. ఏపీ టూరిజం పాలసీలో క్యారవాన్ టూరిజం, హోమ్‌స్టే ప్రోత్సాహకాలు చేర్చామని వెల్లడించారు. పెన్నా నదిపై మిడ్ పెన్నా రిజర్వాయర్‌ని 1962లో నిర్మించారని గుర్తుచేశారు. గత ఐదేళ్లు వైసీపీ ప్రభుత్వంలో నిర్వాహణ చేయకపోవడంతో చాలా ఇబ్బందులు వచ్చాయని తెలిపారు. ఏపీలో స్త్రీ శక్తి పథకాన్ని 10 కోట్ల మంది మహిళలు వినియోగించుకున్నారని వివరించారు. ప్రతి జిల్లాలో రూ.15వేల చొప్పున ఆటోడ్రైవర్లకు 'ఆటోడ్రైవర్ల సేవలో' పథకం అమలు చేస్తున్నామని ప్రకటించారు. ఈ పథకం ద్వారా 2,90,669 మందికి లబ్ధి చేకూరనుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటక విధానం 2024- 2029కి క్యారవాన్ పార్కులు, క్యారవాన్లకి కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు. క్యారవాన్లు పెట్టేవారికి లైఫ్ ట్యాక్స్ , పార్కులు ఏర్పాటు చేసేవారికి స్టాంప్ డ్యూటీ మినహాయింపు ఇస్తున్నామని స్పష్టం చేశారు. బదిలీల్లో వందశాతం ఇన్సెంటివ్ ఉంటుందని వివరించారు. మొదటిగా వచ్చిన 25 క్యారవాన్లకు 100శాతం లైఫ్ ట్యాక్స్ మాఫీ ఉంటుందని... ఆ తర్వాత వచ్చే వాటికి ఇన్సెంటివ్‌లు ఉంటాయని తెలిపారు. హోంస్టేలకు సంబంధించి టూరిజం పాలసీని మంత్రి మండలి ఆమోదించిందని తెలిపారు. 1 నుంచి 6 రూములు హోంస్టేల కిందకు వస్తాయని.. అంతకు మించితే హోటల్‌గా పరిగణిస్తామని చెప్పుకొచ్చారు. ఈ హోంస్టేలలో ఓనర్లు కూడా అందులో నివాసం ఉండాలనే నిబంధన తప్పనిసరి చేశామని మంత్రి కొలుసు తెలిపారు. సీఆర్డీఏలో అమరావతి అభివృద్ధిలో భాగంగా ఎస్‌పీవీలు ఏర్పాటుకు ఆమోదం తెలిపాం. వీటికి గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టు, రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ వంటివి టైమ్ టూ టైమ్ అందిస్తాం. ఏపీ సీఆర్డీఏ యాక్ట్ 2014లో 37,916 ఎకరాలను సేకరించాలని ప్రతిపాదించాం. అయితే 34,385 ఎకరాలు మాత్రమే తీసుకున్నాం. 3,500 ఎకరాల భూమిని రైతులు పూలింకి ఇవ్వలేదు. 2101.5 ఎకరాలు దీనిలో 191.62 ఎకరాల అక్విజేషన్‌కి అవార్డు పాస్ చేశాం. 369.23 ఎకరాలు పూలింగ్‌కి ఇస్తాం. 1,197 ఎకరాలను వైసీపీ విత్ డ్రా చేసుకుంది. ఇంకా 343 ఎకరాలు ల్యాండ్ అక్విజేషన్ నుంచి విత్ డ్రా చేసుకోవాల్సి ఉంది. ఎక్కడైనా రోడ్డు నిర్మాణానికి భూమి అడ్డు ఉంటే అక్కడ ల్యాండ్ అక్విజేషన్‌కి నోటిఫై చేసి తీసుకోవచ్చని నిర్ణయించాం. ఎస్వీయూకు గుంటూరులో కేటాయించిన భూమిని ఏపీ హైకోర్టు ఆదేశాల మేరకు రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నాం' అని మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు. 'నేషనల్ కో ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నుంచి రూ.1000 కోట్లు అదనపు రుణంగా తీసుకునేందుకు, దాన్ని సివిల్ సప్లయిస్ కార్పొరేషన్‌కి బదలాయించడానికి నిర్ణయం తీసుకున్నాం. ఏపీ రిఫరెన్స్ స్టేషన్ నెట్‌వర్క్‌ని నేషనల్ నెట్‌వర్క్ స్టేషన్‌తో అనుసంధానించడానికి ఎంఓయూ చేసుకున్నాం. ఏపీ ట్రాన్స్ కో డిపార్టుమెంట్ ఉత్తర్వుల్లోని కొన్ని నిబంధనలు సవరించడానికి ఇంధన శాఖ ప్రతిపాదనలకు ఆమోదించాం. జేఎస్‌డబ్ల్యూ న్యూ ఎనర్జీ జలదుర్గం వద్ద ఏర్పాటు చేసిన ఎ÷-లాంట్ ద్వారా వచ్చే విద్యుత్‌ని అక్కడ నిర్మించే స్టీల్ ఎ÷-లాంట్‌కి వాడుకోవడానికి చేసిన ప్రతిపాదనను ఆమోదించాం. ఏపీని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా డెవలప్ చేయాలని నిర్ణయించాం. దీనికి ఒక సలహామండలి నిర్మాణానికి ఆమోదించాం. ఏపీ అసైన్‌ల్యాండ్ 1977ని సవరణకు నిర్ణయం తీసుకున్నాం. ఆంధ్రప్రదేశ్ అసైన్‌ల్యాండ్‌ని కౌలుకు ఇచ్చేలా అవకాశం కల్పిస్తూ చేసిన ప్రతిపాదనకి మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది' అని మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు.

# ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ.15వేల ఆర్థిక సాయం

- **విజయవాడ సింగ్ నగర్‌లో నేడు సిఎం చంద్రబాబుశ్రీకారం**
- **అమరావతిలో ఇక భూ సేకరణ ద్వారా భూముల సమీకరణ**
- **జలవనరుల శాఖ పనులకు కేబినేట్ గ్రీన్ సిగ్నల్**

అమరావతి,అక్టోబర్3 ): ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ.15వేల ఆర్థిక సాయం అందించే పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం లాంఛనంగా ప్రారంభించనున్నారు. విజయవాడ సింగ్ నగర్‌లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో ఈ పథకాన్ని సీఎం ప్రారంభిస్తారు. ఈ మేరకు పథకం ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశమై 20 అజెండా అంశాలపై చర్చించింది. ల్యాండ్ ఇన్సెంటివ్ ఫర్ టెక్నికల్ హబ్స్ (లిఫ్ట్) పాలసీ 2024-29 అనుబంధ ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. జలవనరుల శాఖకు సంబంధించి వివిధ పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కారవాన్ పర్యాటకానికి, అమృత్ పథకం 2.0 పనులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాజధాని అమరావతికి భూసేకరణ విషయంలో కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ల్యాండ్ పూలింగ్ ద్వారా ఇవ్వని భూములను భూసేకరణ ద్వారా తీసుకునేందుకు ఆమోదం తెలిపింది. అమరావతిలో వివిధ పనుల వేగవంతానికి స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్‌పీవీ) ఏర్పాటుకు ఆమోదముద్ర వేసింది. అమరావతి సహా రాష్ట్రవ్యాప్తంగా పలు సంస్థలకు భూకేటాయింపుల ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. కుష్ఠు వ్యాధి పదం తొలగించేందుకు వీలుగా చట్టసవరణ చేయాలని నిర్ణయించింది. విద్యుత్ శాఖకు సంబంధించి పలు ప్రతిపాదనలకు, కార్మిక చట్టాల్లో పలు సవరణల ప్రతిపాదనలను మంత్రివర్గం ఆమోదించింది. అలాగే, రాజధాని నిర్మాణం లో మరో కీలక ముందడుగు పడింది.రాజధాని అమరావతి కోసం భూ సేకరణ కోసం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. భూములు ఇవ్వని కొందరు రైతుల నుంచి భూసేకరణ చట్టం 2013 ద్వారా భూములు తీసుకోవాలని కేబినెట్.



లో నిర్ణయం తీస్కున్నారు మేరకు ఏపీ క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.అమరావతిలో పనుల కోసం ఎస్‌పీవీ ఏర్పాటుకు ఆమోదం లభించింది. పలు సంస్థలకు భూ కేటాయింపులు చేసేందుకు కేబినెట్ ఆమోదించింది. అలాగే, కార్మిక చట్టాల్లో పలు సవరణల ప్రతిపాదనలకు సైతం మంత్రి మండలి ఆమోదం లభించింది.

# మురకంబుట్ట రేప్ కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్

**రోడ్డుపై నడిపించుకుంటూ.. కోర్టులో నిందితుల హాజరు**

**రిమాండ్ విధిస్తూ కోర్టు ఆదేశం**

చిత్తూరు,అక్టోబర్3(ప్రజాజ్యోతి): చిత్తూరు జిల్లాలో సంచలనం సృష్టించిన బాలిక గ్యాంగ్ రేప్ కేసులో జిల్లా పోలీసులు కీలక పురోగతి సాధించారు. ఈ ఘటనకు పాల్పడిన ముగ్గురు నిందితులను పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. అనంతరం వారిని అరెస్ట్ చేసి రహస్య ప్రాంతంలో విచారించారు. ఆ తర్వాత చిత్తూరు డీఎస్పీ సాయినాథ్ మీడియా ఎదుట నిందితులను హాజరు పరిచి.. వివరాలను వెల్లడించారు. ఆ తర్వాత చిత్తూరు నగరంలోని నడి రోడ్డుపై నడిపించుకుంటూ నిందితులను కోర్టుకు పోలీసులు తరలించారు. ఈ సందర్భంగా స్థానికులు నిందితులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితులకు కోర్టు రిమాండ్ విధించింది. సెప్టెంబర్ చివరి వారంలో చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలంలోని మురకంబుట్ట నగరవనం పార్కులో ఒంటరిగా ఉన్న ప్రేమ జంటపై ముగ్గురు యువకులు దాడి చేసి.. వారి వద్ద నుంచి నగదు దొంగలించారు. ఆ తర్వాత బాలికపై సామూహిక అత్యాచారం చేశారు. అనంతరం వారు పరారయ్యారు. దీంతో జరిగిన విషయాన్ని బాలిక.. తన తల్లిదండ్రులకు వివరించింది.



వారు పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మంగసముద్రంకు చెందిన హేమంత్, మురకంబుట్ట అగ్రహారానికి చెందిన కిశోర్, మహేశ్‌లు.. ఈ దారుణానికి ఒడిగట్టినట్లు పోలీసులు గుర్తించారు. నిందితుల కోసం పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. ఆ క్రమంలో శుక్రవారం నిందితులను పోలీసులు వేర్వేరు ప్రాంతాల్లో అరెస్ట్ చేశారు. నగరవనం పార్కుకు ఒంటరిగా వచ్చే మహిళలు, ప్రేమ జంటలు లక్ష్యంగా చేసుకుని ఈ ముగ్గురు నిందితులు బెదిరింపులకు పాల్పడే వారని పోలీసుల విచారణలో వెల్లడైంది. ప్రేమ జంటను తమ సెల్ ఫోన్ల ద్వారా చిత్రీకరించడం.. వాటిని కుటుంబ సభ్యులకు చూపిస్తామంటూ బెదిరింపులకు పాల్పడే వారంటూ ఇప్పటికే వారిపై ఫిర్యాదులు అందాయి. ప్రేమ జంటల వద్ద నుంచి నగదు, నగలు దోచుకోవడంతోపాటు యువతులు, బాలికలపై అత్యాచారం జరిపే వారని పోలీసుల విచారణలో వెల్లడైంది. ఆ క్రమంలో వారి సెల్ ఫోన్లను సైతం పోలీసులు స్వాధీనం చేసుకుని.. వాటిలోని ఫోటోలు, వీడియోలను సైతం పరిశీలిస్తున్నారు. కాగా నిందితులపై ఫోక్సో, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, దోపిడి, హత్యాయత్నం, కిడ్నాప్ కింద పలు కేసులను నిందితులపై పోలీసులు నమోదు చేశారు. మరోవైపు బాధితురాలిని పోలీసులు ఆసుపత్రికి తరలించారు. ఈ వైద్య పరీక్షల్లో బాలికపై అత్యాచారం జరిగినట్లు నిర్ధారణ అయినట్లు వైద్యుల నివేదిక స్పష్టం చేసినట్లు తెలుస్తోంది.

# ఎమ్మెల్యేలు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడరాదు

అమరావతి,అక్టోబర్3(ప్రజాజ్యోతి): అసెంబ్లీలో కొందరు ఎమ్మెల్యేలు ఇష్టారీతిన మాట్లాడారు.. వారిని నియంత్రించాల్సిన బాధ్యత ఇన్‌ఛార్జి మంత్రులదేనని సీఎం చంద్రబాబు అన్నారు. ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జి మంత్రుల మధ్య సమన్వయం ఉండాలని సూచించారు. కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత పలు అంశాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. శాఖాపరంగా ఎలాంటి విమర్శలొచ్చినా గట్టిగా స్పందించాలి. చరిత్రలో తొలిసారి 93శాతం రిజర్వాయర్లు నింపాం. విజన్-2047లోని 10 సూత్రాల్లో ఇదో కీలక పరిణామం. పూర్వోదయ పథకం ద్వారా ఉద్యాన, ఆక్వా రంగాల్లో రాష్ట్రానికి రూ.65వేల కోట్లు వచ్చే అవకాశముంది. అన్ని ప్రాంతాల్లోనూ విజయవాడ ఉత్సవ్ తరహాలో ఈవెంట్లు పెట్టాలి. స్థానిక పండుగలను ప్రోత్సహించేలా నెలకో ఈవెంట్ పెట్టాలి. కడపలో జిందాల్ ఉక్కు పరిశ్రమను 2028లోపు పూర్తి చేస్తాం. ఈ నెల 16న ప్రధాని కర్నూలు పర్యటనను విజయవంతం చేయాలని సీఎం సూచించారు.అయితే, చామ్ విధానంలో పట్టణాభివృద్ధి చేపట్టిన నిర్మాణాలు ఇతర శాఖలు అందిపుచ్చుకోవాలని సీఎం చంద్రబాబు



తెలిపారు. పూర్వోదయ పథకంలో ఏపీకి స్థానం లభించిన విషయాలు మంత్రులతో పంచుకున్నారు. ఏ పథకం ద్వారా దాదాపు రూ. 65 వేల కోట్లు ఉద్యాన, ఆక్వా రంగాలకు వచ్చే అవకాశం ఉంది. యానిమల్ హాస్టళ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి.. విజయవాడ ఉత్సవ్ తరహాలో నెలకో ఈవెంట్ రాష్ట్రంలో స్థానిక పండుగల్ని ప్రోత్సహించేలా అన్ని ప్రాంతాల్లో చేపట్టాలి అన్నారు. కర్నూల్ లో ఈ నెల 16వ తేదీన ప్రధాని మోడీ పర్యటన విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పుకొచ్చారు.

# అంగరంగ వైభవంగా దసరా వేడుకలు

– మండల వ్యాప్తంగా కన్నుల పండుగగా వేడుకలు





**మిడిదొడ్డి, అక్టోబర్ 03, (సాక్ష్యం)** మిడిదొడ్డి తోపాటు అక్బర్పేట భూంపల్లి మండల కేంద్రలలోని ఆయా గ్రామాలలో దసరా వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల పరిధిలోని ఆలయాలు పూలతో, విద్యుద్దీపాలతో కనువిందు చేస్తూ కళకళలాడాయి. భక్తులు గుంపులు గుంపులుగా తరలివచ్చి అమ్మవారి దర్శనానికి హాజరై భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక హెూమాలు, పూజా కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు జరిగి ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది. ముఖ్యంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కుంకుమార్చనలో భాగస్వాములై కుటుంబ శ్రేయస్సు కోసం అమ్మవారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేయగా వందలాది మంది భక్తులు భోజనం చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, సామాజిక సేవకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు. దసరా ఉత్సవాలు వైభవోపేతంగా జరగడంతో మిడిదొడ్డి మండలమంతా ఉత్సాహంగా మారి పండుగ సంబరాలు కొనసాగాయి. మిడిదొడ్డి మండల కేంద్రంలో విజయదశమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా దసరా ఉత్సవాల భాగంగా రావణాసురుని దహనాన్ని ఘనంగా నిర్వహించారు. పూలతో, విద్యుద్దీపాలతో కళకళలాడిన మండల కేంద్రంలో పెద్ద సంఖ్యలో ప్రజలు తరలి వచ్చి వేడుకలను వీక్షించారు. రామలీల ప్రదర్శన అనంతరం రావణాసురుని ప్రతిమకు నిప్పంటించగా ఆకాశమంతా వెలుగులతో, పటాకుల శబ్దాలతో మార్మోగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, శోభాయాత్రలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా మహిళలు పెద్ద సంఖ్యలో కుంకుమార్చనలో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించడంతో వందలాది మంది భక్తులు భోజనం చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దేవి శరన్నవరాత్రి ఉత్సవంలో పాల్గొన్న ఎంపీ రఘునందన్ రావు

– అమ్మ కృపతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి

– విజయదశమి వేడుకల్లో పాల్గొన్న ఎంపీ – గాంధీ లాల్ బహుదూర్ శాస్త్రి విగ్రహాలకు పూలమాలలు వేసిన రఘునందన్ రావు





**దుబ్బాక ప్రతినిధి అక్టోబర్ 03 (సాక్ష్యం)** దుర్గామాత దేవి కృపతో పార్లమెంటు నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని మెదక్ పార్లమెంటు సభ్యులు మాధవనేని రఘునందన్ రావు అన్నారు. గురువారం రోజున దుబ్బాక పట్టణంలోని రెడ్డి సేన , హిందు వాహిని ఆధ్వర్యంలో నెలకొల్పిన మండపాల వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ... అమ్మ కృపతో మెదక్ పార్లమెంట్ పరిధిలోని ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. అంతేకాకుండా దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి చేయడానికి ముందు ఉంటానని త్వరలోనే దుబ్బాక నియోజకవర్గంను ఒక మోడల్ నియోజకవర్గ%శీ% తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం తన స్వగ్రామమైన బొప్పాపూర్ లో విజయదశమి సందర్భంగా గ్రామ ప్రజలతో కలిసి జంబి వద్దకు వెళ్లి సంబరాలు నిర్వహించుకున్నారు. అంతకుముందు గాంధీ జయంతి , లాల్ బహదూర్ శాస్త్రి జయంతి పురస్కరించుకొని దుబ్బాక పట్టణంలోని వారి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక మండల బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## దసరా పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్ బన్నాల



**ఉప్పల్, అక్టోబర్ 3 (సాక్ష్యం)....** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ దసరా పండుగను పురస్కరించుకొని కుటుంబ సమేతంగా హబ్సిగూడ వేలుగుట్ట కనకదుర్గ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ చెడు ఆపై మంచి సాధించిన విజయానికి సంగీతం ఈ విజయదశమి పండుగ అని విజయదశమి పర్వదినాన ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరూ ఆ కనకదుర్గ అమ్మవారి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మనసు పూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు, అనంతరం ఆలయ కమిటీ వ్యవస్థాపక సభ్యులు గొరిగే మల్లేష్ వారి కుటుంబ సభ్యులు కార్పొరేటర్ గీత ప్రవీణ్ గారికి అమ్మవారి నవరాత్రుల్లో అలంకరించిన చీర మరియు ప్రసాదాలు వేద పండితులతో ఆశీర్వచనం ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో కార్పొరేటర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రనికి శ్రీరామ రక్ష మాజీ సీఎం కేసీఆర్‌తోనే



**గజ్వేల్ అక్టోబర్ 03 (సాక్ష్యం)..** విజయదశమి సందర్భంగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుని కలిసి శుభాకాంక్షలు తెలియచేసిన గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు అన్నపూర్ణ శ్రీనివాస్. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలు అందరు సుభిక్షంగా ఉండాలని కాంక్షించారు. మంచిపై చెడు విజయం సాధించిన సందర్భంగా జరుపుకునే ఈ దసరా పండుగ రాబోయే రోజులు సిద్దించాలని కాంగ్రెస్ పాలనలో అగమైన ప్రజలకు భరోసా ధైర్యం బీఆర్ఎస్ పార్టీ మాత్రమే అని తెలియచేస్తూ రాష్ట్రానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వమే తెలంగాణ రాష్ట్రనికి శ్రీరామ రక్ష అని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకి గజ్వేల్ నియోజకవర్గ ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

## రహేజా విస్టాస్‌ను సందర్శించి అమ్మవారి మండపంలో ప్రత్యేక పూజలు చేసిన ఎంపీ ఈటల రాజేందర్



**ఉప్పల్, అక్టోబర్ 3 (సాక్ష్యం)...** దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ నాచారం లోని రహేజా విస్టాస్ ను సందర్శించారు. దేవీ నవరాత్రుల సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనను రహేజా విస్టాస్ నివాసితులు ఘనంగా స్వాగతించారు. స్థానిక ప్రజలతో కలిసి రాజేందర్ దసరా వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి చెన్నా రావు, బీజేపీ కార్యకర్తలు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈటల రాజేందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజల మధ్య ఉండాలని ఆకాంక్షించారు. ఈ పర్యటనను విజయవంతం చేసిన శంకరమంచి మనోజ్, రహేజా విస్టాస్ నివాసితులకు, ప్రజలకు కార్యకర్తలకు ఈటల రాజేందర్ కార్యాలయం తరపున కృతజ్ఞతలు తెలియజేశా రు.

## హిందు సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు జరుపుకోవడానికి నిరుపేదలకు రెండు గదులు ఏర్పాటు

– సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్



**గజ్వేల్ అక్టోబర్ 03 (సాక్ష్యం)** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో సొంత ఇల్లు, ఇంటి స్థలం లేని వారు దురదృష్టవశాత్తు ఎవరైనా చనిపోతే హిందు సంప్రదాయం ప్రకారం అంత్యక్రియల కార్యక్రమాలు జరుపుకోవడానికి ఇబ్బందిగా ఉన్నదని సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్ అన్నారు. గజ్వేల్ లో శుక్రవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో సొంత ఇల్లు, ఇంటి స్థలం లేని వారు దురదృష్టవశాత్తు ఎవరైనా చనిపోతే హిందు సంప్రదాయం ప్రకారం అంత్యక్రియల కార్యక్రమాలు జరుపుకోవడానికి ఇబ్బందిగా ఉన్నది.ప్రస్తుత తరుణంలో ఒక రెండు గదుల ఇల్లు అంత్యక్రియ కార్యక్రమాలు జరుపుకోవాడానికి ప్రతి వర్గానికి అందుబాటులో ఉండే విధంగా త్వరలో వైశ్య సంఘం సహకారంతో ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు.స్థలం సేకరణ జరుగుతుందని త్వరలో భవనం నిర్మాణం పూర్తి చేయడానికి న న్నావ ా ల ు జ ర ు గ ు త ు న్నా య ు న్నా ర ు . ఈ కార్యక్రమంలో ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు నేతి శ్రీనివాస్,కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు కైలాస ప్రభాకర్, అత్తెల్లి నాగేంద్రం ,కొమరవెల్లి ప్రవీణ్, ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ అధ్యక్షులు విష్ణు వర్ధన్ రెడ్డి, ఉత్తునూరి సంపత్, బ్రాహ్మణపల్లి బిక్షపతి, నరేందర్ రెడ్డి,దయానంద రెడ్డి తదితరులు ఉన్నారు.

### చిలకలగూడలో గాంధీ విగ్రహానికి నివాళులర్పించిన వల్లారపు టిడిపి ఇన్చార్జ్ శ్రీనివాస్ కుమార్



**సికింద్రాబాద్, అక్టోబర్ 3 (సాక్ష్యం)** చిలకలగూడలో టిడిపి సీతఫల్మండి డివిజన్ అధ్యక్షులు జివి కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన గాంధీ జయంతి కార్యక్రమంలో టిడిపి సికింద్రాబాద్ ఇంచార్జి వల్లారపు శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పరిటాల విజయ్ కుమార్, రాహుల్, రూపేష్, రజాక్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే బిఎల్ఆర్‌కు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎండి ఉస్మాన్



**ఉప్పల్,అక్టోబర్ 3 (సాక్ష్యం)...** దసరా పండుగ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని బీఆర్ఎస్ నాయకులు ఎండి.ఉస్మాన్ క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

### మెదక్ నుండి ముక్త భూపతిపూర్ తాత్కాలిక బ్రిడ్జి రోడ్డు మరమ్మత్తు పనులు పూర్తిచేయాలి

మహిళా శక్తి భవన నిర్మాణ పనులు వేగం పెంచాలి



**మెదక్ జిల్లా ప్రతిని ( సాక్ష్యం న్యూస్ ) 3 అక్టోబర్** తాత్కాలిక మరమత్తు పనులు, మహిళా శక్తి భవన నిర్మాణ పనుల పరిశీలనలో కలెక్టర్ వెల్లడి. మెదక్ నుండి ముక్త భూపతిపూర్ వెళ్లే తాత్కాలిక బ్రిడ్జి రోడ్డు నిర్మాణాన్ని మరియు మహిళా శక్తి భవనం నిర్మాణ పనులు శుక్రవారం కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వర్షాలు వరదలు తాకిడికి గతంలో మెదక్ ముక్త భూపతిపూర్ బ్రిడ్జి భారీగా దెబ్బతిన్న దానిని తాత్కాలిక మరమ్మతులు చేపట్టడం జరిగిందని వాటిని పరిశీలించి పనులు తొందరగా పూర్తి చేయాలని ఆదేశించామని చెప్పారు. అలాగే మహిళా శక్తి భవనం నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని ఆదేశించామని వివరించారు.

### దేవి శరన్నవరాత్రోత్సవాలలో మహా అన్నప్రసాద కార్యక్రమము

– అన్నప్రసాద దాతగా వల్లపు కలింగం శోభారాణి






**అక్టోబర్ 03 సాక్ష్యం న్యూస్ దంతాలపల్లి ప్రతినిధి** దంతాలపల్లి మండల కేంద్రంలో స్నేహశీల యూత్ ఆధ్వర్యంన శుక్రవారము దేవి శరన్నవరాత్రోత్సవాలలో అమ్మవారి సేవాకార్యక్రమములో దుర్గాదేవి అమ్మవారి మహాభక్తులైనా వల్లపు కలింగం శోభారాణి తమ వంతుగా దుర్గాదేవి అమ్మవారి సన్నిధిలో మహా అన్నప్రసాద కార్యక్రమము నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమంలో పూజారి వీరభద్రం, స్నేహశీల యూత్ సభ్యులు మరియు అనేక మంది భక్తులు స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జహీరాబాద్ సిడిసి చైర్మన్‌గా మహ్మద్ అబ్దుల్ ముబీన్



**జహీరాబాద్, అక్టోబర్ 03 (సాక్ష్యం)** మొగడంపల్లీ మండలం అసద్ గంజ్ గ్రామానికి చెందిన మహ్మద్ అబ్దుల్ ముబీన్ ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చక్కెర %ఁ% చెరుకు కమిషనర్ జహీరాబాద్ సిడిసి చైర్మన్ గా గోదావరి గంగా ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ షుగర్ కంపెనీ అనుసంధానంగా సిడిసి చైర్మన్ గా మహమ్మద్ అబ్దుల్ ముబీన్, డైరెక్టర్లుగా మల్లారెడ్డి, చందర్ నాయక్, వ్యంకటేష్ గోయల్, రవీంద్ర రెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా శుక్రవారం జహీరాబాద్ పట్టణంలో ఆదర్శనగర్ కాలనీ గెస్ట్ హౌస్ లో సిడిసి చైర్మన్,డైరెక్టర్లను తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా॥సిద్ద్ం. జ్వల్ రెడ్డి ఘనంగా సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ మండల అధ్యక్షుడు నర్సింహా రెడ్డి మరియు నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి పరవశంతో గంగమ్మ ఒడికి దుర్గమ్మ





**కొల్చారం (సాక్ష్యం) అక్టోబర్ 3 :** నవరాత్రులు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలందుకున్న దుర్గామాత శుక్రవారం ఉదయం నిమజ్జనానికి తరలింది. మండల కేంద్రమైన కొల్చారం తోపాటు అప్పాజీపల్లి, పోతంశెట్టిపల్లి, చిన్న ఘన్పూర్, రంగంపేట గ్రామాలలో ప్రతిష్టించిన దుర్గామాతలను మంట పాల నిర్వాహకులు ఆటపాటలతో, మహిళల కోలాటంతో రంగురంగుల పూలతో అందంగా అలంకరించిన ట్రాక్టర్లపై ఉంచి ప్రధాన వీధుల గుండా ఊరేగిస్తూ నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ పాడి పంటలు బాగా పండి సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆయా గ్రామాల దుర్గామాత ఆలయ కమిటీ సభ్యులు వారిని ఘనంగా శాలువాలతో సన్మానించారు. దుర్గామాతను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. నిమజ్జనంలో సంగమేశ్వర్, రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్, రాజిరెడ్డి, చెన్నయ్య, చిన్న రాములు, రఘు,నాగేందర్, శివకుమార్ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, పాండ్ర వెంకటేశం, నర్సింలు, మధుసూదన్,ప్రశాంత్, సంతోష్ ,సంపత్ ,సత్యం ,భాస్కర్, భూపాల్ ,రాజేందర్ గౌడ్, కిరణ్ గౌడ్, సాయి కుమార్, భాస్కర్,అప్పాజీ పల్లి లో మాజీ సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ (గజినీ) , ధనరాజ్. యాదగిరి. నర్సింలు. శ్రీధర్, ప్రవీణ్, వేణు. శరత్. మహేష్. అశోక్. రాకేష్. రాజు. యాదగిరి, సురేష్. తిరుపతి తదితరులు ఉన్నారు.

## సేవతోనే సంతృప్తి

### 15 లక్షలతో మందపల్లి కమాన్ నిర్మాణం

### గ్రామానికి సేవలతో ఆదర్శంగా నిలుస్తున్న అయిలేని సరిత వెంకటేశ్వర్ రెడ్డి



**సిద్దిపేట అర్బన్ సెప్టెంబర్ 3 (సాక్ష్యం)** పుట్టిన ఊరికి సేవ చేయడంలో ఎంతో సంతృప్తి ఉంటుందని గ్రామానికి భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను అందించడానికి తాను ఎల్లప్పుడూ ముందుంటానని ప్రముఖ వ్యాపారవేత్త అయిలేని వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం మందపల్లి గ్రామానికి వెళ్లే ప్రధాన ముఖ ద్వారం వద్ద 15 లక్షలతో నిర్మించిన కమాన్ ను గ్రామస్తులతో కలిసి గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పారిశ్రామిక రంగంలో ఒక గుర్తింపు తెచ్చుకొని ఏపీ ఎక్స్ ప్లోజివ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో చైర్మన్ గా కొనసాగుతూ గ్రామానికి సేవ చేయడం తనకెంతో సంతృప్తిగా ఉందని అన్నారు. భవిష్యత్తులో గ్రామంలో మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు తన వంతుగా చేయుతనందిస్తానని తెలిపారు. గ్రామానికి సంబంధించిన పేద విద్యార్థులకు ప్రతి సంవత్సరం పుస్తకాలు స్కూల్ బ్యాగ్ అందిస్తున్నామని భవిష్యత్తులో విద్యార్థులకు మరింత సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. గ్రామానికి అందిస్తున్న సేవలకు గ్రామ పెద్దలు కూడా అండగా నిలబడి సహాయ సహకారాలు అందించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నలుగురికి ఆదర్శంగా బతికే విధంగా జీవించాలి

### - అడిషనల్ డీసీపీ కుశాల్కర్



**సిద్ధిపేట , అక్టోబర్ 03, (సాక్ష్యం)** దేశ పౌరులు గాంధేయ మార్గంలో నడవాలని నలుగురికి ఆదర్శంగా బతికే విధంగా జీవించాలని అడిషనల్ డీసీపీ కుశాల్కర్ సూచించారు .జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కమిషనర్ కార్యాలయంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ సిహెచ్. కుశాల్కర్ గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి, పుష్పార్చన చేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అహింస, సత్యం, సహనం %-% ఇవే మహాత్ముని ఆయుధాలని, గాంధీ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడిస్తేనే సమాజం శాంతి, సౌభ్రాతృత్వం, అభివృద్ధి వైపు దూసుకెళ్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఆర్ఎస్ఐ సాయి ప్రసాద్, కమిషనర్ కార్యాలయ సిబ్బంది, క్యూఆర్టీ టీమ్ సిబ్బంది గాంధీజీ చిత్రపటానికి పుష్పగుచ్చాలు వేసి నివాళులర్పించారు.

## మాజీ సీఎం కేసీఆర్ నివాసంలో దసరా ఉత్సవాలు





**మర్కూక్ అక్టోబర్ 03(సాక్ష్యం)** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి , బి.ఆర్.ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్ర శేఖర రావు నివాసంలో దసరా పండుగ పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఎర్రవెల్లిలోని నివాసంలో గురువారం జరిగిన పూజా కార్యక్రమంలో కేసీఆర్ దంపతులు , బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దంపతులు , కుటుంబ సభ్యులు , సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ , కేటీఆర్ దుర్గా మాతకు పూజలు నిర్వహించారు. ఆయుధ పూజలో పాల్గొన్నారు. తెలంగాణ ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని దుర్గా మాతను ప్రార్థించారు. మాజీ హోం మంత్రి మహమూద్ అలీ కేసీఆర్ కి దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవం





**రాయికోడ్ అక్టోబర్ 3 (సాక్ష్యం)** మండలకేంద్రమైన రాయికోడ్ లో గురువారం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.ముందుగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇందూర్ ఆశ్రమ పీఠాధిపతి చెన్న మల్లిఖార్జున స్వామి,ముఖ్య వక్తగా విచ్చేసిన వడ్డేటి భూమేష్(మెదక్ విభాగ్ ప్రచారక్) భారతమాత,దుర్గాదేవి అమ్మవారు,ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు డాక్టర్ కేశవరావు బలిరామ్ పంత్ హెడ్గేవార్,గురూజీ చిత్రపటాలకు పూజాకార్యక్రమం నిర్వహించి జ్యోతి ప్రజ్వలన గావించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి చెన్న మల్లిఖార్జున స్వామి మాట్లాడుతూ.. మన ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరి పై ఉందని గుర్తుచేస్తూ మన దేశాన్ని,ధర్మాన్ని కాపాడాల్సి వచ్చినప్పుడు ముందు ఉండాలి అని పిలుపునిస్తూ అందరికి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే ముఖ్య వక్త వడ్డేటి భూమేష్ మాట్లాడుతూ..రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ను 1925 విజయదశమి పర్వదినాన డాక్టర్ కేశవరావు బలిరామ్ పంత్ హెడ్గేవార్ మహారాష్ట్రలోని నాగపూర్ లో కొద్దిమందితో స్థాపించి నేడు లక్షల మంది స్వయంసేవకులు హిందు ధర్మం కోసం పాటుపడుతూ,వరదలు వచ్చిన చోట మరియు ఆపద సమయాన స్వచ్ఛందంగా వివిధ రకాల సేవ కార్యక్రమాలు చేస్తూన్న సంస్థ ఆర్ఎస్ఎస్ అని తెలిపారు,అలాగే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపించడానికి గల కారణాలు స్థాపించిన తర్వాత ఎదురైన సవాళ్ళను సవివరంగా వివరిస్తూ, ప్రతిఒక్కరు కూడా పంచ పరివర్తన్(5 పనులను) చేయాలని వాటి గురించి వివరిస్తూ మొదటగా సమాజంలోని హిందువులందరిని ఏకతాటిపైకి తీసుకువచ్చి మన ధర్మ సంరక్షణ కోసం పాటుపడేవిధంగా చైతన్యం నింపాలని,రెండుస్వదేశీ వస్తువులనే ఉపయోగించాలని,మూడు కుటుంబ వ్యవస్థను విచిన్నం కాకుండా అందరూ ఉమ్మడి కుటుంబంగా వుండాలని,నాలుగవ పని పౌర హక్కులను అనగా రూల్స్ ను తూచా తప్పకుండా పాటించాలని,ఐదవ పని పర్యావరణ పరిరక్షణ కొరకు ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని అలాగే పురుగు మందులు వాడకుండా సేంద్రియ వ్యవసాయం చేస్తూ భూమిని కాపాడాలని,ప్రకృతిని కాపాడేందుకు చెట్లను పెంచి వాటి పెరుగుదలకు తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం పురవిధులగుండా స్వయంసేవకులు పథసంచలన్ నిర్వహించారు.

## గాంధీ జయంతి రోజు బెల్ట్ షాపుల జోరు

### - మూడు పువ్వులు ఆరు కాయలుగా బెల్ట్ షాపుల దందా - పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు






**నంగునూర్ అక్టోబర్ 3 (సాక్ష్యం)** మండలంలో యదేచ్ఛగా మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి గల్లీకో బెల్ట్ షాపుల చొప్పున ఏర్పడడమే కాకుండా ఉదయం ఐదు గంటల నుండి విక్రయాలు కొనసాగుతుంటే పలు అనుమానాలకు తావిస్తున్నాయి అధికారుల అండదండలతోనే యదేచ్ఛగా నడుస్తున్నట్టుగా అనుమానాలు తావిస్తున్నాయి గ్రామాలలోమద్యం వాసన గుప్పెమంటుంది మండలంలో సుమారుగా 70 నుండి 80 వరకు బెల్ట్ షాప్ లు ఉన్నట్టుగా సమాచారం. గ్రామాలలో మద్యం ఏరులై పారుతున్న ఎక్సైజ్ అధికారులు కానీ పోలీసులు కానీ పట్టించుకోవడం లేదు నంగునూరు మండలంలో మూడు వైన్స్ లు ఉండగా గ్రామాలలో బెల్ట్ షాపుల నిర్వాహకులు వైన్స్ లనుండే యదేచ్ఛగా మద్యం తీసుకు వెళుతూ గ్రామాల్లో ఉదయం 5 గంటల నుండి మద్యం విక్రయాలు సాగుతున్నాయి గురువారం నాడు గాంధీ జయంతి అయినప్పటికీ మండల పరిధిలోని రాంపూర్ క్రాసింగ్ వద్ద యదేచ్ఛగా సిద్దిపేట హనుమకొండ రోడ్డు పక్కన షెటర్ల లో యదేచ్ఛగా అమ్మకాలు కొనసాగుతుంటే ఇటు పోలీసులు కానీ ఎక్సైజ్ అధికారులు కానీ పట్టించుకున్న పాపాన పోలేదు మండల వ్యాప్తంగా మూడు పువ్వులు ఆరు కాయలుగా బెల్ట్ షాపుల దందా కొనసాగుతుంది బీర్లపై క్వార్టర్ల పై 20 నుండి 40 రూపాయలు అధికంగా వసూలు చేస్తూ మద్యం ప్రియుల జేబులు ఖాళీ చేస్తున్నారు అయినప్పటికీ అధికారులు మాత్రం చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు దారితీస్తుంది ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అడపాదడపా దాడులు కాకుండా గ్రామాల్లో సంపూర్ణ మద్య నిషేధ గ్రామాలుగా ఏర్పాటు చేసినప్పుడు మాత్రమే మధ్యతరగతి కుటుంబాలు బాగుపడతాయని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మద్యం అధిక ధరలకు విక్రయిస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని మద్యం ప్రియులు కోరుతున్నారు.

## ధర్మం గెలుస్తుంది

- దసరా ఇచ్చే జీవన పాఠం
- చెడు పై మంచి గెలుపు ప్రతీక
- సిద్ధిపేట తెలంగాణకు దిక్సూచి
- ఉత్సాహంగా దసరా వేడుకలు
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు





**సిద్ధిపేట , అక్టోబర్ 03, (సాక్ష్యం)** దసరా అంటేనే చెడు పై మంచి విజయమని , ధర్మం ఎల్లప్పుడూ గెలుస్తుంది అనే శాశ్వత సత్యం మనందరికీ ఈ పండుగ గుర్తు చేస్తుందని మాజీ మంత్రి , ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.సిద్ధిపేట జిల్లా కేంద్రం రంగాధంపల్లి, రూరల్ పోలీస్ స్టేషన్ హనుమాన్ దేవాలయం, నర్సాపూర్ గ్రామం జమ్మి హనుమాన్ దేవాలయాల్లో దసరా ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన రావణ దహన కార్యక్రమంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని భక్తులకు ఆహ్లాదాన్ని కలిగించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నాడు తెలంగాణ వస్తుందా అన్న సందేహం ఉండేది, కానీ నేడు కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ దేశానికి రోల్ మోడల్‌గా నిలిచిందన్నారు. సిద్ధిపేటే తెలంగాణకు దిక్సూచి అయిందని గర్వంగా పేర్కొన్నారు.సిద్ధిపేటకు రైలు కలను నెరవేర్చాం, మెడికల్ కాలేజీని సాధించాం, కాళేశ్వరం %-% రంగనాయకసాగర్ వంటి ప్రాజెక్టులతో నిత్యం నిండు కుండల జలకళలు అందిస్తున్నామని వివరించారు.రానున్న రోజుల్లో ఇంకా అభివృద్ధి సాధించడానికి కృషి చేస్తాం అని హామీ ఇచ్చారు. పిల్లలకు చదువు తో పాటు సంప్రదాయాల ప్రాధాన్యం నేర్పించడం తల్లిదండ్రుల బాధ్యత అని పిలుపునిచ్చారు.మన బతుకమ్మ మన దసరా మన తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల పండుగలని, కుల మతాలకు అతీతంగా మనం పండగలు జరుపుకోవడం గొప్ప విశేషమన్నారు.బావి తరాలకు మనం ఇచ్చే గొప్ప సంపద మన సంస్కృతి, మన ఆచారాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అన్ని వర్గాలు అయోమయం ఎదుర్కొంటున్నాయని వ్యాపారాలు, రియల్ ఎస్టేట్ వెనుకబడ్డాయని ,ప్రజలందరికీ మళ్లీ మంచి రోజులు రావాలని, రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలనే ఆకాంక్షతో దేవుణ్ణి ప్రార్థిస్తున్నాన్నారు. అనంతరం నర్సాపూర్ జమ్మి హనుమాన్ ఆలయంలో నిర్వహించిన గంగా హారతి కార్యక్రమములో పాల్గొన్న హరీష్ రావు మాట్లాడుతూ కాశీ తీరం లో జరిగే గంగా హారతి సిద్దిపేటలో జరగడం ఎంతో ఆనందకరమని, ఇది ఒక చారిత్రక ఘట్టమని అభినందించారు. ఈ కార్యక్రమములో రంగదాంపల్లి కౌన్సిలర్ వంగ రేణుక తిరుమల్ రెడ్డి, మాజీ చైర్మన్ రాజనర్సు , నాయకులు పాలసాయిరాం, శ్రీను గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి ప్రతిష్టాపనకు ఆహ్వాన పత్రిక అందజేత

### - ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డికి ఆహ్వాన పత్రాన్ని అందజేసిన కుల సంఘాలు



**దుబ్బాక అక్టోబర్ 03 (సాక్ష్యం)** ఈనెల 8 వ తేదీ నుండి 11వ తేదీ వరకు దుబ్బాక పట్టణంలో నాభిశిల (బొడ్రాయి) భూలక్ష్మి దేవి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి రావాలని దుబ్బాక కుల సంఘాల నాయకులు శుక్రవారం రోజున దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... ఇట్టి బృహత్తర కార్యక్రమానికి నన్ను దుబ్బాక గ్రామ కుల సంఘాలు ఆహ్వానించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఈనెల 8 నుండి 11వ తేదీ వరకు జరిగే బొడ్రాయి మహోత్సవాలకు తప్పకుండా పాల్గొంటానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల సంఘాల నాయకులు రొట్టె రాజమౌళి పంతులు , గన్నె బుచ్చిరాజి రెడ్డి , పల్లె బోస్, వడ్లకొండ శ్రీధర్ , మల్లు గారి నరసింహారెడ్డి, అనంతుల శ్రీనివాస్ , బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## దుర్గ మాతను దర్శించుకున్న ఎంపీ రఘునందన్ రావు



**మనోహరాబాద్, అక్టోబర్, 03 (సాక్ష్యం)** మనోహరాబాద్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దుర్గామాత ను శుక్రవారం,దర్శించుకున్న మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు,,మనోహరాబాద్ పండితుడు రాము శర్మ.చే అర్చన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు వెల్దాస్ రాధా మల్లేష్,రాష్ట్ర సర్పంచ్ ల పోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్, మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్,నాయకులు పాగాలా అజయ్,కుమ్మరి నాగరాజు, సింగం శ్రీకాంత్, అరికల బాలకృష్ణ,దుర్గామాత దీక్ష తీసుకున్న మాతలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# భారీ ఆధిక్యం దిశగా భారత్

**రాహుల్, జురేల్, జడేజా సెంచరీలు**


**విండీస్ పై పూర్తి ఆధిపత్యం**

**162 పరుగులకే విండీస్ ఆలౌట్**

**అహ్మదాబాద్‌లో వెస్టిండీస్‌తో తొలి టెస్ట్**

**వెస్టిండీస్‌పై నిప్పులు చెరిగిన సిరాజ్..**

వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలి టెస్ట్ మ్యాచ్ రెండో రోజు ఆట పూర్తిగా భారత్ ఆధిపత్యంలో సాగింది. కేఎల్ రాహుల్, ధ్రువ్ జుర%ం%ల్ సెంచరీలు సాధించిన తర్వాత, ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా కూడా సెంచరీ పూర్తి చేసి, భారత్‌కు భారీ ఆధిక్యాన్ని అందించాడు. రెండో రోజు ఆట ముగిసే సమయానికి, భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 286 పరుగుల ఆధిక్యాన్ని సాధించింది, దీంతో వెస్టిండీస్‌కు ఇన్నింగ్స్ ఓటమి ముప్పు పొంచి ఉంది. ఈ మ్యాచ్‌లో జడ్డు సెంచరీతో అదరగొట్టాడు. ఇటీవల ఇంగ్లాండ్ పర్యటనలో అదరగొట్టిన జడ్డూ, మరోసారి తన ఫామ్ చాటుకున్నాడు. ఈ క్రమంలోనే అరుదైన ఘనత సాధించాడు. టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక సిక్స్‌లు బాదిన భారత బ్యాటర్లలో రవీంద్ర జడేజా, ఎంఎస్ ధోనిని అధిగమించాడు. ఈ మ్యాచ్‌లో కరేబియన్ బౌలర్ జోమెల్ వారికన్ వేసిన బంతి, జడేజా అద్భుతమైన సిక్స్‌గా మలిచాడు. ఇది అతని టెస్ట్ కెరీర్‌లో 78వ సిక్స్. ఎంఎస్ ధోని కూడా టెస్టుల్లో 78 సిక్సర్లే సాధించాడు. ఆ తర్వత మరో సిక్స్‌తో ధోనిని అధిగమించాడు. ప్రస్తుతం జడ్డూ 79 సిక్స్‌లతో ఉన్నాడు. భారత బ్యాటర్లలో రోహిత్ శర్మ (88 సిక్స్‌లు), రిషభ్ పంత్ (90 సిక్స్‌లు), వీరేంద్ర సెహ్వాగ్ (91 సిక్స్‌లు) మాత్రమే జడేజా కంటే ముందున్నారు. వీరిలో రిషభ్ పంత్ ఒక్కడే ఇప్పటికీ టెస్ట్ క్రికెట్ ఆడుతున్నాడు. అయితే, ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో గాయపడిన పంత్, ప్రస్తుత వెస్టిండీస్ సిరీస్‌లో ఆడటం లేదు. ఓపెనర్ కేఎల్ రాహుల్ అద్భుత శతకంతో సత్తా చాటాడు. మొదటి రోజు అర్ధశతకం పూర్తి చేసిన అతడు, రెండో రోజు లంచ్‌కు కొద్ది నిమిషాల ముందు 100 పరుగుల మార్క్ అందుకున్నాడు. 190 బంతుల్లో అతడు సెంచరీ సాధించాడు. ఈ ఇన్నింగ్స్‌లో 12 ఫోర్లు ఉ



న్నాయి. టెస్టుల్లో అతడికిది 11వ సెంచరీ. కానీ స్వదేశంలో మాత్రం రెండో శతకమే. ఇంతకుముందు 2016లో చెన్నైలో ఇంగ్లాండ్‌పై సెంచరీ నమోదు చేశాడు. అయితే, లంచ్ తర్వాత బ్యాటింగ్‌కు తిరిగి వచ్చిన రాహుల్, ఒక్క పరుగు కూడా జోడించకుండా పెవిలియన్‌కు చేరాడు. అంతకుముందు, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 100 బంతుల్లో 50 పరుగులు చేశాడు. అంతకుముందు టాస్ నెగ్గిన విండీస్ బ్యాటింగ్ ఎంచుకుంది. కానీ భారత బౌల్లర్లు తొలి ఇన్నింగ్స్‌లో విండీస్ బ్యాటర్లకు చుక్కలు చూపించారు. దీంతో విండీస్ 162 పరుగులకు ఆలౌట్ అయ్యింది. జస్టిన్ గ్రేవ్స్ (32 పరుగులు) టాప్ స్కోరర్. ఓపెనర్లు జాన్ కాంమెల్ (8), చందర్‌పాల్ (0) స్వల్ప స్కోర్లు చేశారు. అలిక్ (12), బ్రెండన్ కింగ్ (13), రోస్టన్ ఛేజ్ (24), షయ్ హెూప్ (26), పెర్రి (11), వారికన్ (8), లేన్ (1) అందరూ స్వల్ప స్కోర్లకే వెనుదిరిగారు. టీమ్‌ఇండియా బౌలర్లలో మహ్మద్ సిరాజ్ 4, జస్ప్రీత్ బుమ్రా 3, కుల్దీప్ 2, వాషింగ్టన్ సుందర్ 1 వికెట్లు దక్కించుకున్నారు. మిండియా స్టార్ పేసర్, హైదరాబాద్ డీఎస్పీ మహమ్మద్ సిరాజ్ నిప్పులు చెరిగాడు. టాస్ ఓడి బౌలింగ్‌కు దిగిన టీమిండియాకు అదిరిపోయే ఆరంభాన్ని అందించాడు. తన తొలి స్పెల్‌లోనే సిరాజ్ 3 వికెట్లు పడగొట్టి విండీస్ పతనాన్ని శాసించాడు. దాంతో సిరాజ్‌పై నెటిజన్లు ప్రశంసల జల్లు కురుస్తోంది. సిరాజ్ ధాటికి వెస్టిండీస్ 90 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయింది. సిరాజ్‌తో పాటు కుల్దీప్ యాదవ్, బుమ్రా చెరో వికెట్ తీసారు. ఈ మ్యాచ్ ఆరంభంలోనే తేజ్‌నారాయణ్ చందర్‌పాల్(0)ను సిరాజ్ కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చాడు. ఆ వెంటనే జాన్ కాంప్‌బెల్(8)ను జస్ప్రీత్ బుమ్రా కీపర్ క్యాచ్‌గా ఔట్ చేశాడు. క్రీజులోకి వచ్చిన బ్రాండన్ కింగ్(13)ను స్టన్నింగ్ డెలివరీతో క్లీన్ బౌల్డ్ చేసిన సిరాజ్.. ఆచితూచి ఆడిన అలిక్ అథనాసియస్(12)ను క్యాచ్ ఔట్‌గా వెనక్కిపంపాడు. అతను కొట్టిన షాట్ నేరుగా స్లిప్‌లో ఉన్న కేఎల్ రాహుల్ చేతిలో పడింది. దాంతో వెస్టిండీస్ 42 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయింది. ఈ పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన కెప్టెన్ రోస్టన్ ఛేజ్(22 బ్యాంటింగ్) షైహెూప్(26) ఆచితూచి ఆడుతూ జట్టును ఆదుకునే ప్రయత్నం చేశారు. 48 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో సెట్ అయిన ఈ జోడీని విడదీసేందుకు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ స్పిన్నర్లను రంగంలోకి దించాడు. కెప్టెన్ నమ్మకాన్ని నిలబెట్టుకున్న కుల్దీప్ యాదవ్ తన రెండో ఓవర్‌లోనే షైహెూప్‌ను క్లీన్ బౌల్డ్ చేశాడు. ఈ వికెట్ అనంతరం అంపైర్లు లంచ్ బ్రేక్ ప్రకటించారు. ఇంగ్లండ్ పర్యటనలో అద్భుత ప్రదర్శన కనబర్చిన సిరాజ్.. అదే జోరును సొంతగడ్డపై కొనసాగిస్తున్నాడు. సొంతగడ్డపై సిరాజ్ రాణించలేడనే విమర్శలను తుడిచిపెట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు. ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్‌ను టీమిండియా 2-2తో డ్రా చేసుకున్న సంగతి తెలిసిందే. ఆఖరి టెస్ట్‌లో సిరాజ్ అద్భుత ప్రదర్శనతో టీమిండియాకు చిరస్మరణీయ విజయాన్నందించాడు. ఈ పర్యటనలో అతను ఐదు టెస్ట్‌లు ఆడి 23 వికెట్లు పడగొట్టాడు. ఈ మ్యాచ్‌లో సిరాజ్5 వికెట్ల ఘనతను అందుకోవాలని ఫ్యాన్స్ ఆకాంక్షిస్తున్నారు. ప్రస్తుతం సిరాజ్ వికెట్లకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి.

## చరిత్ర సృష్టించిన సిరాజ్

భారత్- వెస్టిండీస్ మధ్య అహ్మదాబాద్ వేదికగా జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్‌లో టీమ్‌ఇండియా స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్ చరిత్ర సృష్టించాడు. టాస్ నెగ్గి బ్యాటింగ్ ఎంచుకున్న వెస్టిండీస్‌ను భారత్ బౌలర్లు తీవ్రంగా దెబ్బకొట్టారు. తొలి ఇన్నింగ్స్‌లో సిరాజ్ నాలుగు కీలక వికెట్లు పడగొట్టి, కరేబియన్ జట్టు టాప్ ఆర్డర్‌ను చాప చుట్టేశాడు. ఈ అద్భుత ప్రదర్శనతో 2025 క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక వికెట్లు (31 వికెట్లు) సాధించిన బౌలర్‌గా రికార్డు సృష్టించాడు. ఆస్ట్రేలియా బౌలర్లు మిచెల్ స్టార్క్ (29 వికెట్లు), నాథన్ లైయన్ (24 వికెట్లు), వెస్టిండీస్ పేసర్ షామర్ జోసెఫ్ (22 వికెట్లు)లను వెనక్కి నెట్టాడు. సిరాజ్ ఇటీవలి కాలంలో టీమ్‌ఇండియా బౌలింగ్ దళంలో కీలక ఆటగాడిగా మారాడు. కొత్త బంతితో ప్రత్యర్థి బ్యాటర్లను ఆటలోకి రానీయకుండా చేయడంలోనూ, క్రీజులో స్థిరపడిన ఆటగాళ్లను తన వేగవంతమైన బౌ లింగ్‌తో పెవిలియన్‌కు చేర్చడంలోనూ సిద్ధహస్తుడిగా నిరూపించుకున్నాడు. జస్ప్రీత్ బుమ్రా గైర్హాజరీలో బౌలింగ్ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ జట్టును ముందుండి నడిపిస్తున్నాడు. ఇటీవల ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో సిరాజ్ అసాధారణ ప్రదర్శన కనబరిచాడు. ముఖ్యంగా ఐదో టెస్టులో జట్టు విజయం సాధించి సిరీస్‌ను సమం చేయడంలో అతడి పాత్ర కీలకంగా నిలిచింది. ప్రస్తుత వెస్టిండీస్ సిరీస్‌లోనూ తన నాలుగు వికెట్లతో మ్యాచ్‌ను భారత్ వశం చేసుకునేలా చేశాడు. రెడ్ బాల్ క్రికెట్‌లో సిరాజ్ తన స్థాయిని మరోసారి చాటాడు. టీమ్ ఇండియాకు టెస్టు ఫార్మాట్‌లో విజయాలను అందిస్తూ బౌలింగ్ రీతిలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్నాడు.





## చరిత్ర సృష్టించిన జస్ప్రీత్ బుమ్రా..

టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా చరిత్ర సృష్టించాడు. టెస్ట్‌ల్లో సొంతగడ్డపై అత్యంత వేగంగా 50 వికెట్లు పడగొట్టిన భారత బౌలర్‌గా జవగళ్ శ్రీనాథ్‌తో సమంగా బుమ్రా నిలిచాడు. ఈ క్రమంలో అతను కపిల్ దేవ్ రికార్డ్‌ను అధిగమించాడు. వెస్టిండీస్‌తో అహ్మదాబాద్ వేదికగా గురువారం ప్రారంభమైన తొలి టెస్ట్‌లో మూడు వికెట్లు తీయడం ద్వారా బుమ్రా ఈ ఫీట్ సాధించాడు. బుమ్రా, జవగళ్ శ్రీనాథ్ 24 ఇన్నింగ్స్‌ల్లో సొంతగడ్డపై 50 టెస్ట్ వికెట్లు సాధించారు. కపిల్ దేవ్ 25 ఇన్నింగ్స్‌లో ఈ ఘనతను అందుకున్నాడు. అయితే సొంతగడ్డపై బుమ్రాదే అత్యుత్తమ యావరేజ్ కావడం విశేషం. 17 యావరేజ్‌తో బుమ్రా 50 వికెట్లు పడగొట్టగా.. రిచీ బెనాడ్ 18.38 యావరేజ్‌తో బుమ్రా తర్వాతి స్థానంలో ఉన్నాడు. డబ్ల్యూటీసీ చరిత్రలో 200 వికెట్ల మైలురాయి అందుకునేందుకు బుమ్రా దూసుకెళ్తున్నాడు. ప్రస్తుతం అతను 173 వికెట్లతో నిలిచాడు. డబ్ల్యూటీసీ 2027 ఎడిషన్‌లో అతను ఈ మైలురాయి అందుకునే అవకాశం ఉంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 44.1 ఓవర్లలో 162 పరుగులకు కుప్పకూలింది. వెస్టిండీస్ బ్యాటర్లలో జస్టిన్ గ్రీవ్స్(48 బంతుల్లో 4 ఫోర్లతో 32), షైహెూప్(36 బంతుల్లో 3 ఫోర్లతో 26), రోస్టన్ ఛేజ్(43 బంతుల్లో 4 ఫోర్లతో 24) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో మహమ్మద్ సిరాజ్ నాలుగు వికెట్లు తీయగా.. జస్ప్రీత్ బుమ్రా మూడు వికెట్లు పడగొట్టాడు. కుల్దీప్ యాదవ్ రెండు వికెట్లు తీయగా.. వాషింగ్టన్ సుందర్‌కు ఒక వికెట్ దక్కింది. భారత బౌలర్ల ధాటికి వెస్టిండీస్ ఇన్నింగ్స్ రెండు సెషన్లలోనే ముగిసింది.

## బంగ్లా చేతిలో చిత్తుగా ఓడిన పాకిస్థాన్

మహిళల వరల్డ్ కప్‌లో భాగంగా పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో బంగ్లాదేశ్ విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో బంగ్లాదేశ్ 7 వికెట్ల తేడాతో నెగ్గింది. 130 పరుగుల ఛేదనను బంగ్లా జట్టు 31.1 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 38.3 ఓవర్లలో 129 పరుగులకు కుప్పకూలింది. టాస్ గెలిచిన బ్యాటింగ్‌కు దిగిన పాక్ మహిళా బ్యాటర్లకు బంగ్లా బౌలర్లు చుక్కలు చూపించారు. కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో పాక్ మహిళల జట్టును 38.3 ఓవర్లలో 129 పరుగులకే ఆలౌట్ చేశారు. రమీన్ షమీమ్ (23), ఫాతిమా సనా (22), మునీబా అలీ (17), దయానా బేగ్ (16),



సిద్రా నవాజ్(15) అలియా రియాజ్ (13) ఇలా ఏ ఒక్కరూ బ్యాటింగ్‌లో బంగ్లా మహిళా బౌలర్ల ధాటికి నిలవలేకపోయారు. షోర్నా అక్తర్ మూడు వికెట్లు తీయగా, మరూఫా అక్తర్, నహిదా అక్తర్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. నిషితా అక్తర్, ఫాతిమా, రబేయా ఖాన్‌లు తలో వికెట్ దక్కించుకున్నారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన బంగ్లా మహిళల జట్టుకు ఆదిలోనే ఎదురు దెబ్బ తగిలింది. ఫర్గానా (2), షర్మిన్ అక్తర్ (10) తక్కువ పరుగులకే ఔటయ్యారు. ఈ క్రమంలో రుబియా హైదర్ అర్ధశతకంతో (54బీ 77 బంతుల్లో 8ఐ4) రాణించడమే కాకుండా నాటౌట్‌గానూ నిలిచింది. నిగర్ సుల్తానా (23), శోభన మోస్త్రరీ (24) జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. పాక్ బౌలర్లలో ఫాతిమా, దయానా బేగ్, రమీన్ షమీమ్ తలో వికెట్ తీశారు.

## ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో మీరాబాయి అద్భుతం

వెయిట్ లిఫ్టింగ్ ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో భారత స్టార్ మహిళా వెయిట్‌లిఫ్టర్ మీరాబాయి చాను అద్భుత ప్రదర్శన చేసింది.



48 కిలోల విభాగంలో మీరాబాయి చాను రజత పతకాన్ని గెలుచుకుంది. నార్వేలో జరిగిన ప్రతిష్టాత్మక పోటీలో మీరాబాయి చాను మొత్తం 199 కిలోల( స్నాచ్‌లో 84 కిలోలు, క్లీన్ అండ్ జర్క్‌లో 115 కిలోలు) బరువు ఎత్తింది. గతంలో రెండు సార్లు మెడల్ సాధించిన ఈ టోర్నమెంట్‌లో ఇప్పుడు మరోసారి అదరగొట్టింది. మహిళల 48 కిలోల విభాగంలో స్వర్ణాన్ని కోల్పోయి, వెండి పథకంతో ముగించింది. మీరాబాయి స్నాచ్‌లో తన మొదటి ప్రయత్నంలోనే 84 కిలోలు ఎత్తింది. అయితే, తర్వాత రెండు లిఫ్ట్‌లను 87 కిలోల వద్ద తడబడింది. దీంతో ఆమె పోడియం ఫినిషింగ్ కోసం పోటీలో ఉండటానికి క్లీన్ అండ్ జెర్క్‌లో 110 కిలోలకు పైగా వెయిట్ చేయాల్సి వచ్చింది. అయితే మీరాబాయి క్లీన్ అండ్ జెర్క్‌లో రాణించింది. 109 కిలోల బరువుతో ప్రారంభించి, 112 కిలోలకు మెరుగుపడి, 115 కిలోల లిఫ్ట్‌తో ముగించింది. ఈవిధంగా ఆమె మొత్తం 199 కిలోల బరువు ఎత్తి సిల్వర్ సొంతం చేసుకుంది. ఉత్తర కొరియాకు చెందిన రి సాంగ్-గమ్ 213 కిలోలు ఎత్తి వరల్డ్ రికార్డు సాధించి, గోల్డ్ మెడల్‌ను గెలుచుకుంది. మీరాబాయికి 2022 ఎడిషన్‌లో విజయం తర్వాత ప్రస్తుతమిది రెండో సిల్వర్ మెడల్. మొత్తం మీద, ఈ ఈవెంట్‌లో ఇది మీరాబాయ్‌కు మూడో పతకం. 2017లో జరిగిన ఈ ఈవెంట్‌లో ఆమె బంగారు పతకాన్ని సాధించింది. ఓవరాల్‌గా ఆమెకు ఇది 14వ ఇంటర్‌నెష్నల్ మెడల్. తన ఖాతాలో 2021 టోక్యో ఒలింపిక్స్‌లో రజతం, కామన్వెల్త్ క్రీడల్లో మూడు పతకాలు (2018, 2022లో స్వర్ణం, 2014లో రజతం), కామన్వెల్త్ ఛాంపియన్‌షిప్‌లలో అయిదు (నాలుగు స్వర్ణాలు, ఒక రజతం), 2020 ఆసియా ఛాంపియన్‌షిప్‌లో ఒక బ్రాంజ్ పతకం, 2016 దక్షిణాసియా క్రీడల్లో ఒక గోల్డ్ ఉన్నాయి. లవ్‌ప్రీత్ సింగ్, గతంలో కామన్వెల్త్ గేమ్స్‌లో కాంస్య పతకం సాధించిన భారత వెయిట్‌లిఫ్టర్‌గా, ఇప్పుడు పురుషుల బృందానికి నాయకత్వం వహిస్తున్నాడు. అజిత్ నారాయణ, అజయ్ బాబు వల్లూరి ఇద్దరూ కామన్వెల్త్ చాంపియన్‌షిప్‌లో స్వర్ణాలు గెలిచిన విజయవంతమైన క్రీడాకారులు.

## కేఎల్ రాహుల్ కొత్త మైలురాయి

భారత టెస్ట్ జట్టు ఓపెనర్ కేఎల్ రాహుల్ తన అద్భుతమైన ఫామ్‌ను మరోసారి నిరూపించుకున్నాడు. అహ్మదాబాద్‌లో వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలి టెస్ట్ మ్యాచ్‌లో



నిలకడగా రాణించడం ద్వారా 2025లో టెస్ట్ క్రికెట్లో ఓపెనర్‌గా అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా కొత్త మైలురాయిని చేరుకున్నాడు. ఈ సెంచరీతో కేఎల్ రాహుల్ ఇంగ్లాండ్‌కు చెందిన బెన్ డకెట్‌ను వెనక్కి నెట్టేశాడు. ఈ ఏడాది టెస్ట్ క్రికెట్‌లో ఇంగ్లాండ్ ఓపెనర్ బెన్ డకెట్, కేఎల్ రాహుల్ ఇద్దరూ పరుగుల వేటలో పోటీ పడ్డారు. అహ్మదాబాద్ టెస్ట్ ప్రారంభానికి ముందు 2025లో అత్యధిక పరుగులు చేసిన ఓపెనర్ల జాబితాలో డకెట్ 602 రన్స్‌తో మొదటి స్థానంలో ఉన్నాడు. అయితే వెస్టిండీస్‌పై రాహుల్ అద్భుతమైన సెంచరీ సాధించడంతో, అతను మొత్తం 649 పరుగులతో అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఈ ప్రదర్శనతో రాహుల్ ఈ ఏడాది అత్యుత్తమ టెస్ట్ ఓపెనర్ అనిపించుకున్నాడు. అహ్మదాబాద్ టెస్ట్‌లో మొదటి రోజు ఆట ముగిసే సమయానికి కేఎల్ రాహుల్ 114 బంతుల్లో 6 బౌండరీలతో 53 పరుగులతో క్రీజులో ఉన్నాడు. రెండో రోజు ఆటలోనూ అద్భుతంగా ఆడిన కేఎల్ రాహుల్, తన కెరీర్‌లో 11వ టెస్ట్ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. కేఎల్ రాహుల్, యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌తో కలిసి తొలి వికెట్‌కు 68 పరుగులు జోడించి భారత్‌కు శుభారంభం అందించాడు. జైస్వాల్ 54 బంతుల్లో 7 బౌండరీలతో 36 పరుగులు చేసి ఔటయ్యాడు. ఓపెనర్‌గానే కాకుండా 2025 సంవత్సరంలో టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో కూడా కేఎల్ రాహుల్ మూడో స్థానంలో ఉన్నాడు. ఈ జాబితాలో భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్, జింబాబ్వేకు చెందిన సీన్ విలియమ్స్ మొదటి రెండు స్థానాల్లో ఉన్నారు. ఈ ఏడాది ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌లో లీడ్స్‌లో 137 పరుగులు, లార్డ్స్‌లో సెంచరీ సాధించిన కేఎల్ రాహుల్.. తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగించడం భారత టెస్ట్ జట్టుకు గొప్ప బలంగా మారింది.

# ఓజీ సినిమా నాకు మళ్ళీ సినిమా చేయాలనే బలాన్ని ఇచ్చింది

## చిత్ర విజయోత్సవ వేడుకలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఓజాస్ గంభీరగా గర్జించిన చిత్రం 'ఓజీ'. సుజీత్ దర్శకత్వంలో డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై



డీవీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ సినిమా, భారీ అంచనాల నడుమ సెప్టెంబర్ 25న థియేటర్లలో అడుగుపెట్టింది. తెలుగు రాష్ట్రాల్లో సెప్టెంబర్ 24 రాత్రి నుంచే ప్రత్యేక షోలు ప్రదర్శించబడ్డాయి. మొదటి షో నుంచే అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభించింది. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ ను మునుపెన్నడూ చూడని విధంగా దర్శకుడు సుజీత్ చూపించిన తీరుకి అభిమానులు ఫిదా అయ్యారు. పవన్ కళ్యాణ్ స్క్రీన్ ప్రజెన్స్, సుజీత్ దర్శకత్వ ప్రతిభ, తమన్ అద్భుతమైన నేపథ్య సంగీతం, రవి కె చంద్రన్, మనోజ్ పరమహంసల కట్టిపడేసే కెమెరా పనితనం కలిసి.. 'ఓజీ'ని హాలీవుడ్ స్థాయి చిత్రంగా నిలిపాయి. ఓజీ చిత్రం పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు, ప్రేక్షకుల మెప్పు పొందుతూ భారీ వసూళ్ళతో దూసుకుపోతోంది. మొదటి వారాంతంలోనే ప్రపంచవ్యాప్తంగా రూ.252 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసిన ఓజీ.. పవన్ కళ్యాణ్ కెరీర్ లో అత్యధిక వసూళ్ళు రాబట్టిన చిత్రంగా నిలవడమే కాకకుండా, తెలుగు సినీ చరిత్రలో సరికొత్త రికార్డులను నమోదు చేస్తోంది. ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం హైదరాబాద్ లోని ట్రైడెంట్ హోటల్ లో చిత్ర విజయోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. పవన్ కళ్యాణ్ తో పాటు, చిత్ర బృందమంతా హాజరై విజయానందాన్ని పంచుకున్నారు.

ఈ వేడుకలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. "ముందుగా ఇక్కడకి వచ్చిన మీడియా వాళ్ళకి, అభిమానులకి, స్నేహితులకి, సోదర సోదరీమణులు అందరికీ ఓజీ యూనిట్ తరుపున నా హృదయపూర్వక నమస్కారాలు. ఓజీ సినిమా అనేది మా అందరికి చాలా చక్కటి అనుభూతి. చాలా అరుదుగా సినిమాలు హిట్ అవుతూ ఉంటాయి, గ్రేట్ కలెక్షన్స్ వస్తుంటాయి. కానీ, ఒక సెలబ్రేషన్ లాగా ఒక సినిమా రిలీజ్ అవ్వడం చాలా తక్కువ సార్లు జరుగుతూ ఉంటుంది. అలాంటి అవకాశం మాకు లభించినందుకు చాలా ఆనందంగా ఉంది. అలాంటి ఒక సినిమా సుజిత్ గారు ద్వారా నాకు రావడం. దానికి తమన్ జీవం పోయడం, రవి కె చంద్రన్ గారు ఫోటోగ్రఫ, ఇమ్రాన్ హష్మీ గారు, ప్రియాంక మోహన్ గారు, అర్జున్ దాస్, శ్రియా రెడ్డి, డీవీవీ దానయ్య గారు ఇలా ఈ సినిమా గొప్పగా రావడానికి కారణమైన అందరికీ కూడా నా హృదయ పూర్వక ధన్యవాదాలు. ఒక సినిమా కథని రాయడం, చెప్పడం చాలా ఈజీ.. కానీ రాసిన



కథను తెర మీదకు అలాగే తీసుకురావడం చాలా కష్టం. ఎందుకు అంటే డైరెక్టర్ దగ్గర నుంచి లైట్ మ్యాన్ వరుకు అందరూ కలిసి కట్టుగా పని చెయ్యాలి. అది ఓజీ విషయంలో జరిగింది. మీకు ఒక విషయం చెప్పాలి. అసలు ఇప్పటి వరుకు ఓజీ స్టోరీ ఏంటో నాకు తెలీదు. త్రివిక్రమ్ గారు నేను మాట్లాడుకుంటున్నపుడు సుజిత్ టాపిక్ వచ్చింది. అలా ఓజీ స్టోరీ వినడానికి ఆయనని కలవడం జరిగింది. అప్పుడు ఆయన ఏం చెప్పాడు అంటే, మీరు ఒక కత్తి పట్టుకుని జపానీస్ డ్రెస్ లో ఉంటారు. గన్స్ ఉంటాయి, మీరు ఒక గ్యాంగ్ స్టర్. ఇలాగే చెప్పాడు కథ, నాకు ఏం అర్థం కాలేదు. కానీ సుజిత్ నాకు ఇచ్చిన పేపర్స్ ను మా అబ్బాయి అకీరా నందన్ చదువుతూ చాలా ఆనందం పడుతూ ఉండేవాడు. అప్పుడు అనిపించింది, ఈ తరం వాళ్ళకి అర్థం అయ్యే కథే ఓజీ సినిమా అని. కొన్ని సార్లు సుజిత్ లో నన్ను నేను చూసుకుంటా. ఎందుకు అంటే కొన్ని సార్లు మనం చెప్పాలి అనుకున్నది చెప్పలేక పోవచ్చు, కానీ చేసి చూపించగలం అని నేను బాగా నమ్ముతా. అది సుజిత్ లో నాకు కనిపించింది. అందుకే సుజిత్ కి నేను ఒక మాట ఇచ్చాను. ఓజీ సీక్వెల్ గానీ, ప్రీక్వెల్ గానీ మనం చేస్తున్నాం అని. ఒక ఫ్లాప్ సినిమా ఎంత నిరుత్సాహ పరుస్తుందో నాకు తెలుసు. కానీ ఓజీ సినిమా నాకు మళ్లీ సినిమా చేయాలి అనే బలాన్ని ఇచ్చింది. కాబట్టి నాకు ఉన్న సమయం లో ఓజి యూనివర్స్ కంటిన్యూ చెయ్యాలి అనుకుంటున్నాను. ముఖ్యంగా తమన్ ఇచ్చిన సంగీతం నన్ను తమ్ముడు సినిమా రోజులకి తీసుకువెళ్లింది. అలాగే అర్జున్ దాస్ అతని చూసినపుడు నేను చాలా ఫీల్ అవుతాను అలాంటి గొంతు నాకు లేదు అని. ఓజీ యూనివర్స్ లో భాగం అయిన ప్రతి ఒకరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు." అన్నారు.

# ప్రొడక్షన్ నెం. 5 పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభం

శ్రేయాస్ చిత్ర, పూర్ణా నాయుడు ప్రొడక్షన్స్ బ్యానర్ల మీద చైతన్య రావు మదాడి, ఐరా, సాఖీ హీరో హీరోయిన్లుగా క్రాంతి మాధవ్ దర్శకత్వంలో పూర్ణా నాయుడు, శ్రీకాంత్. వి ప్రొడక్షన్ నెంబర్ .5 ని ప్రారంభించారు. 'ఓనమాలు', 'మళ్లీ మళ్లీ ఇది రాని రోజు', 'వరల్డ్ ఫేమస్ లవర్' అంటూ సెన్సిబుల్ స్టోరీలతో ఆకట్టుకున్న సెన్సిబుల్ డైరెక్టర్ క్రాంతి మాధవ్ ఇప్పుడు మరో యూత్ ఫుల్ కథతో అందరినీ అలరించేందుకు రెడీగా ఉన్నారు. గ్యాప్ తరువాత వస్తున్న క్రాంతి మాధవ్ సరికొత్త ప్రేమ కథతో అందరినీ మెప్పించేందుకు వస్తున్నారు. దసరా సందర్భంగా ఈ మూవీని శుక్రవారం (అక్టోబర్ 3) నాడు పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభించారు. ముహూర్తపు సన్నివేశానికి దేవా కట్టా క్లాప్ కొట్టగా, కె ఎల్ దామోదర్ ప్రసాద్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. నిర్మాతలు పూర్ణ నాయుడు, శ్రీకాంత్ స్క్రిప్ట్ అందజేయగా.. తొలి సన్నివేశానికి వర ముళ్ళపూడి గౌరవ దర్శకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో..

దర్శకుడు క్రాంతి మాధవ్ మాట్లాడుతూ .. 'ఇది నాకు ఐదో చిత్రం. చైతన్యతో రెండో సినిమా. పూర్ణా నాయుడు, శ్రీకాంత్ గార్లు ఈ మూవీని నిర్మిస్తున్నారు. ఈ సినిమాతో ఐరా తెలుగులోకి హీరోయిన్‌గా పరిచయం కాబోతోన్నారు. సాఖీ బెంగాలీలో సీరియల్స్ చేశారు. ఈ మూవీతో ఆమె కూడా తెలుగులోకి రాబోతోన్నారు. చైతన్య, పూర్ణ గార్లతో నాది ఎన్నో ఏళ్ల బంధం. 'మళ్లీ మళ్లీ ఇది రాని రోజు' తరువాత పూర్ణ గారితో ఓ మూవీని చేయాలి. హిట్స్‌లో ఉన్నప్పుడు చేయను.. బాధల్లో ఉన్నప్పుడు చేస్తాను అని అన్నారు. అలా నా గత



చిత్రం ఫ్లాప్ అయినప్పుడు ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఆ టైంలోనే పూర్ణ గారు వచ్చి సినిమా చేద్దామని అన్నారు. న్యూ ఏజ్ లవ్ స్టోరీగా ఈ చిత్రం రాబోతోంది. అందమైన లొకేషన్లలో భారీగా ఈ మూవీని చిత్రీకరిస్తున్నామ'ని అన్నారు.

హీరో చైతన్య రావు మాట్లాడుతూ .. 'శ్రేయాస్ చిత్ర, పూర్ణా నాయుడు బ్యానర్లో పూర్ణా నాయుడు, శ్రీకాంత్ నిర్మాతలుగా క్రాంతి మాధవ్ అన్న దర్శకత్వంలో మూవీని చేస్తున్నాను. క్రాంతి అన్నతో నాది మూడేళ్ల బంధం. ఆయనతో బ్యాక్ టు బ్యాక్ చిత్రాలు చేస్తున్నాను. 2026లోనే ఆయనతో చేస్తున్న రెండు సినిమాలు రిలీజ్ కానున్నాయి. నాకు 'మళ్లీ మళ్లీ ఇది రాని రోజు' చాలా ఇష్టమైన సినిమా. ఆయనకెంతో ఇష్టమైన దర్శకుడు. ఆయనతో వరుసగా రెండు చిత్రాలు చేస్తుండటం ఆనందంగా ఉంది. ఇంత కంటే ఎక్కువగా నేను ఆ దేవుడ్ని ఏదీ కోరుకోను. 'మయసభ', 'ఘాటీ' తరువాత ఇంత మంచి సినిమాను చేస్తుండటం అదృష్టంగా భావిస్తున్నాను. నేను ఓ సినిమా చేస్తున్నాను అంటే.. ఏదో ఒకటి కొత్తగా ఉంటుందనే ఆడియెన్స్ నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను. ఇదొక న్యూ ఏజ్ లవ్ స్టోరీ. క్రాంతి అన్న చెప్పిన కథ నాకు చాలా నచ్చింది. ఐరా, సాఖీలకు ఆల్ ది బెస్ట్. నాకు అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్' అని అన్నారు.

నిర్మాత పూర్ణ నాయుడు మాట్లాడుతూ .. 'క్రాంతిని నేను దర్శకుడిగా పరిచయం చేయాలని అనుకున్నాను. కానీ ఇన్నాళ్లకు మా ఇద్దరికీ సమయం కుదిరింది. క్రాంతి చెప్పే కథలంటే నాకు చాలా ఇష్టం. శ్రీకాంత్ నా ప్రతీ ప్రాజెక్ట్‌లో భాగస్వామి అవుతూనే ఉంటారు. త్వరలోనే మరిన్ని వివరాల్ని తెలియజేస్తామ'ని అన్నారు.

హీరోయిన్ ఐరా మాట్లాడుతూ .. 'నాది బెంగళూరు. ఇంట్లో తెలుగులోనే మాట్లాడుకుంటాం. నేను తెలుగులోనే ఇంట్రడ్యూస్ అవ్వాల్సింది. కానీ తమిళంలో నా పరిచయం జరిగింది. నాకు 'మళ్లీ మళ్లీ ఇది రాని రోజు' అనే చిత్రం చాలా ఇష్టం. నేను ఆ మూవీని దాదాపు 20 సార్లు చూసి ఉంటాను. క్రాంతి గారి నుంచి నాకు ఫోన్ రావడంతో చాలా సంతోషించాను. కథ నాకు చాలా నచ్చింది. ఈ ప్రాజెక్ట్‌లో భాగం అవ్వడం నా అదృష్టం. నాకు అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. చైతన్యతో కలిసి నటించడం కోసం ఎదురుచూస్తున్నాను' అని అన్నారు.

# 'మిత్ర మండలి' కుటుంబ సమేతంగా చూడదగ్గ క్లీన్ ఎంటర్‌టైనర్..

## విజయవాడ ఉత్సవ్ కార్యక్రమంలో హీరో ప్రియదర్శి

బివి వర్క్స్ బ్యానర్‌పై బన్నీ వాస్ సమర్పణలో సప్త అశ్వ మీడియా వర్క్స్, వైరా ఎంటర్టైన్మెంట్స్‌లపై కళ్యాణ్ మంతిన, భాను ప్రతాప,



డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల సంయుక్తంగా నిర్మించిన చిత్రం 'మిత్ర మండలి'. ఈ చిత్రంలో ప్రియదర్శి, నిహారిక ఎన్ఎమ్, విష్ణు ఓయి, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా నటించారు, వీరిలో వెన్నెల కిషోర్, సత్య, వి.టి.వి. గణేష్ వంటి వారు ముఖ్య పాత్రల్ని పోషించారు. టీజర్, 'కట్టండుకో జానకి', 'స్వేచా స్టాండు', 'జంబర్ గింబర్ లాలా' వంటి పాటలతో 'మిత్ర మండలి'పై పాజిటివ్ బజ్ ఏర్పడిన సంగతి తెలిసిందే. ఇక ఈ క్రమంలో సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇటీవలే ఈ చిత్ర బృందం విజయవాడ ఉత్సవ్ ఈవెంట్‌లో సందడి చేసింది. దసరా సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో..

ఫ్రెజెంటర్ బన్నీ వాస్ మాట్లాడుతూ .. 'మేము 'లిటిల్ హార్ట్స్'తో ఎంతగా అయితే నవ్వించామో ఈ 'మిత్ర మండలి'తోనూ అంతే స్థాయిలో ఖచ్చితంగా నవ్విస్తాము. ఆడియెన్స్‌ను ఎంటర్టైన్ చేసేందుకే ఈ చిత్రాన్ని రూపొందించాం. సినిమా చూసి మీరు నవ్వి నవ్వి కడుపునొప్పితో థియేటర్ నుంచి బయటకు వెళ్తారు' అని అన్నారు.

నిర్మాత భాను ప్రతాప మాట్లాడుతూ .. 'మా ఈ కార్యక్రమానికి విచ్చేసిన విజయవాడ ప్రజలకు ధన్యవాదాలు. మా 'మిత్ర మండలి' బృందంతో ఈ ఉత్సవ్‌లో పాలుపంచుకోవడం చాలా సంతోషంగా ఉంది. అక్టోబర్ 16న అందరినీ నవ్వించేందుకు మేం థియేటర్లోకి వస్తున్నామ'ని అన్నారు.

సంగీత దర్శకుడు ఆర్.ఆర్. ధ్రువన్ మాట్లాడుతూ .. ''మిత్ర మండలి' నా కెరీర్‌కు టర్నింగ్ పాయింట్. ఈ మూవీలోని ప్రతీ పాటను శ్రోతలు చార్ట్ బస్టర్‌లుగా మార్చారు. ఈ మూవీతో అందరికీ తప్పకుండా వినోదం లభిస్తుంది. అక్టోబర్ 16న మీ ఫ్రెండ్స్, ఫ్యామిలీతో కలిసి సినిమా చూసి ఎంజాయ్ చేయండి' అని అన్నారు.

నటుడు ప్రసాద్ బెహరా మాట్లాడుతూ .. 'మా మీద ఇంత ప్రేమను కురిపిస్తున్న విజయవాడ ప్రజలకు ధన్యవాదాలు. అక్టోబర్ 16న మా 'మిత్ర మండలి'తో అందరినీ నవ్విస్తామని హామీ ఇస్తున్నాం' అని అన్నారు.

నటుడు విష్ణు ఓఐ మాట్లాడుతూ .. 'మాకు ఆతిథ్యం ఇచ్చినందుకు విజయవాడ ఎక్స్‌పో, ఉత్సవ్ కమిటీకి ధన్యవాదాలు. మా 'మిత్ర మండలి' చిత్రాన్ని ప్రమోట్ చేయడానికి ఇక్కడకు రావడం చాలా సంతోషంగా ఉంది. ఈ చిత్రం చివరి వరకు మిమ్మల్ని నవ్విస్తుంది. 'లిటిల్ హార్ట్స్' కంటే ఎక్కువగా ఈ చిత్రం అందరినీ నవ్విస్తుంది. ప్రియదర్శి ఎప్పుడూ ఓ డిఫరెంట్ కంటెంట్‌లను ఎంచుకుంటూ ఉంటారు. ఈ టీంలో ప్రసాద్ బెహరా, నిహారిక ఎన్ఎమ్, నేను, రాగ్ మయూర్, సత్య, వెన్నెల కిషోర్, ఇంకా చాలా మంది ప్రతిభావంతులైన కళాకారులు ఉన్నారు. అక్టోబర్ 16న సినిమాను ఆస్వాదించండి' అని అన్నారు.

# నందు, అవికా గోర్ జంటగా నటిస్తున్న 'అగ్లీ స్టోరీ' ఇంటెన్స్ టీజర్ విడుదల

నందు, అవికా గోర్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'అగ్లీ స్టోరీ'. రియా జియా ప్రొడక్షన్స్ పతాకం మీద సీహెచ్ సుభాషిణి, కొండా లక్ష్మణ్ నిర్మిస్తున్నారు. ప్రణవ స్వరూప్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టైటిల్ గ్లింప్స్, 'హే ప్రియతమా' లిరికల్ సాంగ్ రిలీజ్ ఎక్స్‌ట్రాడినరీ రెస్పాన్స్ అందుకున్నాయి. దసరా సందర్భంగా ప్రేక్షకులకు శుభాకాంక్షలు చెబుతూ ఇంటెన్స్ టీజర్ రిలీజ్ చేశారు.

మంటల మీదుగా సిగరెట్ కాలుస్తున్న నందును 'అగ్లీ స్టోరీ' టీజర్‌లో ముందుగా పరిచయం చేశారు. అతడిది పర్వర్ట్ క్యారెక్టర్ అన్నట్టు సన్నివేశాలు ఉన్నాయి. తర్వాత అవికా గోర్ పరిచయం జరిగింది. నందును కాకుండా అవికా గోర్ మరొక అబ్బాయిని ప్రేమిస్తుంది. మరొకరిని ప్రేమించానని, పెళ్లి కూడా చేసుకోవాలని అనుకుంటున్నామని అవికా గోర్ చెప్పినా సరే నందు వదలడు. వేధిస్తాడు. 'వాళ్ళది ప్రేమ, అందుకే కలిసుకున్నారు. నీది కోరిక, అందుకే నువ్వు ఇక్కడ ఉన్నావ్' అని డైలాగ్ వస్తుంటే స్క్రీన్



మీద అవికా గోర్ - రవితేజ మహాదాస్యం పెళ్లిని, మెంటల్ ఆస్పత్రిలో నందును చూపించారు. కథలో ట్విస్టులతో పాటు చివర్లో అవికా గోర్ ప్రేమ కోసం నందు ఎందుకు కన్నీళ్లు పెట్టుకున్నాడు? అనేది సినిమాలో చూడాలి.

నందు, అవికా గోర్ జంటగా నటిస్తున్న ఈ సినిమాలో శివాజీ రాజా, రవితేజ మహదాస్యం, ప్రజ్ఞ లాంటి టాలెంటెడ్ కాస్ట్ నటిస్తున్నారు. సినిమాటోగ్రఫీ శ్రీ సాయికుమార్ దారా, కొరియోగ్రఫీ ఈశ్వర్ పెంటి, ఎడిటింగ్ శ్రీకాంత్ పట్నాయక్, సోమ మిథున్, ఆర్ట్ డైరెక్షన్ విఠల్ కోసనం, పీఆర్ఓ మధు వీఆర్ లాంటి టీమ్ ఈ ప్రాజెక్ట్‌కి స్ట్రెంగ్త్ యాడ్ చేసింది.

# ఏషియన్ సురేష్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా అక్టోబర్ 10న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతున్న 'అరి' సినిమా

ఆర్వీ సినిమాస్ పతాకంపై రామిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి ( ఆర్ వీ రెడ్డి ) సమర్పణలో శ్రీనివాస్ రామిరెడ్డి, డి. శేషరెడ్డి మారంరెడ్డి, నాయుడు నిర్మిస్తున్న సినిమా 'అరి'. లింగ గుబపనేని కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి 'మై నేమ్ ఈజ్ నో బడీ' అనేది



ఉపశీర్షిక. వినోద్ వర్మ, అనసూయ భరద్వాజ్, సాయి కుమార్, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రల్లో న టిస్తున్నారు. "పేపర్ బాయ్" చిత్రంతో ప్రతిభావంతమైన దర్శకుడుగా పేరు తెచ్చుకున్న జ య శ ంక ర్ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది.

విజయదశమి సందర్భంగా 'అరి' సినిమా రిలీజ్ డేట్ ను మేకర్స్ అనౌన్స్ చేశారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న 'అరి' సినిమాను ఏషియన్ సురేష్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా ఈ నెల 10వ తేదీన వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నట్లు ప్రకటించారు. అన్ని వర్గాల ప్రేక్షకుల్ని మెప్పించే కమర్షియల్ ఎలిమెంట్స్ తో పాటు ఒక మంచి మెసేజ్ తో 'అరి' సినిమాను రూపొందించారు దర్శకుడు జయశంకర్. ఇప్పటికే ఈ సినిమా పాటలు ఛాట్ బస్టర్స్ అయ్యాయి. ప్రమోషనల్ కంటెంట్ కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. అలాగే థియేట్రికల్ గా 'అరి' మూవీ ఘన విజయాన్ని సాధిస్తుందనే అంచనాలు ఏర్పడుతున్నాయి.

# పవన్ కళ్యాణ్ హీరోగా కళ్యాణ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న 'పురుష:' చిత్రీకరణ పూర్తి

కంటెంట్ ఈజ్ కింగ్ అని కొత్తగా చెప్పాల్సిన పని లేదు. అలాంటి కంటెంట్‌లో



హాస్య భరితమైన చిత్రాలు ఎవర్ గ్రీన్ అని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కామెడీతో పాటుగా, సరికొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లే చిత్రాలు అయితే ఆడియెన్స్‌ను ఇట్టే ఆకట్టుకుంటాయి. అలాంటి ఓ డిఫరెంట్ కామెడీ మూవీని కళ్యాణ్ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద బత్తుల కోటేశ్వరరావు ఆడియెన్స్‌కు అందించనున్నారు. పవన్ కళ్యాణ్‌ను తెలుగు తెరకు పరిచయం చేస్తూ 'పురుష:' అనే సినిమాను బత్తుల కోటేశ్వర రావు భారీ ఎత్తున నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఈ మూవీతో వీరు ఉలవల దర్శకుడిగా పరిచయం కానున్నారు. వీరు ఉలవల ఇంతకు ముందు మళ్లీ రావా, జెర్సీ, మసూద చిత్రాలకు సహాయ దర్శకుడిగా పని చేసారు. ఈ కామెడీ బేస్డ్ చిత్రంలో పవన్ కళ్యాణ్, సప్తగిరి, కసిరెడ్డి రాజకుమార్ ప్రధాన పాత్రల్లో నటించారు. వెన్నెల కిషోర్, వి.టి.వి.గణేష్, అనంత శ్రీరామ్, పమ్మి సాయి, మిర్చి కిరణ్ వంటి కమెడియన్స్ అద్భుతమైన పాత్రల్ని పోషిస్తున్నారు. అవుట్ అండ్ అవుట్ ఎంటర్టైన్మెంట్ ఇచ్చే ఈ మూవీలో వైష్ణవి కొక్కుర, విషిక, హాసిని సుధీర్‌లు కథానాయికలుగా నటిస్తున్నారు. గబి రాక్, అనైరా గుప్తా కీలక పాత్రలు పోషించారు. తాజాగా ఓ ప్రత్యేక గీతంతో షూటింగ్‌కు గుమ్మడికాయ కొట్టేశారు. చిత్రీకరణ ముగియడంతో యూనిట్ అంతా కూడా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల్లో బిజీగా ఉంది. కొత్త హీరో అయినప్పటికీ తన పర్ఫామెన్స్‌తో అదరగొట్టేశాడని యూనిట్ చెబుతోంది. నిర్మాతకు మొదటి ప్రాజెక్ట్ అయినప్పటికీ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా భారీ ఎత్తున ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. త్వరలోనే అన్ని కార్యక్రమాల్ని పూర్తి చేసి రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు.

ఈ మూవీకి సినిమాటోగ్రఫర్‌గా సతీష్ ముత్యాల, సంగీత దర్శకుడుగా శ్రవణ్ భరద్వాజ్, ఎడిటర్‌గా కోటి, ఆర్ట్ డైరెక్టర్ గా రవిబాబు దొండపాటి పని చేస్తున్నారు.

# అనురాధ సమర్పణలో అభిరామ్ చిత్రం

శ్రీమతి అనురాధ దేవి సమర్పణలో శ్రీ సాయి శోభనాచల పిక్చర్స్ తొలి చిత్రం షూటింగ్ విజయదశమి రోజు హైదరాబాద్ లో నిరాడంబరంగా ప్రారంభమయ్యింది. ఫిలింనగర్ లోని సంస్థ కార్యాలయంలో



దేవుడి పై తీసిన ముహూర్తపు షాట్ కు కళారత్న భగీరథ కెమెరా స్విచ్ ఆన్ చెయ్యగా, హీరో అభిరామ్ క్లాప్ ఇచ్చారు, సినిమా స్క్రిప్టును సమర్పకురాలు ఎన్. ఆర్. అనురాధాదేవి అందించారు. పూజ కార్యక్రమాన్ని ఎడిటర్ కోటగిరి వెంకటేశ్వరరావు నిర్వహించారు. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ దీపావళి తరువాత మొదలవుతుందని నిర్మాత అభిరామ్ రెడ్డి దాసరి చెప్పారు. ఈ సినిమా లవ్, థ్రిల్లర్ గా రూపొందుతుందని, ఈ తరానికి నచ్చే కథ తో నిర్మిస్తున్నామని, త్వరలోనే మిగతా నటీనటులను ఎంపిక చేస్తామని చెప్పారు. ఇంకా పేరు నిర్ణయించని ఈ ప్రేమ కథా చిత్రాన్ని సీనియర్ నిర్మాత శ్రీమతి అనురాధా దేవి సమర్పిస్తున్నారు.




Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southinditimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756